

www.andhrajyothy.com

ఆంధ్రజ్యోతి

వెల: రూ. 6.50

పేజీలు: 16 + 20

సంపుటి: 18
సంచిక: 190





మంగళవారం | 15-1-2019

Nizamabad | Hyderabad | Mahaboobnagar | Vijayawada | Tirupathi |

శ్రీవిళంబినామ సంవత్సరం, ఉత్తరాయణం, హేమంతరుతువు, పుష్యమాసం, శుక్లపక్షం; తిథి: నవమి రా. 12.46 తదుపరి దశమి; నక్షత్రం: అశ్వని మ. 1.57 తదుపరి భరణి; వర్జ్యం: ఉ. 9.46-11.26, రా. 11.39-1.16; దుర్ముహూర్తం: ఉ. 9.07-9.51, రా. 10.11-11.02; అమృతఘడియలు: శే ఉ. 8.06 వరకు; రాహుకాలం: మ. 3.00-4.30; సూర్యోదయం: 6.55; సూర్యాస్తమయం: 5.55 | నిజామాబాద్ సిటీ*

Visakhapatnam | Anantapur | Karimnagar | Tadepalligudem | Warangal | Guntur | Kurnool | Nellore | Srikakulam | Kakinada | Khammam | Kadapa | Ongole | Nallagonda | Bangalore and Chennai

• 'ఊరేగిన' నగరం



సంక్రాంతి పండక్కి జనం సొంతూళ్లకు వెళ్లిపోవడంతో బోసిపోయిన హైదరాబాద్ నగరం (హైటెక్ సిటీ ఫ్లైఓవర్ వద్ద దృశ్యం)

వరంగల్ జిల్లాలో సంక్రాంతి సంబరం

ఊగుతున్న గ్రామం

ఊళ్లల్లో పంచాయతీ దావత్‌లు

- ఓటర్లను ప్రసన్నం చేసుకునే ఎత్తులు
- తాగినంత మందు.. తిన్నంత ముక్క
- వార్డుల వారీగా విందులు.. జల్సాలు
- పిండి వంటలకు నూనెల సరఫరా
- పోలింగ్ రోజు రావాలని వినతులు
- ప్రయాణ ఖర్చులు ఇస్తున్న అభ్యర్థులు
- పల్లెల్లో జోరుగా ఎన్నికల సంక్రాంతి

చిన్నమ్మా.. కేజీ చికెన్ పంపించా.. కక్కయ్యా..! బరాబర్ బీర్ షాపుకా చ్చేయ్..! మందేద్దాం!

... సంక్రాంతి పండుగ నేపథ్యంలో పల్లెల్లోని ముచ్చట్లివి! నిజంగానే, వీళ్లంతా బంధువులని అనుకుంటే మీరు తప్పులో కాలేసినట్టే! పంచాయతీ ఎన్నికల నేపథ్యంలో సర్పంచ్, వార్డు సభ్యుల ఆఫర్లివి! ఓవైపు సంక్రాంతి పండుగ సందడి. మరోవైపు, ఎన్నికల

మిగతా 2వ పేజీలో...



తొలి విడతలో 769 మంది సర్పంచులు

ఏకగ్రీవం

6

- 10,654 మంది వార్డు సభ్యులు కూడా
- 9 సర్పంచ్, 192 వార్డు సభ్యుల పదవులకు ఒక్క నామినేషనూ పడలేదు



పాఠకులు, ప్రకటనకర్తలు, ఏజెంట్లు, శ్రేయోభిలాషులకు 'ఆంధ్రజ్యోతి' సంక్రాంతి శుభాకాంక్షలు.

సెలవు

సంక్రాంతి సందర్భంగా 'ఆంధ్రజ్యోతి' కార్యాలయాలకు మంగళవారం సెలవు. బుధవారం (16-1-2019) సంచిక వెలువడదు. పునర్దర్శనం గురువారం.

-మేనేజింగ్ డైరెక్టర్

లోక్‌సభ తర్వాతే విస్తరణ!

మరింత జాప్యం అనివార్యం

శాఖల ఏకీకరణకు సీఎం ఆదేశం

- కసరత్తు మొదలుపెట్టిన అధికారులు.. కార్పొరేషన్లు కూడా ఒకే గొడుగు కిందకు
- నామినేటెడ్ పదవుల భర్తీలోనూ జాప్యం!.. కేంద్ర బడ్జెట్ తర్వాతే రాష్ట్రంలో స్పష్టత
- కేబినెట్‌ను విస్తరించినా.. అప్పటి వరకూ మంత్రులు ఖాళీయే



మంత్రివర్గ ఏర్పాటు సందర్భంగా కేసీఆర్, మహమూద్ అలీ (ఫైల్)

హైదరాబాద్, జనవరి 14 (ఆంధ్రజ్యోతి): రాష్ట్ర మంత్రివర్గ విస్తరణ మరింత ఆలస్యమయ్యే సూచనలు కనిపిస్తున్నాయి. లోక్‌సభ ఎన్నికల తర్వాతే విస్తరణకు ముహూర్తం ఉండనుంది. ఒకే స్వభావం కలిగిన ప్రభుత్వ శాఖలు, కార్పొరేషన్లను ఒకే గొడుగు కిందికి తీసుకువచ్చి, ఆర్థిక స్వరూపంపై పూర్తి స్థాయిలో స్పష్టత వచ్చిన తర్వాతే విస్తరణ చేపట్టాలనే ఆలోచనతో ముఖ్యమంత్రి కేసీఆర్ ఉన్నట్టు తెలుస్తోంది. అటు కేంద్రం, ఇటు రాష్ట్రంలో ఓటాన్ అకౌంట్ బడ్జెట్‌లే కావడంతో ఆర్థిక స్వరూపంపై కచ్చితమైన అంచనాకు రాలేమని, కేంద్రంలో ఏర్పడే కొత్త ప్రభుత్వం ప్రవేశపెట్టే పూర్తిస్థాయి బడ్జెట్ అనంతరమే రాష్ట్ర ఆర్థిక పరిస్థితిపై స్పష్టత ఏర్పడుతుందని ప్రభుత్వంలోని ఉన్నతస్థాయి వర్గాలు కూడా అభిప్రాయపడుతున్నాయి. ఈలోగా ఎమ్మెల్యేలు అడుగుతున్నారని కేబినెట్ విస్తరణ చేపడితే, విధులు, నిధులు, బాధ్యతలు తెలియకుండా మంత్రులు ఉత్సవ విగ్రహాలుగా ఉండాల్సి వస్తుందని, ఇది సీఎం కేసీఆర్‌కు ససేమిరా ఇష్టం లేదని తెలుస్తోంది. రాష్ట్రంలో ఒకే స్వభావం కలిగిన ప్రభుత్వ శాఖలను ఒకే గొడుగు కిందకు తీసుకొచ్చే ప్రక్రియను తక్షణం చేపట్టాలని సీఎం కేసీఆర్ ఉన్నతాధికారులను ఆదేశించారు. ఈ బాధ్యతను సీఎస్ ఎస్కే జోషి,

మిగతా 5వ పేజీలో...

5

'ధరణి' వచ్చేసింది!

- కాకతీయ కళాతోరణం లోగోతో వెబ్‌సైట్
- సంక్రాంతి కానుకగా అందుబాటులోకి
- నెట్‌లో భూముల సమగ్ర వివరాలు
- భూయజమానులకు 14 రకాల సేవలు

కమలం కర్నాటకం



- సంక్రాంతితో కుమార సర్కారుకు చెక్!
- కాంగ్రెస్ ఎమ్మెల్యేలకు బీజేపీ గేలం
- ముంబై హోటల్లో ముగ్గురితో చర్చలు
- మరో 17మందితోనూ మంతనాలు
- తమ ఎమ్మెల్యేలు హరియాణాకు తరలింపు
- కాంగ్రెస్ మంత్రుల అత్యవసర భేటీ

బెంగళూరు, జనవరి 14 (ఆంధ్రజ్యోతి): కర్ణాటకలో కాంగ్రెస్-జేడీఎస్ సర్కారుకు ముప్పు ముంచుకొచ్చిందా? సంకీర్ణ ప్రభుత్వాన్ని కూల్చేందుకు బీజేపీ మళ్లీ ప్రయత్నిస్తోందా? 'ఆపరేషన్ కమలం' పేరిట కాంగ్రెస్ ఎమ్మెల్యేలకు గేలం వేస్తోందా?... అంటే ఈ ప్రశ్నలన్నింటికీ అవుననే సమాధానం వస్తోంది. రాష్ట్రంలో కాంగ్రెస్ అసంతృప్త ఎమ్మెల్యేలను తనవైపు తిప్పుకొనేందుకు ముమ్మరంగా ప్రయత్నిస్తోన్నట్లు బీజేపీ వర్గాలే అంగీకరిస్తున్నాయి. లోక్‌సభ ఎన్నికల వ్యూహం కూడా ఇందులో భాగమేనని ఆ పార్టీ ముఖ్యులు అంటున్నారు. అంతా అనుకున్నట్టు జరిగితే

మిగతా 6వ పేజీలో...



11

ఐటీ పరిమితి రూ. 5 లక్షలకు పెంపు?

- మధ్యతరగతి ప్రజలకు ప్రధాని మోదీ మోగా రాయితీ!
- నోట్ల రద్దు నొప్పిని పోగొట్టేందుకే..
- తాత్కాలిక బడ్జెట్‌లో ప్రకటన?
- మెడికల్, ట్రాన్స్‌పోర్టు బిల్స్‌కు టాక్స్ ఫ్రీ కొనసాగింపు?



5

సీఎల్పీ నేతగా భట్టి?

- శ్రీధర్‌బాబు, ఉత్తమ్‌ల పేర్లూ ప్రచారంలో
- రేపే కాంగ్రెస్ శాసనసభాపక్ష సమావేశం
- ఏఐసీసీ పరిశీలకుడిగా రానున్న వేణుగోపాల్

అడిగినంత కట్టాల్సిందే!

- ప్రేక్షకుల హక్కుల మాటేంటి?
- 100 ఫ్రీ ఛానళ్ల లెక్క తెలిస్తే అవాక్కే!
- సర్కారుకు ఏడాదికి 20 వేల కోట్లు!
- ప్రజలకు సేవలు మాత్రం నిల్

5



సంక్రాంతి.. ఖగోళ విజ్ఞానం



పరంజ్యోతి



మన భారతీయుల పండుగలన్నింటిలో ఖగోళశాస్త్రంతో ప్రత్యక్ష సంబంధమున్న రెండు ముఖ్య పర్వదినాలు.. ఉగాది, సంక్రాంతి. ఈ సంక్రాంతి ఎలా ఏర్పడుతున్నదో తెలుసుకోవాలంటే రాశుల గురించి తెలుసుకోవాలి. మనం ఒక విశాలమైదానంలోకి వెళ్లి సూర్యుడు ఉదయించిన వైపు చూస్తూ నిటారుగా నిలబడాలి. మన తలపై ఆకాశంలో చిట్టచివర భాగంలో ఒక బిందువును ఊహించుకోవాలి. అంతే దూరంలో మన పాదాల కిందుగా భూమికి అట్టడుగు భాగంలో ఇంకొక ఊహాబిందువును ఏర్పరచుకోవాలి. అంతే దూరంలో తూర్పు, పడమర దిక్కుల్లోనూ ఒక్కో బిందువును ఊహించుకోవాలి. ఈ నాలుగు బిందువులనూ కలుపుతూ ఒక ఊహాచక్రాన్ని లిఖించుకోవాలి. దీనికే 'భ' చక్రమని పేరు. పాశ్చాత్య శాస్త్రవేత్తలు దీన్ని జోడియాక్ అంటారు. ఏ వృత్తమైనా 360 డిగ్రీల పరిమాణం కలిగి ఉంటుందనేది మనకు తెలిసిన విషయమే. ఈ 'భచక్రం లేక జోడియాక్‌లోని 360 డిగ్రీల్లో ప్రతి 30 డిగ్రీలనూ ఒక భాగంగా చేస్తే 12 భాగాలు ఏర్పడతాయి. సంస్కృతంలో రాశి అంటే భాగం అని అర్థం. ఇలా ఏర్పడ్డ 12 రాశులకూ 12 పేర్లు పెట్టుకున్నారు. అవే మేష, వృషభాది రాశులు. ఇలా ఎందుకు ఊహించుకోవాలంటే.. సాధారణంగా మనదేశంలో ఒక ప్రాంతం నుంచి మరో ప్రాంతానికి ఉన్న దూరాన్ని మిల్లీమీటర్ల నుంచి కిలోమీటర్ల వరకూ కొలుస్తాం. ఇవన్నీ మన వ్యవహారం కోసం ఏర్పరచుకున్న ఊహలే. అలాగే.. రాశులు అంతరిక్షంలో మనం ఏర్పరచుకున్న మైలు రాళ్లలాంటివి. ఈ ఊహాచక్ర రచన(జోడియాక్)ను మనం అంగీకరించినందువల్లనే రేఖాంశాలు, అక్షాంశాలు, భూమధ్యరేఖ, కర్కట రేఖ, మకర రేఖ వంటివి ఏర్పడ్డాయి. వీటివల్లనే మనం ఏకమొత్తంగా ఉన్న భూగోళాన్ని ఖండాలుగా, దేశాలుగా విభజించుకోగలుగుతున్నాం. సరిహద్దులను ఏర్పరచుకోగలుగుతున్నాం. అంటే.. రాశులనేవి కేవలం ఉపయోగం లేని ఊహ కాదు. ఇక, సంక్రాంతి విషయానికి వస్తే.. మనం రైల్లో ప్రయాణం చేస్తున్నప్పుడు దూరంగా ఉన్న చెట్టు పరిగెడుతున్నట్టు కనిపిస్తుంది. మన రైలుతో సమానంగా పక్కనున్న పట్టాలపై ప్రయాణించే మరో రైలు కదులుతున్నట్టే కనిపించదు. అలాగే.. తిరుగుతున్న భూమి మీద ఉన్న మనం రోజూ సూర్యుడు కనపడగానే సూర్యోదయం అంటున్నాం. కనుమరుగు కాగానే సూర్యాస్తమయం అంటున్నాం. నిజానికి సూర్యుడికి ఉదయం లేదు. అస్తమయం లేదు. కాకపోతే ఒక్కో కాలంలో ఒక్కో రాశిలో కనపడతాడు. మనం మొదట్లో చెప్పుకొన్నట్టు ఒక ఖాళీ మైదానంలో నిలబడి ఊహించుకున్న 360 డిగ్రీల వృత్తంలో..



ఏటా ఏప్రిల్ నెలలో 14 లేదా 15వ తేదీన సూర్యోదయ సమయంలో మేషరాశిలో ఒకటవ డిగ్రీలో సూర్యుడు కనపడతాడు. కానుక ఆ రోజును మేష సంక్రమణం/మేష సంక్రాంతి అంటాం. ఒక నెల తర్వాత.. మే 14 లేదా 15 తేదీన సూర్యుడు వృషభరాశిలో మొదటి డిగ్రీలో కనపడతాడు. దానికి వృషభ సంక్రాంతి అని పేరు. ఇలా ఒక రాశి నుంచి రోజుకు ఒక డిగ్రీ చొప్పున మారుతూ మరొక రాశిలోని మొదటి డిగ్రీలో సూర్యుడు కనపడటానికి నెల రోజులు పడుతుంది. ఈ కోవలో సూర్యుడు మకరరాశిలోని తొలి డిగ్రీలో కనపడినప్పుడు మకర సంక్రమణం/మకర సంక్రాంతిగా వ్యవహరిస్తాం. అది కొత్త పంటలు ఇంటికి చేరే వేళ కాబట్టి ఇంటికి వచ్చే ధాన్యాన్ని ధాన్యలక్ష్మిగా భావించి భక్తితో పూజించి పండుగ జరుపుకొంటాం. సంపద ఇంటికి చేరుతుందంటే అందరికీ ఆనందమే కదా!! ఆనందంగా ఉండడమే పండుగ కదా!!

- రాణి సదాశివ మూర్తి



తెలుగు ప్రజలకు గవర్నర్ సంక్రాంతి శుభాకాంక్షలు

▸▸ సంక్రాంతి సంతోషాలు నింపాలి: ఉత్తమ్

హైదరాబాద్, జనవరి 14 (ఆంధ్రజ్యోతి): సంక్రాంతి పండుగ సందర్భంగా తెలుగు రాష్ట్రాల ప్రజలకు గవర్నర్ నరసింహన్ శుభాకాంక్షలు తెలిపారు. వ్యవసాయ పండుగగా సంక్రాంతిని జరుపుకొంటారని, ఈ పండుగతో ప్రజలు ఆనందం, ప్రేమాభిమానాలు, ఆయురారోగ్యాలతో ఉండాలని గవర్నర్ ఆకాంక్షించారు. మరోవైపు.. తెలంగాణ ప్రజలకు టీపీసీసీ చీఫ్ ఉత్తమ్ కుమార్‌రెడ్డి, ఏఐసీసీ అధికార ప్రతినిధి దాసోజు శ్రవణ్ సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు. ఈ పండుగ ప్రజల జీవితాల్లో సంతోషాలు నింపాలని ఆకాంక్షించారు. రాష్ట్ర ప్రజలకు బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు కె.లక్ష్మణ్ సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు. రైతుల ఆదాయం రెట్టింపు కావాలని, అందరికీ మంచి జరగాలని ఆకాంక్షించారు.

ఊగుతున్న గ్రామం

(మొదటిపేజీ తరువాయి)

హడావిడి. దాంతో, భోగి మంటల కంటే ఎక్కువగా పల్లె రాజకీయాలు హీటెక్కాయి. పోలింగ్ కంటే ముందే గ్రామాల్లో మద్యం కిక్కు ఎక్కించడానికి అభ్యర్థులు సిద్ధమయ్యారు. పంచాయతీ ఎన్నికలకు ముందే పండగ రావడంతో ఓటర్లను ప్రసన్నం చేసుకునేందుకు అభ్యర్థులు భిన్న మార్గాలను అన్వేషిస్తున్నారు. దాదాపు అన్ని జిల్లాల్లోనూ దావత్‌లు జోరందుకున్నాయి. మహిళలను ఆకట్టుకునేందుకు పిండి వంటలకు సంబంధించిన సామగ్రి, పండుగ రోజు మాంసం పంపిస్తుంటే.. పురుషులకు మద్యం సరఫరా చేస్తున్నారు. ఖమ్మం జిల్లా ముదిగొండ మండలంలో 1250 మంది ఓటర్లు ఉన్న ఓ గ్రామంలో ఓ ప్రధాన పార్టీకి చెందిన సర్పంచ్ అభ్యర్థి మద్యం పంచితే.. స్వతంత్రుడిగా బరిలో నిలిచిన మరో అభ్యర్థి పిండి వంటల కోసం ఇంటికి కిలో బెల్లం, కిలో నూనె ప్యాకెట్లు అందించారు. కొందరు నాయకులైతే వార్డుల వారీగా విందులు ఏర్పాటు చేసి ఓటర్లతో కలిసి జల్సాలు చేస్తున్నారు. దాంతో, పంచాయతీ ఎన్నికల పుణ్యమా అని ఓటర్లకు పండుగలో ఇంకో పండుగ వచ్చినట్లైంది. అంతేనా, ఎన్నికల-పండుగ సందర్భంగా పల్లెల్లో కొత్త పలకరింపులు, ఆహ్వానాలు మొదలయ్యాయి. ఎన్నో ఏళ్లుగా ఇంటి పక్కనే ఉన్నా పలకరించని సర్పంచ్.. వార్డు సభ్యుల అభ్యర్థులు ఇప్పుడు ఆప్యాయంగా పలకరించడమే కాకుండా ఇళ్లకు విందులకు ఆహ్వానిస్తున్నారు. ఉమ్మడి నిజామాబాద్ జిల్లాలోని ఆర్మూర్, కామారెడ్డి డివిజన్లలో విందులు జోరుగా సాగుతున్నాయి. ఉమ్మడి మెదక్ జిల్లాలో సర్పంచ్ అభ్యర్థులు ఇంటింటికీ మందు సరఫరా చేస్తున్నారు. నల్లగొండ జిల్లా దేవరకొండ డివిజన్లోని చింతపల్లి మండలంలో ఓటర్లకు మటన్, చికెన్‌తో పాటు ఒక్కొక్కరికి రెండు నుంచి మూడు కిలోల మంచి నూనె ప్యాకెట్లను అందిస్తున్నారు. మహిళలకు చీరలు పంచుతున్నారు.

రానుపోను ప్రయాణ చార్జీలు

సంక్రాంతి పండుగకు పట్టణాల నుంచి పల్లెలకు వచ్చిన వారి పంట పండుతోంది. పంచాయతీ ఎన్నికల పుణ్యమా అని మందు, విందు పుష్కలంగా దొరుకుతోంది. రాను పోను ప్రయాణ చార్జీలు కూడా ముడుతున్నాయి. పండుగకు మూడు రోజుల ముందే సెలవులు రావడంతో పట్టణాల్లో ఉండే వారు సొంతూళ్లో పండుగ సంబరాల్లో పాల్గొనేందుకు తరలి వచ్చారు. వారిని పరిచయం చేసుకునే పనిలో సర్పంచ్ అభ్యర్థులు నిమగ్నమయ్యారు. ఓటర్ల జాబితాలను పట్టుకొని మరీ ఆరా తీస్తున్నారు. సర్పంచ్‌గా, వార్డు సభ్యులుగా నిలబడ్డ విషయాన్ని వారి చెవిలో వేసి గుర్తులను చూపుతూ ఓటు వేయాల్సిందిగా అభ్యర్థిస్తున్నారు. వారిని మచ్చిక చేసుకునేందుకు మందు, విందు పార్టీలను ఇస్తున్నారు. ఆయా కుటుంబాలకు అవసరమైన మద్యం సీసాలను పోటీ పడి సమకూరుస్తున్నారు. ప్రతిరోజూ అభ్యర్థులే యాటలు కోస్తూ మాంసం వండి వడ్డిస్తున్నారు. నజరానాలను కూడా అందచేస్తున్నారు. కానుకల రూపంలో మహిళా ఓటర్లనూ ఆకట్టుకునేందుకు ప్రయత్నిస్తున్నారు. పోలింగ్ రోజున తప్పనిసరిగా గ్రామానికి రావాలని కోరుతున్నారు. ఈనెల 21, 25, 30 తేదీల్లో మళ్లీ గ్రామాలకు వచ్చి ఓట్లు వేసేలా రానుపోను బస్ చార్జీలను కొందరు అభ్యర్థులు చెల్లిస్తున్నారు. మరికొందరు తాయిలాలూ పంచుతున్నారు. ఎందుకైనా మంచిదని పోలింగ్‌కు ఒకరోజు ముందు వారితో మాట్లాడేందుకు సెల్ నంబర్లను, అడ్రస్‌లను తీసుకుంటున్నారు. మహబూబ్‌నగర్లో ఈ పరిస్థితి మరీ ఎక్కువగా ఉంది. ఇక్కడ దాదాపు ప్రతి గ్రామం నుంచి వలస వెళ్లినవాళ్లు వందల్లో తిరిగొచ్చారు. వారి ఇళ్లకే అభ్యర్థులు వెళ్లి యోగక్షేమాలు తెలుసుకుంటున్నారు.

- ఆంధ్రజ్యోతి న్యూస్ నెట్‌వర్క్



పరేడ్ గ్రౌండ్స్‌లో వివిధ ఆకృతుల్లోని పతంగులు

అంబరాన పతంగుల సంబరం

సాంస్కృతిక కార్యక్రమాలు అదుర్స్ | కైట్స్ అండ్ స్వీట్స్ ఫెస్టివల్‌లో సందడి

హైదరాబాద్ సిటీ, జనవరి 14 (ఆంధ్రజ్యోతి) : ఒక చోట డ్రాగన్ తిరుగుతుంటే.. దానిని ఆక్టోపస్ వచ్చి పలకరించింది.. ఆ పక్కనే సూపర్‌మాన్ రివ్వుమంటూ దుసుకెళ్లాడు... వెనుక నుంచి ఓ టెడ్డీబేర్ అలా గాల్లోకి ఎగిరింది... ఇలా ఒకటి రెండు కాదు.. వందలాది ఆకృతుల్లో తయారైన పతంగులు అంబరాన సందడి చేయగా.. పరేడ్ గ్రౌండ్స్ సందర్శకులతో కిటకిటలాడింది. వందలాది మంది ఔత్సాహికులతోపాటు 19 దేశాల నుంచి వచ్చిన కైట్ ఫ్లయర్స్ తీరొక్క రకాల పతంగులను ఎగురవేస్తూ అబ్బురపరిచారు. సంక్రాంతి పండుగను పురస్కరించుకుని తెలంగాణ టూరిజం శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న నాలుగో అంతర్జాతీయ కైట్స్ అండ్ స్వీట్స్ ఫెస్టివల్ ఉత్సాహంగా కొనసాగుతోంది. హైదరాబాద్‌తోపాటు తెలంగాణలోని వివిధ ప్రాంతాల నుంచి పతంగుల వేడుకను ప్రత్యక్షంగా తిలకించేందుకు సోమవారం ఒక్క రోజే 3 లక్షల మంది తరలివచ్చారు. ప్రజలు తమ కుటుంబసభ్యులతో కలిసి భారీగా తరలివచ్చారు. నింగిలో విహరిస్తున్న సూపర్‌మ్యాన్, టైగర్, టెడ్డీబేర్స్, రాన్‌బ్రోస్, బ్లూవేల్, ఫిష్, చార్లీచాప్లిన్ తదితర పతంగులను వీక్షిస్తూ కేరింతలు కొట్టారు. తెలంగాణ భాష సాంస్కృతికశాఖ డైరెక్టర్ మామిడి హరికృష్ణ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న సాంస్కృతిక కార్యక్రమాలు ఉర్రూతలూగించాయి. 'పక్షులను కాపాడండి.. వన్యజాతిని ప్రేమించండి'అనే నినాదంతో మల్కాజిగిరికి చెందిన స్పర్శ స్వచ్ఛంద సంస్థ బాధ్యుడు రామచంద్రారెడ్డి మైదానంలో స్టాల్‌ను ఏర్పాటు చేశారు.



శ్రీవారి పేరిట ఘరానా మోసం

▸▸ 20 లక్షలు వసూలు.. నిందితుడి అరెస్టు

అమీర్‌పేట/హైదరాబాద్, జనవరి 14 (ఆంధ్రజ్యోతి): తిరుమల వేంకటేశ్వర స్వామి దర్శనం ఎంపీ కోటాలో చేయిస్తానని చెబుతూ... పలువురి దగ్గర రూ.20 లక్షలు దండుకున్న ఘరానా మోసగాడిని పోలీసులు సోమవారం అరెస్ట్ చేశారు. నెల్లూరు జిల్లాకు చెందిన ఆనం రాజ్‌కుమార్ రెడ్డి హైదరాబాద్‌లోని అమీర్‌పేటకు చెందిన సుకుమార్‌రెడ్డితో పరిచయం ఏర్పరుచుకున్నాడు. తనకు ఏపీలోని పలువురు ఎంపీలతో స్నేహముందని, తిరుమల శ్రీవారి దర్శనం సులభంగా, ఎంపీ కోటాలో చేయిస్తానని సుకుమార్ రెడ్డిని నమ్మించాడు. అభిషేకానికి రూ. 2500, శేషవస్త్రాలంకరణకు రూ.50 వేలు చొప్పున చెల్లిస్తే దగ్గరుండి స్వామి వారి దర్శనం చేయిస్తానని చెప్పాడు. అతడి మాటలు నమ్మిన సుకుమార్‌రెడ్డి.. తనతోపాటు తన బంధువులతోకూడా డబ్బులు ఇప్పించాడు. గడువు సమీపించే సరికి రాజ్‌కుమార్‌రెడ్డి తప్పించుకు తిరుగుతుండడంతో.. మోసపోయామని గ్రహించిన బాధితులు పోలీసులను ఆశ్రయించారు.

పందెం కోళ్లలా జగన్, పవన్!

▸▸ ఇరువురు నేతల పరస్పర ఆరోపణల దాడులు

▸▸ కేసీఆర్ డైరెక్షన్‌లో జగన్ నడుస్తున్నారన్న పవన్

▸▸ పవన్‌తో చంద్రబాబే మాట్లాడిస్తున్నారన్న వైసీపీ నేతలు

అమరావతి, జనవరి 14 (ఆంధ్రజ్యోతి): ఏపీలో వైసీపీ అధ్యక్షుడు వైఎస్ జగన్మోహన్‌రెడ్డి, జనసేన అధ్యక్షుడు పవన్ కల్యాణ్.. సంక్రాంతి పందెం కోళ్లలా రాజకీయంగా ఢీకొంటున్నారు. గుంటూరు జిల్లా తెనాలిలో జనసేన ముఖ్యనేత నాదెండ్ల మనోహర్‌కు చెందిన వ్యవసాయ క్షేత్రంలో నిర్వహించిన సంక్రాంతి సంబరాల్లో పవన్ కల్యాణ్ ప్రసంగిస్తూ వైసీపీ అధ్యక్షుడు జగన్.. టీఆర్ఎస్ అధినేత, తెలంగాణ ముఖ్యమంత్రి కేసీఆర్ డైరెక్షన్‌లో నడుస్తున్నారని ఆరోపించారు. రాష్ట్ర విభజనకు ముందు వరంగల్ జిల్లా పర్యటనకు వెళ్లిన జగన్‌పై టీఆర్ఎస్ నేతలు రాళ్లు రువ్వారని, వారే ఇప్పుడు చంద్రబాబుపై కక్షతో జగన్‌ను దగ్గరికి చేర్చుకుంటూ రాజకీయంగా దిశానిర్దేశం చేస్తున్నారంటూ విమర్శలు గుప్పించారు. గతంలో వైఎస్ రాజశేఖరెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు అసెంబ్లీలో టీఆర్ఎస్ నేత ఈటల రాజేందర్‌ను ఉద్దేశించి చేసిన వ్యాఖ్యలనూ గుర్తు చేశారు. గతానికీ, వర్తమానానికీ ముడిపెట్టి పవన్ చేసిన ఈ విమర్శలు వైసీపీని రాజకీయంగా ఇరుకున పెట్టాయని రాజకీయ వర్గాలు చెబుతున్నాయి. ఇప్పటిదాకా తెలుగుదేశం పార్టీపైనే పదునైన విమర్శలు చేస్తూ వచ్చిన పవన్.. ఇప్పుడు విమర్శల దాడిని తమ వైపునకు తిప్పడాన్ని వైసీపీ నేతలు జీర్ణించుకోలేక పోతున్నారు. పవన్ విమర్శలపై దాదాపు వైసీపీ ముఖ్యనేతలంతా స్పందించారు. పవన్ వ్యాఖ్యలను పట్టించుకోబోమంటూనే.. ఇదంతా ముఖ్యమంత్రి చంద్రబాబు ఆడిస్తున్న డ్రామాగా అభివర్ణించే ప్రయత్నం చేశారు. మరోవైపు సోషల్ మీడియాలో తనపై అసత్య ప్రచారం జరుగుతోందంటూ వైసీపీ నాయకురాలు షర్మిల హైదరాబాద్ పోలీసు కమిషనర్‌కు ఫిర్యాదు చేశారు. జగన్‌పై పవన్ విమర్శలు చేసిన మరునాడే హైదరాబాద్ పోలీసులకు షర్మిల ఫిర్యాదు చేయడం రాజకీయంగా మరింత చర్చనీయాంశమైంది.



తలసాని శ్రీనివాస్ యాదవ్‌కు స్వాగతం పలుకుతున్న ఏపీ ప్రజలు

ఏపీలో సంక్రాంతికి తెలంగాణ నేతలు

▸▸ భీమవరం వెళ్లిన తలసాని, మాధవరం, ప్రకాశ్‌గౌడ్

హైదరాబాద్ సిటీ/విజయవాడ/అశ్వారావుపేట, జనవరి14 (ఆంధ్రజ్యోతి): సంక్రాంతి సంబరాల్లో పాల్గొనేందుకు పలువురు టీఆర్ఎస్ ఎమ్మెల్యేలు ఏపీకి వెళ్లారు. తలసాని శ్రీనివాస్ యాదవ్, మాధవరం కృష్ణారావు, ప్రకాశ్‌గౌడ్‌తోపాటు నగరంలోని పలువురు కార్పొరేటర్లు సోమవారం ఉదయం పశ్చిమ గోదావరి జిల్లా భీమవరం వెళ్లారు. ఈ సందర్భంగా ఏపీలోని అనేక ప్రాంతాల్లో యాదవ సంఘం నాయకులు ఫ్లెక్సీలు ఏర్పాటు చేసి వారికి స్వాగతం పలికారు. మార్గమధ్యంలో తలసాని విజయవాడ కనకదుర్గమ్మను దర్శించుకున్నారు. అనంతరం మాట్లాడుతూ తెలంగాణ ఎన్నికల్లో టీఆర్ఎస్‌కు వ్యతిరేకంగా చంద్రబాబు ప్రచారం చేశారని, దానికి బదులుగా ఆయనకు రిటర్న్ గిఫ్ట్ ఇచ్చితీరుతామన్నారు. ఏపీలో టీడీపీ గెలవడం కష్టమేనని వ్యాఖ్యానించారు. ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావు, వరంగల్ ఎంపీ దయాకర్, గద్వాల మున్సిపల్ చైర్మన్ రామాంజనేయులు, తెలంగాణ ఎన్నారై అసోసియేషన్ అధ్యక్షుడు మురారి శేఖర్‌రెడ్డి అక్కడికి వెళ్లిన వారిలో ఉన్నారు.

బీమా చెల్లించకపోవడం సేవా లోపమే

▸▸ బాధితునికి పరిహారం చెల్లించాలన్న వినియోగదారుల ఫోరం

హైదరాబాద్, జనవరి 14 (ఆంధ్రజ్యోతి): వినియోగదారులు తీసుకునే రుణానికి సంబంధించి బీమా చెల్లింపులు జరపకపోవడం బ్యాంకుల సేవాలోపమేనని తెలంగాణ రాష్ట్ర వినియోగదారుల ఫోరం వ్యాఖ్యానించింది. నాలుగేళ్ల ఇన్సూరెన్స్ ప్రీమియం చెల్లించి, ఆ తర్వాత పట్టించుకోకపోవడం బ్యాంకు తప్పేనని ఫోరం అధ్యక్షుడు జస్టిస్ ఎమ్మెస్కే జైస్వాల్, సభ్యుడు కె.రమేశ్‌తో కూడిన డివిజన్ బెంచ్ స్పష్టం చేసింది. వివరాల్లోకి వెళ్తే.. ఖమ్మం జిల్లాకు చెందిన వై.బి.శేఖరం అనే వ్యక్తి 2010లో ప్రింటింగ్ ప్రెస్ ఏర్పాటుకు కెనరా బ్యాంకు నుంచి రుణం తీసుకున్నారు. అప్పటి నుంచి ప్రింటింగ్ ప్రెస్‌లోని స్టాక్స్‌కు బ్యాంకు బీమా ప్రీమియం చెల్లించింది. 2014-15లో బీమా చెల్లింపులను విస్మరించింది. అదే సంవత్సరం బాధితుడి ప్రింటింగ్ ప్రెస్‌లో షార్ట్ సర్క్యూట్ వల్ల అగ్ని ప్రమాదం సంభవించింది. బాధితుడు బీమా కంపెనీకి క్లెయిమ్ కోసం దరఖాస్తు చేయగా.. పాలసీ రెన్యువల్ కాలేదంటూ ఇన్సూరెన్స్ కంపెనీ తిరస్కరించింది. దీంతో బాధితుడు రాష్ట్ర వినియోగదారుల ఫోరాన్ని ఆశ్రయించారు. ఈ మేరకు బాధితుడికి 9% వడ్డీతో రూ.7 లక్షలు, కేసు ఖర్చుల కింద రూ.10వేలు చెల్లించాలని బెంచ్ ఆదేశించింది. దీన్ని 8 వారాల్లోగా చెల్లించాలని తన తీర్పులో పేర్కొంది.

సోషల్‌మీడియాలో నాపై దుష్ప్రచారం

▸▸ ప్రభాస్‌తో సంబంధం ఉన్నట్లు వదంతులు

▸▸ బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలి

▸▸ హైదరాబాద్ సీపీకి షర్మిల ఫిర్యాదు

హైదరాబాద్ సిటీ, జనవరి 14 (ఆంధ్రజ్యోతి): సోషల్ మీడియాలో తనపై అనుచిత వ్యాఖ్యలు చేస్తూ వేధింపులకు పాల్పడుతున్నారని, బాధ్యులపై చర్యలు తీసుకోవాలంటూ వైఎస్ షర్మిల హైదరాబాద్ పోలీసు కమిషనర్‌కు ఫిర్యాదు చేశారు. తన వ్యక్తిత్వాన్ని హననం చేసేలా అనవసర సంబంధాలు అంటగట్టి ప్రచారం చేస్తున్నారని.. ఈ వేధింపులు భరించలేకపోతున్నట్లు ఆమె ఫిర్యాదులో పేర్కొన్నారు. 2014 ఎన్నికల ముందు నుంచి సినీ హీరో ప్రభాస్‌తో తనకు సంబంధం ఉందనే అర్థం వచ్చేలా సోషల్ మీడియాలో కొంతమంది పని గట్టుకుని దుష్ప్రచారం చేస్తున్నారని ఆరోపించారు. అప్పట్లోనే పోలీసులకు ఫిర్యాదు చేయడంతో కొంతకాలం ఈ అసత్య ప్రచారం ఆగిందన్నారు. ఇపుడు మళ్లీ ఎన్నికలు రావడంతో తిరిగి దుష్ప్రచారానికి పూనుకున్నారని ఆమె ఆరోపించారు. ప్రచారం చేస్తున్న వారితోపాటు చేయిస్తున్న వారిపైనా కఠిన చర్యలు తీసుకోవాలని ఫిర్యాదులో పేర్కొన్నారు. ఆంధ్ర పోలీసులపై నమ్మకం లేకపోవడంతోనే హైదరాబాద్‌లో ఫిర్యాదు చేసినట్లు చెప్పారు. సోమవారం ఈ మేరకు ఆమె హైదరాబాద్ నగర పోలీస్ కమిషనర్ అంజనీకుమార్‌కు ఫిర్యాదు చేశారు. పోలీసులు సెక్షన్ 67 ఐటీ చట్టం-2000, 509 ఐపీసీ కింద కేసు నమోదు చేశారు. అనంతరం ఆమె మీడియాతో మాట్లాడుతూ.. ఈ దుష్ప్రచారం వెనక టీడీపీ హస్తం ఉందన్నారు.

ఆ అవసరం లేదు.. కానీ..

"ఓ భార్యగా, తల్లిగా, చెల్లిగా, నా నైతికతను, నిజాయతీని నిరూపించుకోవాల్సిన అవసరం లేదు. నా గురించి నాకు, నా దేవుడికి తెలుసు. కానీ, నా గౌరవాన్ని కాపాడుకునే అవసరముంది కాబట్టి ముందుకొచ్చి చెబుతున్నా. ప్రభాస్‌కు, నాకు ఎప్పుడూ ఎలాంటి సంబంధం లేదని నా పిల్లల మీద ప్రమాణం చేసి చెబుతున్నా. నాపై తప్పుడు ప్రచారాలు చేసేవారు ఇలా ప్రమాణం చేసి చెప్పగలరా?" అని షర్మిల నిలదీశారు. తెలుగుదేశం పార్టీయే ఈ ప్రచారం చేస్తోందని ఆరోపించారు. ఆ పార్టీకి వదంతులు పుట్టించడం కొత్త కాదన్నారు. అబద్ధాన్ని 100 సార్లు చెప్పి, దాన్ని నిజమని చూపాలనుకోవడమే టీడీపీ సిద్ధాంతమన్న ఆమె.. చంద్రబాబు ప్రోత్సాహంతోనే ఆ పార్టీ నాయకులు ఇలా వ్యవహరిస్తున్నారని విమర్శించారు. కాగా, షర్మిల ఆరోపణలపై తెలుగుదేశం పార్టీ స్పందిస్తూ ఆమెపై సోషల్ మీడియాలో వచ్చిన అసభ్యకర వార్తలను ఖండిస్తున్నట్లు ప్రకటించింది. అదే సమయంలో టీడీపీ అధినేత చంద్రబాబుపైనా ఆమె ఆరోపణలు చేయడం సరికాదని స్పష్టం చేసింది.



సీపీకి ఫిర్యాదు చేసేందుకు వస్తున్న షర్మిల, అనిల్

లోకం తీరు



చలికాలం

కేంద్రం	కనిష్ఠం	గరిష్ఠం
రామగుండం	15.6	28.8
హైదరాబాద్	15.7	29.5
అదిలాబాద్	15.7	30.5
వరంగల్	16.5	30.0
నల్లగొండ	17.0	30.0



హింసను రెచ్చగొట్టే రాజకీయ నాయకుడ్ని కాల్చేయాలి

హిందూ ముస్లింల గొడవల్లో ఎవరైనా పెద్ద రాజకీయ నాయకుడు మృతిచెందాడా? ఎందుకు చావలేదు? కారణం ప్రజలే తెలుసుకోవాలి. మతం పేరుతో ఇరు వర్గాల మధ్య హింసను రెచ్చగొట్టే రాజకీయ నాయకుడిని ప్రజలు కాల్చేయాలి.

- ఎస్‌బీఎస్‌పీ అధ్యక్షుడు ఓపీ రాజ్‌భర్



మాయావతి మాటలకు అఖిలేశ్ తలొగ్గి..

కూటమి కోసం మాయావతి చెప్పినట్లు అఖిలేశ్ వింటున్నారు. ఆమె చెప్పిన ప్రతీ దానికల్లా అఖిలేశ్ తలొగ్గి ఉన్నంత వరకే రెండు పార్టీల మధ్య పొత్తు కొనసాగుతుంది. ఎస్పీ-బీఎస్పీ కూటమి ఉత్తరప్రదేశ్‌లో విఫలం అవుతుంది.

- ఎస్పీ ఎమ్మెల్యే హరిఓం యాదవ్

నేటి పెట్రో ధరలు (లీ.)

పెట్రోల్	డీజిల్
పాత ధర రూ.74.40	పాత ధర 69.77
కొత్త ధర రూ.74.70	కొత్త ధర 70.09
పెరిగింది 30 పైసలు	పెరిగింది 32 పైసలు



విటమిన్-డి మాత్రలతో ఊపిరితిత్తులకు మేలు!

లండన్, జనవరి 14: విటమిన్-డి మాత్రలు ఊపిరితిత్తుల జబ్బులు వచ్చే ప్రమాదాన్ని తగ్గిస్తాయని బ్రిటన్‌లోని క్వీన్ మేరీ యూనివర్సిటీ పరిశోధకులు కనుగొన్నారు. విటమిన్-డి వలన ఎముకల పటుత్వం పెరగడమే కాదు.. జలుబు, జ్వరం, ఆస్తమా వంటి రోగాల వ్యాప్తిని ఇది నిరోధిస్తుందని, పౌష్టికాహారలోపం ఉన్న పిల్లల్లో మెదడు ఎదుగుదలకు ఇది దోహదపడుతుందని గత పరిశోధనల్లో తేలింది. కాగా.. క్వీన్ మేరీ పరిశోధకులు చేసిన తాజా అధ్యయనంలో విటమిన్-డి లోపం ఉన్న వారిలో ఈ మాత్రల వినియోగం ఊపిరితిత్తులపై జరిగే దాడులను 45 శాతం వరకు నిరోధిస్తుందని గుర్తించారు. ఈ అధ్యయనంలో భాగంగా శాస్త్రవేత్తలు 469 మందిని పరీక్షించారు. 'విటమిన్-డి మాత్రలు సురక్షితమైనవే. పైగా ఖర్చు కూడా చాలా తక్కువ. విటమిన్-డి స్థాయిలు తక్కువగా ఉన్నవారికి తక్కువ ఖర్చులోనే దీన్ని అందించవచ్చు' అని క్వీన్ మేరీ వర్సిటీకి చెందిన అడ్రియన్ మార్టినీ తెలిపారు.



ఫ్లూ వ్యాప్తిని గుర్తించే పరికరం!

బోస్టన్, జనవరి 14: ఫ్లూ వైరస్ ఏ విధంగా వ్యాప్తి చెందుతుందో గుర్తించి.. అంటువ్యాధుల సంక్రమణకు ఎక్కడ అవకాశాలు ఎక్కువున్నాయో అంచనా వేసేందుకు శాస్త్రవేత్తలు కృత్రిమ మేధస్సు (ఏఐ)ను ఉపయోగించి ఒక పరికరాన్ని రూపొందించారు. వాస్తవానికి ఫ్లూ వైరస్‌ను రియల్‌టైమ్‌లో ట్రాక్ చేయడం సవాలుతో కూడుకున్నదే. ఇది ప్రయాణాల ద్వారా ఒకచోట నుంచి మరొక చోటుకి త్వరగా వ్యాపిస్తుంది. అయితే ఆర్గోనెట్‌తో ఫ్లూ వైరస్‌ను కచ్చితత్వంతో అంచనా వేయవచ్చని అమెరికాలోని బోస్టన్ చిల్డ్రన్స్ హాస్పటల్ శాస్త్రవేత్త మారిసియో శాంటిలానా చెప్పారు. తద్వారా రోగాల వ్యాప్తిని నిరోధించవచ్చని వెల్లడించారు.




ఐలోని మల్లన్న జాతర

మల్లన్న క్షేత్రం భక్తజనసంద్రం


మైలారం మల్లయ్య స్వామి జాతర

- ఘనంగా మైలాపూర్ జాతర
- కొత్తకొండ జాతరకు 2లక్షల మంది భక్తులు
- వైభవంగా గోదారంగనాథ స్వామి కల్యాణం

ఆంధ్రజ్యోతి నెట్‌వర్క్: భోగి పర్వదినాన్ని పురస్కరించుకుని.. వరంగల్ అర్బన్ జిల్లా ఐలోని మల్లన్న (మల్లికార్జున స్వామి) శైవక్షేత్రం జాతరలో సోమవారం భక్తులు పోటెత్తారు. జానపదుల జాతరగా మల్లన్న జాతర ప్రసిద్ధిగాంచింది. మకర సంక్రమణంతో ప్రారంభమైన ఈ వేడుక ఉగాది వరకు కొనసాగుతుంది. ఇక, తెలంగాణ సరిహద్దులోని కర్ణాటక రాష్ట్రంలో మైలాపూర్ మల్లయ్య జాతర ఉత్సవాలు ఘనంగా ప్రారంభమయ్యాయి. ప్రధాన ఘట్టమైన గొలుసు కార్యక్రమం, పల్లకి సేవ, మల్లయ్య స్వామి గంగాస్నానం తదితర ప్రత్యేక పూజలు వైభవోపేతంగా జరిగాయి. మరోవైపు.. ఉత్తర తెలంగాణ జిల్లాల్లో ప్రసిద్ధిగాంచిన కొత్తకొండ శ్రీ వీరభద్రస్వామి ఆలయం కిటకిటలాడింది. యేటా కొత్తకొండ జాతర అంగరంగ వైభవంగా జరుగుతుంది. భోగి పండుగ నాడు రెండు లక్షలకు పైగా భక్తులు స్వామి వారిని దర్శించుకున్నట్లు అధికారులు తెలిపారు. ప్రసిద్ధ పుణ్యక్షేత్రం యాదాద్రి లక్ష్మీనరసింహ స్వామి సన్నిధిలో సోమవారం ధనుర్మాస మహోత్సవాల్లో భాగంగా గోదా రంగనాథస్వామి కల్యాణమహోత్సవం నేత్రపర్వంగా సాగింది.

పార్టీ ఆదేశిస్తే ఎంపీగా పోటీ చేస్తా

- టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ పొన్నం ప్రభాకర్



భీమదేవరపల్లి, జనవరి 14: కాంగ్రెస్ పార్టీ ఆదేశిస్తే కరీంనగర్ ఎంపీగా పోటీ చేస్తానని టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ పొన్నం ప్రభాకర్ అన్నారు. సోమవారం వరంగల్ అర్బన్ జిల్లాలోని కొత్తకొండ శ్రీవీరభద్రస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు చేసిన తర్వాత ఆయన విలేకరులతో మాట్లాడారు. 15మంది టీఆర్ఎస్ ఎంపీలు ఉన్నా విభజన హామీలు సాధించడంలో విఫలమయ్యారని విమర్శించారు. మళ్లీ టీఆర్ఎస్ నుంచి గెలిపించాలని ఏ ముఖం పెట్టుకొని అడుగుతున్నారని ఎద్దేవా చేశారు. ముఖ్యమంత్రి కేసీఆర్ ఎప్పుడు ఎన్నికల హామీలను నెరవేరుస్తారో చెప్పాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం రైతు రుణమాఫీ వెంటనే చేయాలని ఆయన డిమాండ్ చేశారు.

తెలంగాణ వేగంగా అభివృద్ధి చెందాలి

- మాజీమంత్రి ఎమ్మెస్సార్

హైదరాబాద్, జనవరి 14 (ఆంధ్రజ్యోతి): ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా తెలంగాణ రాష్ట్రం వేగంగా అభివృద్ధి చెందాలని మాజీమంత్రి ఎం.సత్యనారాయణ ఆకాంక్షించారు. తెలంగాణ సాధనకు తాను ఎంతో కృషి చేశానని చెప్పారు. సీఎం కేసీఆర్ సమర్థంగా పాలిస్తున్నారని అన్నారు. బంజారాహిల్స్‌లోని నివాసంలో సోమవారం ఆయన 87వ పుట్టిన రోజు వేడుకను జరుపుకొన్నారు. ఈ సందర్భంగా.. కాంగ్రెస్ సీనియర్ నేతలు కేవీపీ రామచంద్రరావు, పొన్నాల లక్ష్మయ్య, సురేష్‌రెడ్డి తదితరులు ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు.

రాష్ట్రంలో 300 జన ఔషధాలయాలు


- జాయింట్ డైరెక్టర్ డాక్టర్ వెంకటేశ్వర్లు



భీమదేవరపల్లి, జనవరి 14: రాష్ట్రంలో 300 ప్రధానమంత్రి జన ఔషధాలయాలను ఏర్పాటు చేస్తున్నామని ఔషధ నియంత్రణ పరిపాలన జాయింట్ డైరెక్టర్ డాక్టర్ బి.వెంకటేశ్వర్లు తెలిపారు. సోమవారం కొత్తకొండ శ్రీవీరభద్రస్వామి ఆలయంలో మొక్కులు చెల్లించిన అనంతరం ఆయన విలేకరులతో మాట్లాడారు. పేద ప్రజలకు తక్కువ ధరలో నాణ్యమైన మందులను అందించేందుకు వీటిని ఏర్పాటు చేస్తున్నామన్నారు. రాష్ట్రంలో 700పైచిలుకు డ్రగ్ మందుల తయారీ కంపెనీలకు లైసెన్సులు ఇచ్చామని, ఎమ్మార్పీ ధరల కన్నా ఎక్కువ ధరలకు మందులను అమ్మితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. గ్రామాల్లో లైసెన్సు లేకుండా మందులు అమ్మిన వారిపై 250కి పైగా కేసులను నమోదు చేశామన్నారు.

కందుల దందా @ 13.97 కోట్లు!

- కిలోకు రూపాయి చొప్పున చేతివాటం
- ట్రేడర్లతో మార్క్‌ఫెడ్ అధికారుల మిలాఖత్
- తవ్విన కొద్దీ బయట పడుతున్న అక్రమాలు
- సంస్థకు మరో రూ.380 కోట్ల నష్టం



హైదరాబాద్, జనవరి 14 (ఆంధ్రజ్యోతి): మార్క్‌ఫెడ్ కేంద్రంగా కందుల అక్రమాలు తవ్విన కొద్దీ బయటపడుతున్నాయి. ట్రేడర్లు, అధికారులు కుమ్మక్కై కోట్లాది రూపాయలు బొక్కేశారు. కిలో కందులకు ఒక రూపాయి చొప్పున తీసుకున్న చేతివాటమే రూ.13.97 కోట్లు అయిందంటే దోపిడీ ఏ స్థాయిలో జరిగిందో అర్థమవుతోంది. 13,96,700 క్వింటాళ్ల కందుల విక్రయంలో అక్రమాలు చర్చనీయాంశమైంది. 'కందుల విక్రయాల్లో గోల్‌మాల్' శీర్షికతో 'ఆంధ్రజ్యోతి' సోమవారం కథనం ప్రచురించిన విషయం విదితమే! ఈ క్రమంలోనే కమీషన్ బాగోతం వెలుగులోకి వచ్చింది. మార్కెట్‌లో కృత్రిమ కొరతను సృష్టించటం, వినియోగదారులకు ఎక్కువ ధరకు ఆహారధాన్యాలు విక్రయించటం వ్యాపారులకు వెన్నతో పెట్టిన విద్య. మార్క్‌ఫెడ్ కందుల టెండర్లలోనూ అదే విధానాన్ని అమలు చేశారు. మార్కెట్‌లో డిమాండ్ లేదని వ్యాపారులు, మార్క్‌ఫెడ్ అధికారులు కలిసి ప్రభుత్వాన్ని నమ్మబలికి తక్కువ ధరకు టెండర్ వేశారు. రైతుల నుంచి కొనుగోలు చేసిన కందుల ధర రూ.5,450 కాగా.. కేంద్రం పెంచిన తర్వాత రూ.5,675 అయింది. కానీ టెండర్లలో పాల్గొన్న 31మంది ట్రేడర్లకు ఇచ్చిన ధర రూ.3,234.80 మాత్రమే! ఈ ప్రక్రియలోనే మార్క్‌ఫెడ్‌కు నష్టం గణనీయంగా జరిగింది. రైతుల నుంచి కొనుగోలు చేసిన ధర ప్రకారం చూస్తే మార్క్‌ఫెడ్‌కు దాదాపు రూ. 380కోట్ల నష్టం జరిగింది. కనీస మద్దతు ధర ప్రకారం చూస్తే దాదాపు రూ.454 కోట్ల నష్టం వచ్చింది. సాధారణంగా కందుల విక్రయాల ద్వారా మార్క్‌ఫెడ్‌కు రూ. 1055.55కోట్ల ఆదాయం రావాలి. కాని దాదాపు రూ. 602కోట్ల ఆదాయం మాత్రమే రావటం గమనార్హం.

కిలోకు రూపాయి కమీషన్

టెండర్ల ప్రక్రియను ట్రేడర్లకు అనుకూలంగా నడిపిస్తామని, తమకు కిలోకు రూపాయి కమీషన్ ఇవ్వాలని మార్క్‌ఫెడ్ అధికారులు నేరుగా డీల్ చేసుకున్నారు. డీల్ కుదరగానే ప్రక్రియను నడిపించారు. 13,96,700 క్వింటాళ్ల కందులను ట్రేడర్లకు టెండర్ సిస్టమ్ ద్వారా అప్పగించినందుకు కిలోకు రూపాయి చొప్పున అధికారుల జేబుల్లోకి రూ.13,96,70,000 వెళ్లినట్లు మార్క్‌ఫెడ్ కార్యాలయంలోనే చర్చ జరుగుతోంది. ఈ వ్యవహారంలో ఇద్దరు అధికారులను కీలక బాధ్యతల నుంచి తప్పించిన ప్రభుత్వం అంతటితో వదిలేస్తుందా? లేక.. చేతులు మారిన రూ.13.97 కోట్లను రాబడుతుందా? అనేది తేలాల్సి ఉంది.


పందాలు నిర్వహించేందుకు తీసుకువచ్చిన కోళ్లు

కోడిపందాల స్థావరాలపై పోలీసుల దాడులు

- వరుస అరెస్టులు.. నగదు, సెల్‌ఫోన్లు, పుంజులు స్వాధీనం

డిచ్‌పల్లి, జనవరి 14: నిజామాబాద్ జిల్లా డిచ్‌పల్లి మండలంలోని ధర్మారం(బి) గ్రామ శివారు అటవీ ప్రాంతంలో కోడి పందాలు నిర్వహిస్తున్నారన్న సమాచారంతో పోలీసులు వారిపై దాడి చేశారు. నిర్వాహకుల వద్ద నుంచి రూ. 49,590 నగదుతో పాటు పందెం కోళ్లను, సెల్‌ఫోన్లను స్వాధీనపరుచుకున్నారు. పదిమంది పందెంరాయుళ్లను అదుపులోకి తీసుకున్నామని పోలీసులు తెలిపారు. కాగా, మంచిర్యాల జిల్లాలోని కోటపల్లి మండలంలోని ప్రాణహిత సరిహద్దు ప్రాంతాలు, జంగంపల్లి గ్రామ శివార్లు, అర్జునగుట్ట పరిసరాల్లో పలుచోట్ల పోలీసులు దాడులు నిర్వహించి.. పలువురు పందెంరాయుళ్లను అరెస్టు చేశారు. వీరందరి వద్ద పదుల సంఖ్యలో పుంజులు, నగదు లభ్యమయ్యాయని అధికారులు తెలిపారు.

పాడిపశువుల అందాల పోటీలు

- యజమానులకు బహుమతులు


అందాల పోటీల్లో రైతుల పశువులు

నర్సంపేట, జనవరి 14: సంక్రాంతి పండుగను పురస్కరించుకుని సోమవారం వరంగల్ రూరల్ జిల్లా నర్సంపేటలో శాంతిసేన రైతు సంఘం ఆధ్వర్యంలో పాడిపశువుల అందాల పోటీలు నిర్వహించారు. రైతులు జోడెడ్లు, ఆవులు, లేగ దూడలు, పాడి పశువులు, మేకలు, గొర్రెలు, శునకాలను పోటీకి తీసుకువచ్చారు. అనంతరం గెలుపొందిన పాడి పశువులకు బహుమతులను ప్రదానం చేశారు.

విద్యార్థినిని వరించిన సర్పంచ్ పదవి

- ఆ ఊళ్లో ఒక్కటే ఎస్టీ కుటుంబం..


రుద్రజారాణి

పెనుబల్లి రూరల్, జనవరి 14: ఆ ఊరి జనాభా 1280 మంది. ఓటర్లు 997మంది. పంచాయతీ ఎన్నికల్లో ఆ గ్రామసర్పంచ్ పదవి ఎస్టీ మహిళకు రిజర్వ్ అయింది. దాంతో అనుకోని విధంగా.. ఓ బీఈడీ విద్యార్థినికి అవకాశం కలిసొచ్చింది. ఏకగ్రీవ సర్పంచ్ అయింది. ఖమ్మం జిల్లా పెనుబల్లి మండలంలోని గౌరారం గ్రామంలో ఈ ఘటన చోటుచేసుకుంది. గౌరారంలో ఉన్న పార్థసారథిపురం కొత్తగా పంచాయతీ అయింది. ఇక్కడ కాకా సుజాత కుటుంబం మాత్రమే ఎస్టీ కుటుంబం. ఆమె భర్త వెంకటేశ్వరరావు వీఆర్వోగా పనిచేశారు. ఆయన మృతితో.. వారి కుమారుడు రాణాకు ఆ ఉద్యోగం లభించింది. కుమార్తె రుద్రజారాణి బీఈడీ చదువుతోంది. ఈ గ్రామ సర్పంచ్ పదవి ఎస్టీ మహిళకు కేటాయించడంతో సుజాత కుటుంబం నుంచే ఒకరిని గ్రామస్తులు ఎన్నుకోవాల్సి వచ్చింది. దీంతో విద్యావంతురాలైన రుద్రజారాణిని ఏకగ్రీవంగా సర్పంచ్‌గా ఎన్నుకున్నారు. రెండో విడతలో ఎన్నిక జరగనున్న పార్థసారథిపురంలో రుద్రజారాణి ఒక్కరే సర్పంచ్ నామినేషన్ వేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రామాభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని తెలిపారు.

ఊరికి ఆంబోతు.. ఓట్ల కోసం 'సర్పంచు'ల తంటాలు


నేరేడుగొమ్ము సర్పంచ్ అభ్యర్థి అందజేసిన ఆంబోతు

దేవరకొండ, జనవరి 14: గ్రామపంచాయతీ ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థులు ఓటర్లను ప్రసన్నం చేసుకునేందుకు నానా తంటాలు పడుతున్నారు. నల్లగొండ జిల్లా నేరేడుగొమ్ము సర్పంచ్‌గా పోటీపడుతున్న ఓ అభ్యర్థి గ్రామానికి ఆంబోతును అందజేశారు. సోమవారం ఆ ఆంబోతుకు దేవాలయంలో పూజలు చేసి ఊరేగించి గ్రామంలో వదిలేశారు.

ఏకగ్రీవం కోసం ముందే ఎన్నికల సందడి

- గోవిందురావుపల్లె తండాలో పోలింగ్, కౌంటింగ్

సిరిసిల్ల, జనవరి 14 (ఆంధ్రజ్యోతి): పంచాయతీ ఎన్నికల సందడి ఆ ఊరికి కాస్త ముందే వచ్చింది. రాజన్న సిరిసిల్ల జిల్లా కోనరావుపేట మండలం గోవిందురావుపల్లెతండా కొత్తగా గ్రామపంచాయతీగా ఏర్పడింది. ఇక్కడి 352మంది జనాభాలో 276మంది ఓటర్లు. ఈ నెల 30న మూడో విడతలో భాగంగా ఇక్కడ ఎన్నికలు జరుగుతాయి. ఎస్టీ మహిళకు పంచాయతీ రిజర్వ్ అయిన నేపథ్యంలో.. గ్రామస్తులు సర్పంచ్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకోవాలనుకున్నారు. అయితే నలుగురు మహిళలు పోటీకి రావడంతో ముందస్తు పోలింగ్, కౌంటింగ్ నిర్వహించారు. గుగులోతు రజిత అనే మహిళకు అత్యధికంగా 103 ఓట్లు లభించాయి. దీంతో గ్రామస్తులంతా కలిసి ఆమెను ఏకగ్రీవంగా ఎన్నుకునేందుకు నిర్ణయించారు.

లక్సెట్టిపేట రేంజ్‌లో వేటగాళ్ల ఉచ్చుకు చిరుత బలి

- గుత్ప అటవీ ప్రాంతంలో మరో చిరుత మృతి.. గోళ్లు, దంతాలు మాయం


చిరుత కళేబరం

మంచిర్యాల అర్బన్/ మాక్లూర్, జనవరి 14: మంచిర్యాల జిల్లాలో వేటగాళ్ల ఉచ్చుకు చిరుత పులి బలైంది. లక్సెట్టిపేట ఫారెస్ట్ రేంజ్ పరిధిలోని ర్యాలీగడ్‌పూర్ అటవీప్రాంతంలో వేటగాళ్లు అమర్చిన ఉచ్చులో రెండు రోజుల క్రితం చిరుత పులి చిక్కుకుంది. ఉచ్చును విడిపించుకునే క్రమంలో.. వేరే కొమ్మకు ఆ ఉచ్చు బిగుసుకోవడంతో ఊపిరి ఆడక చిరుత మృతి చెందినట్లు అధికారులు గుర్తించారు. సోమవారం సాయంత్రం చిరుత కళేబరాన్ని చూసిన పశువుల కాపరులు అధికారులకు సమాచారం అందించారు. కాగా.. నిజామాబాద్ జిల్లా మాక్లూర్ మండలంలోని గుత్ప గ్రామ శివారు అటవీ ప్రాంతంలో ఓ చిరుతపులి మృతిచెందింది. చిరుత కళేబరం నుంచి గోళ్లు, దంతాలు మాయం కావడంతో ఫారెస్టు అధికారులు విచారణ జరిపి నలుగురు నిందితులను అదుపులోకి తీసుకున్నారు. వారి వద్ద ఏడు గోర్లు, నాలుగు దంతాలు స్వాధీనపరచుకున్నారు. కళేబరానికి అధికారులు అక్కడికక్కడే పోస్టుమార్టం నిర్వహించారు. నివేదిక ఆధారంగా నిందితులపై చర్యలు తీసుకుంటామని తెలిపారు.

కొత్త పయనం

తెలుగు సంస్కృతికి సంపూర్ణంగా అద్దం పట్టే పెద్ద పండుగ సంక్రాంతి. గ్రామాలు పాడిపంటలతో కళకళలాడే రోజులు కనుక, కొత్త పంటలు, వంటలతో పండుగ ఘనంగా ఉంటే, నగరాల్లో, పట్టణాల్లో సైతం ఈ గ్రామీణ శోభ ఎంతో కొంత ప్రతిఫలిస్తూంటుంది. సూర్యుడు మకరరాశిలోకి అడుగిడుతున్న సంక్రాంతి నాడు ఉత్తరాయణ పుణ్యకాలం ఆరంభమవుతుంది. ఆదిత్యుడి ఈ ఉత్తర దిశయాత్రను శాస్త్రాలు ఘనంగా పొగుడుతూ శుభకార్యాలకు సంకల్పించమంటున్నాయి. చలికాలం తగ్గి వేసవి కాలం వైపు పయనం ఆరంభం కావడం, రాత్రి తగ్గి పగటికాలం పెరగడం ఇంతకాలం చలికి వొణుకుతున్న జనానికి పెద్ద ఉపశమనం. గ్రామీణులకు పంట చేతికి రావడమే పండుగ కాబట్టి, దేశంలోని వివిధ ప్రాంతాల్లో వేర్వేరు పేర్లతో విభిన్న రీతుల్లో ఈ సంక్రాంతి తన కాంతులు వెదజల్లుతున్నది.

సంప్రదాయాన్నీ, సంబరాన్నీ సమపాళ్ళలో మేళవించుకున్న పండుగ ఇది. సర్వప్రాణిహితాన్నీ, పర్యావరణ ప్రేమనూ ఇది మనకు గుర్తుచేస్తుంది. ఆవు పేడతో కళ్ళాపి జల్లి, అల్పజీవులకు ఆహారంగా పనికి వచ్చే బియ్యం పిండితో ముంగిళ్ళలో తీర్చిదిద్దిన ముగ్గులు, రంగవల్లులు సౌభాగ్యలక్ష్మికి స్వాగతం పలుకుతాయి. పసుపు కుంకుమలతో, పుష్పాలతో కొలువుదీరిన గొబ్బెమ్మలు శోభాయమానంగా కనుల విందు చేస్తాయి. తన పాటలతో గ్రామసీమలను మేల్కొలిపే హరిదాసు అక్షయపాత్రలో గింజలు పంచుకోవడమంటే, దిగుబడులను పెంచుకోవడమేనని గ్రామీణుల విశ్వాసం. శాలువలు కప్పుకొని వచ్చిన గంగిరెద్దు ఆ గంగాధరుడి అవతారమనీ, విన్యాసాలు చూసి ఆనందించడమే కాక, ఆశీస్సులు అందుకోవడమూ ప్రధానమేనని నమ్ముతారు. వ్యవసాయ ప్రధానమైన దేశంలో గాదెలు నిండినప్పుడే గుండెలు పొంగుతాయి కనుక ఈ సంబరాల సంక్రాంతి నాడు సందడికి ఏ మాత్రం లోటుండదు. జీవితంలో ఒక ఆశావహ, ఆరోగ్యకరమైన మార్పుకు సంకేతం ఈ పండుగ. భోగిరోజున పాతవస్తువులను దగ్ధం చేసి చలికాచుకోవడం వెనుక, పాతకు స్వస్తిచెప్పి, కొత్తకు ఆహ్వానం పలకాలన్న హితవు ఉండివుండవచ్చు. కొన్ని వృత్తులకు కొత్త ఉపాధినిచ్చే లక్ష్యమూ కావచ్చు. భోగిమంటలతో, కొత్త కుండ పొంగలితో చలికి వీడ్కోలు చెప్పి చైతన్యాన్ని రాజేయడం ఆరంభమవుతుంది. పిల్లలపై దృష్టిదోష పరిహారార్థం రేగిపండ్లలో చిల్లరనాణేలు, చెరకు ముక్కలు, పూలరేకలు కలిపి భోగిపళ్ళు పోసి వారి ఆయురారోగ్యాలను రక్షించుకున్నాక, అందంగా అలంకరించిన బొమ్మల కొలువులు మర్నాటి సంక్రాంతికి మనలను మానసికంగా సిద్ధం చేస్తాయి. పంటతో నిండిన ఇల్లు అల్లుళ్ళతో, ఆప్తులతో కళకళలాడుతూ, అందరూ కలసి ఆత్మీయంగా పర్వదినాన్ని జరుపుకుని వేడుకల్లో మునిగితేలినప్పుడు బంధాలు మరింత బలోపేతమవుతాయి. ఆయా ప్రాంతాల ఆచారాలు, ఆర్థికస్థితిని బట్టి తయారైన బహురకాల పిండివంటలు నోరూరిస్తాయి. సంక్రాంతి మర్నాడు పశువుల పండుగ కనుమ నాడు రైతు తన తన సంతోషాన్ని పాడిపశువులతో సైతం పంచుకుంటాడు. ఏడాది పొడవునా రైతులకు విశేష సేవలు అందించిన పశువులకు పూజలతో ధన్యవాదాలు తెలియచెప్పి, వాటికి విశ్రాంతినివ్వడం ఈ వేడుక పరమార్థం. ఎడ్లకు కడుపునిండా తిండి పెట్టి, తమ బండి చక్రాలతో పాటు వాటి కొమ్ములకూ రంగులు వేసి మురిసిపోతారు. కనుమ మర్నాడు ముక్కనుమ పేరిట విందువినోదాల్లో మునిగితేలడం ఆనవాయితీ.

పుణ్యస్నానాలు, తర్పణాలు ఇత్యాది ఆధ్యాత్మిక కార్యక్రమాలేకాక, కోడిపందేలు, పశువుల ప్రదర్శనలు, పతంగుల పోటీలతో ఎంతో సంబరాన్నిచ్చే పండుగ ఇది. ప్రకృతిమీదా, మిగతా సమాజంమీదా ఆధారపడి జరుపుకున్నందున గతంలో ఈ పండుగ సంరంభం ఘనంగా ఉండేది. ఇప్పుడు ప్రకృతికీ, సమాజానికీ దూరమైపోతూ జరుపుకుంటున్న పండుగలు మనిషికి మధురమైన జ్ఞాపకాలు మాత్రం మిగల్చలేకపోతున్నాయి. పండుగకూ పర్యావరణానికీ మధ్య బంధం తెగిపోయింది. పర్యావరణ వ్యతిరేక రసాయినిక ముగ్గులు, ప్లాస్టిక్ పతంగులు వచ్చి చేరాయి. మిగతా సమాజంతో బంధం తెగి, కనీసం పిండి వంటలను పంచుకోవడానికి సైతం అహాలు అడ్డువస్తున్నాయి. వ్యవసాయ సంస్కృతీ సౌభాగ్యాలకు పట్టంగట్టే ఈ పండుగ నాటికి రైతుల ధాన్యాగారాలు నిండి, రైతు పొంగవలసింది పోయి వెలవెలబోతున్న స్థితి ఏర్పడింది. పంటలు పండక, పండినా గిట్టుబాటు ధరలేక రైతులు దిక్కుతోచని స్థితికి జారుకుంటున్నారు. గ్రాసం కరువై పశుసంపద నశిస్తుంటే, వృత్తులు దెబ్బతిని గ్రామీణ జీవనం దెబ్బతింటున్నది. దాశరథి అన్నట్టుగా 'నిరుపేదవాడు సంక్రాంతినాడు మహారాజు' అన్నరోజులు తిరిగి రావాలంటే రైతును రాజును చేసే విధానాలు అమలు జరగాలి.

జనవాక్యం

భావ విప్లవ కవి
త్రిపురనేని రామస్వామి



తెలుగుసాహిత్యంలో ప్రజాకవి వేమన తర్వాత సమాజంలో పాతుకపోయిన మూఢనమ్మకాలను చీల్చిచెండాడిన వ్యక్తి కవిరాజు త్రిపురనేని రామస్వామి. ముఖ్యంగా పురాణాలు, రామాయణ భారతాలు, భగవద్గీత ప్రభావం సమాజం పైవుంది. వాటి ప్రభావం నుండి బయటపడనిదే మూఢనమ్మకాలు పోవు అని భావించిన త్రిపురనేనివారు, ఆ పునాదులను బద్దలు కొట్టేందుకు మతగ్రంథాలైన రామాయణం, భారతం, గీతలపై గురిపెట్టారు. వాటిలోని నైతిక, ధార్మిక విరుద్ధాంశాలను ఎత్తిచూపిన మొదటివ్యక్తిగా త్రిపురనేనివారిని పేర్కొనవచ్చు.

కృష్ణజిల్లా అంగలకుదురులో 1887 జనవరి 15న ఒక రైతు కుటుంబములో ఆయన జన్మించాడు. శూద్రునికి సంస్కృతం నేర్పరాదన్న నియమాన్ని చిన్నప్పుడే ఎదుర్కొన్నాడు. చివరికి సంస్కృతం నేర్చుకొని బాల్యంలోనే చెళ్లపిళ్ల వెంకటశాస్త్రి గారితో కలసి శతావధానాలుచేశాడు. 1914లో డబ్లిన్ వెళ్ళి బారిస్టరు చేసాడు. 1922లో తెనాలిలో లాయరుగా చేరాడు. తెనాలి మునిసిపల్ ఛైర్మనుగా రెండుసార్లు ఎన్నిక కాబడ్డాడు.చాలా సమయ స్ఫూర్తిగా, చతురతతో మాట్లాడుతాడు. 1926 నుండి మూడుసారులు ఆంధ్ర యూనివర్సిటీకి సెనేట్ సభ్యునిగా ఎన్నికకాబడ్డాడు. 1929లో ఆంధ్ర మహాసభవారు, దేశోద్ధారక నాగేశ్వరరావు పంతులు ప్రతిపాదించగా, కడప కోటిరెడ్డి గారు అధ్యక్షతన త్రిపురేనిరామస్వామికి 'కవిరాజు' బిరుదు ప్రదానం చేసారు. 1942 ఏప్రిల్ 25 న గుడివాడలో కవిరాజుకి గజారోహణంతో పురవీధులలో వూరేగింపు జరిగింది. ఈయన వ్రాసిన గ్రంథాలలో 'సూతపురాణం'ను ప్రముఖంగా చెప్పుకోవచ్చు. దేవుళ్ళకే కూడులేదని సుతపురాణం రెండవపద్యంలో చాలాస్పష్టంగా పేర్కొన్నాడు.

'ఇళ్లిళ్లదిరిగెడు ఇల్లాలుకోసమై దైత్యారిపురురతరలుచుండ, పొట్టకూడునులేక కట్టుబట్టయులేక త్రిపురారి ముష్టికై తిరుగుచుండ, పెండ్లిపేరంటం పెద్దదిక్కులేక క్రీస్తు సిలువపై ట్రెళ్ళుచుండ ,క్రవ్వించి రేగు శత్రువులcగాంచి మహమ్మదిరుగురికి గుడారమెత్తుచుండ, వీరిపాల్పడి నెను మొరపెట్టుకొన్న, చెంతకుచేరి నాగోడు చెప్పుకున్న, ఆర్తురా! తీర్తురా! అడియాసగాక ఇట్టివారికి జోతలుపెట్టు తేల' అని చాలాచక్కగా దేవుళ్ళ దీనగాథను వివరించాడు. మంత్రాల రహితంగా వివాహాలను ప్రవేశపెట్టాడు.కురుక్షేత్రసంగ్రామం,ఖూనీ, కుప్పుస్వామిశతకం, భగవద్గీత మొదలైన కావ్యాలు, నాటకాలు రాసాడు. 1943 జనవరి 16న చనిపోయాడు.

■ నార్నె వెంకట సుబ్బయ్య

సైన్స్ వెలుగులో వారసత్వ సత్యాలు

భరతవాక్యం



■ భరత్ ఝున్‌ఝున్‌వాలా

నిరాధార విషయాలను నిశ్చితమైనవిగా చెప్పవచ్చునా? ఇటీవల జలంధర్ (పంజాబ్)లో జనవరి 3 నుంచి ఐదు రోజుల పాటు జరిగిన 106 వ ఇండియన్ సైన్స్ కాంగ్రెస్‌లో పురాతన భారతదేశం టెస్ట్ ట్యూబ్ బేబీలను సృష్టించిందని, లంకాధీశుడు రావణుడికి 24 రకాల విమానాలు ఉన్నాయని, ఇంకా గైడెడ్ మిస్సైల్స్ (ఎలక్ట్రానిక్ పరికరాలతో లక్ష్య నిర్దేశితమయ్యే ప్రక్షేపణాస్త్రాలు) ఉండేవని పలువురు శాస్త్రవేత్తలు 'పరిశోధనా పత్రాలు' నివేదించారు. ఈ ప్రతిపాదనలలోని సత్యాసత్యాలను అటుంచితే, మన ఉజ్వల గతాన్ని తెలుసుకోవడంపై శ్రద్ధాసక్తులు చూపడం నిజంగా సంతృప్తి కలిగిస్తోంది.ఇది, మనలో ఆత్మాభిమానం లేదా ఆత్మోన్నత్య భావనను మన మనసులలో పాదుకొల్పి, భవిష్యత్తులోకి సగర్వంగా, సాటిలేని విధంగా సాగేందుకు విశేషంగా తోడ్పడగలదు. అయితే మనం ఒక వాస్తవాన్ని గుర్తించాలి. మనకు రెండు రకాల పురాతన వారసత్వాలు ఉన్నాయి. ఒకటి– ఆధునిక శాస్త్ర విజ్ఞానం సమర్థిస్తున్న వారసత్వం; రెండోది– నవీన శాస్త్ర విజ్ఞానం బలపరచని, బలపరచలేని వారసత్వం. ఈ రెండు రకాల వారసత్వాల కు గుర్తింపు లభించడం మన ప్రతిష్ఠను పెంపొందింపచేస్తుంది. అయితే మన కీర్తి ప్రతిష్ఠలను సమున్నతం చేసుకొనేందుకు ఆ రెండు రకాల వారసత్వాలలో ఒక దానిని మాత్రమే ఎంచుకోవలసివున్నది.

క్రీస్తు పూర్వం 3500 సంవత్సరాలకు పూర్వం మానవాళి చరిత్రలో మూడు ప్రధాన నాగరికతలు విలసిల్లాయి. ఈజిప్ట్, ఇరాక్, భారత్‌లో ఆ మూడు నాగరికతలు ప్రాదుర్భవించి వర్థిల్లాయి. మొదటి రెండు నాగరికతలకు మూలాలు భారత్‌లో ఉన్నాయనేందుకు నిదర్శనాలు ఉన్నాయి. ఒక విశాల జలధికి ఆవల వున్న ఒక సుదూర ప్రాంతం నుంచి తాము ఈజిప్ట్‌కు వచ్చామని పురాతన ఈజిప్షియన్లు విశ్వసించేవారు, ఆ సుదూర ప్రాంతానికి నావలు, నౌకల్లో వెళ్ళవచ్చని, ఆ ప్రదేశంలోనే సూర్యుడు ఉదయిస్తాడని వారు భావించేవారు. అంటే మహా సముద్రాలకు ఆవల ఉన్న ఒక ప్రాచ్య భూమి నుంచి ఈజిప్షియన్లు , ఈజిప్ట్‌కు వెళ్ళారు. మరి సూర్యుడు ఉదయించేది 'మను నడయాడిన భూమి'లో అని ఈజిప్షియన్ పురాతన లిఖిత పత్రం ఒకటి వెల్లడించింది. మరి హిందూ సంప్రదాయంలో మను మొదటి మానవుడు కదా. దీన్ని బట్టి, ఈ ధరిత్రి పై సూర్యుడు తొలుత ఉదయించే ప్రాంతంలోని, మహా సముద్రాలకు ఆవల ఉన్న 'మను' భూమి నుంచి తాము ఈజిప్ట్‌కు వచ్చినట్టు పురాతన ఈజిప్షియన్లు అంగీకరించారని మనకు విశదమవుతుంది. మరి ఆ 'మను భూమి' మన భారతదేశం గాక మరోటిగాదనేది స్పష్టం.

ఇదే విధంగా, పురాతన ఇరాకీలు కూడా జీవం అనేది దిల్మన్ అనే దేశంలో పుట్టిందని విశ్వసించేవారని ఫ్రెంచ్ చరిత్రకారుడు పియెర్రే గ్రిమాల్ పేర్కొన్నారు. మరి ఈ దిల్మన్ దేశం సాక్షాత్తు భారతదేశమేనని పురాతన ఇరాక్ సంస్కృతీ నాగరికతల చరిత్రకారుడు శామ్యూల్ నోవా క్రామెర్ గుర్తించారు. గ్రిమాల్, క్రామెర్‌ల అధ్యయనాలను బట్టి పురాతన ఈజిప్షియన్, ఇరాకీ నాగరికతల మూలాలు భారత్‌లో ఉన్నట్టు సూచిస్తున్నాయి. ఇదేమీ అసంభవ విషయం కాదని ఒక చారిత్రక వాస్తవమే స్పష్టం చేసింది. పురాతన భారతదేశంలోని మొహంజోదారో, కాలీబంగన్ నగరాలు పురాతన ఈజిప్ట్, ఇరాక్‌ల లోని అతి పెద్ద నగరాల కంటే 10 రెట్లు పెద్దవి. పురాతన భారతీయ నగరాలను కాల్చిన ఇటుకలతో నిర్మించగా ప్రాచీన ఈజిప్షియన్ నగరాలు తడిమట్టి, మరింత స్పష్టంగా చెప్పాలంటే బురదదో తయారుచేసిన ఇటుకలతో నిర్మించడం జరిగింది.

క్రైస్తవ, ఇస్లాం మతాలకు చెందిన నలుగురు ప్రవక్తలు భారతదేశంలో నివశించారని చెప్పేందుకు బలమైన సాక్ష్యాధారాలు ఉన్నాయి. ఆదాం (సృష్టి పురుషుడు) ఏడెన్ ఉద్యానవనంలో నివశించడని క్రైస్తవ మత పవిత్ర గ్రంథం 'బైబిల్' పేర్కొంది. ఒక కొండ నుంచి ప్రారంభమైన నాలుగునదులు ఆ ఉద్యానవనం వద్ద ప్రవహిస్తుంటాయని ఆ పవిత్ర గ్రంథం తెలిపింది. రాజస్థాన్‌లోని పుష్కర్ నుంచి నాలుగు నదులు ప్రవహించడం మనకు తెలుసు. నోవా (హిబ్రూ జాతి మూల పురుషుడు) కాలంలో సంభవించిన జలప్రళయం 150రోజుల పాటు కొనసాగిందని బైబిల్ చెప్పింది. రాజస్థాన్‌లోని జలోర్ ప్రాంతం గుండ్రని లోతు గిన్నె ఆకారంలో ఉంటుంది. ఈ ప్రాంతంలో ఇప్పటికీ, వరదలు సంభవించినప్పుడు వరద నీటి ఉధృతి మూడు నెలల పాటు ఉండిపోవడం కద్దు. ఈజిప్ట్ నుంచి ఇజ్రాయెలీల నిష్క్రమణకు నాయకత్వం వహించిన మోజెస్ (యూదు మత ప్రవక్త) వారిని నీరులేని నది ద్వారానే సురక్షిత గమ్యానికి చేర్చాడని బైబిల్ పేర్కొంది. ఆ ఇజ్రాయెలీలను వెంటాడుతూ వెళ్ళిన ఫారో సైన్యంపై ఇసుక వర్షం కురిసిందని, ఆ ఉత్పాతంలో ఆ సైన్యం మరణించగా యూదులు సురక్షితంగా గమ్యానికి చేరారని ముస్లిం మత పవిత్ర గ్రంథం ఖురాన్ తెలిపింది. బెలుచిస్తాన్‌లోని అగ్నిపర్వతాలు బద్ధలయినప్పుడు సింధునది ప్రవాహానికి స్వల్పకాలం పాటు తీవ్ర ఆటంక మేర్పడింది. బద్ధలైన ఆ అగ్నిపర్వతాల నుంచి లావా (ఉష్ణద్రవం లేదా శిలాద్రవం) కాక బురద ఎగజిమ్మడం వల్లే సింధు ప్రవాహానికి ఆటంక మేర్పడింది. క్రైస్తవ, ముస్లిం మత పవిత్ర గ్రంథాలలోని పైన పేర్కొన్న అభివర్ణనలను ఈ చారిత్రక పరిణామంతో పోల్చడం యుక్తంగా ఉంటుంది. ఈ రుజువులు సూచిస్తున్నదేమిటి? యూదు, క్రైస్తవ, ముస్లిం మత ప్రవక్త భారతదేశంలో నివశించి వుండవచ్చని, మన దేశం నుంచే వారు ఇజ్రాయెల్‌కు వలస వెళ్ళి వుండచ్చనే కాదూ? సరే, జీసస్ క్రీస్తు కాలంలో ప్రపంచ సిరిసంపదలు ఎలా వుండేవి? సుప్రసిద్ధ అమెరికన్ పత్రిక 'అట్లాంటిక్' లో ప్రచురితమైన ఒక పరిశోధనా వ్యాసం ఇలా సూచించింది: 'ఆనాటి ప్రపంచ స్థూల దేశియోత్పత్తి (జీడీపీ)లో భారత్ వాటా 40 శాతం, చైనా వాటా 30 శాతం, ఈజిప్ట్, ఇరాక్‌ల వాటా 20 శాతం కాగా మిగతా ప్రపంచ దేశాల మొత్తం వాటా కేవలం 10 శాతం'. ఆ కాలంలో మనదేశం నుంచి వస్త్రాలు, బెల్లం, సుగంధ ద్రవ్యాలు, ఉక్కు మొదలైనవి యావత్ప్రపంచానికి ఎగుమతిఅయ్యేవి. భారతదేశం అంత సుసంపన్నంగా ఉండేదనేందుకు బలమైన రుజువులు ఉన్నాయి. వాటికి ప్రపంచ చరిత్రకారుల ఆమోదమూ ఉన్నది. అయితే క్రీస్తు తరువాత 1000 సంవత్సరాలకు భారతదేశ పతనం ఆరంభమయింది. మంగోలుల తుపాకీ మందు, బ్రిటిష్ వారి ఫిరంగి గుండ్ల ముందు మనం నిలబడలేక పోయాము. రాజకీయ బానిసత్వంతో పాటే మన సౌభాగ్య సంపదలు కూడా అడుగంటిపోవడం ప్రారంభమయింది. ఈ ఆర్థికపతనం అంతకంతకూ విషమించడంతో 1947లో స్వాతంత్ర్యం వచ్చే నాటికి ప్రపంచ జీడీపీలో మన వాటా 3 శాతానికి అడుగంటిపోయింది!



సంస్కృత భాష, గో రక్షణ, కుల ప్రాతిపదిక రిజర్వేషన్లకు అమిత ప్రాధాన్యమివ్వడం, వేద కాలంలో టెస్ట్ ట్యూబ్ బేబీల సృష్టి, పురాణ కాలంలో విమానాలు ఉన్నాయనే మిథ్యాఘనతలు చాటుకోవడంలో శక్తి సామర్థ్యాలను వ్యర్థం చేసుకోవడం ఎంతైనా శోచనీయం. మనం తక్షణమే ఇటువంటి స్వోత్కర్షలకు స్వస్తి చెప్పాల్సిన అవసరమున్నది. కచ్చితమైన శాస్త్రీయ నిదర్శనాల ఆధారంగా మన పూర్వీకుల ప్రతిభాపాటవాలను గౌరవించి, సమున్నతం చేసుకోవాలి.

ద్వితీయ ప్రపంచ యుద్ధ కాలంలో అమెరికాలో అణ్వాయుధాన్ని సృష్టించారు. దీంతో మానవాళి చరిత్రలో అణుయుగం ప్రారంభమయింది. అణు బాంబు అనంతరం జెట్ విమానాలు, కంప్యూటర్లు, ఇంటర్నెట్, జన్యుమార్పిడి మొదలైన అత్యాధునిక సాంకేతికతలను వైజ్ఞానికులు సృష్టించారు. గత ఐదు దశాబ్దాలలో చోటు చేసుకున్న ఈ అద్భుత పురోగతిలో మన దేశానికి చెప్పుకోదగ్గ స్థానం లేదని చెప్పక తప్పదు. 1000 సంవత్సరాల క్రితం వరకు మనం అన్ని విధాల అగ్రగాములుగా ఉన్నాం. సకల ఐశ్వర్యాలతో తులతూగాము. కారణాలు ఏమైనాగానీ ఆ తరువాత మనం తడబడ్డాం. మన ప్రగతి స్తంభించిపోయింది.

సరే, ఇప్పుడు మన పురాతన వైభవాలను గుర్తు చేసుకొంటున్నాం. మంచిదే. ఇది మన ఆత్మ గౌరవాన్ని పెంచుతుంది. అయితే మన ఈ పురాతన గొప్పదనంలో రెండు భాగాలు ఉన్నాయి. ఒకటి– టెస్ట్ ట్యూబ్ బేబీలు, విమానాలు, గైడెడ్ మిస్సైల్స్. మన మత గ్రంథాలలోని అంశాలకు నిర్దిష్ట భాష్యాలను బట్టి, ఈ గొప్ప సాంకేతికతలు వేల సంవత్సరాల క్రితమే మనకు ఉన్నాయని చెప్పుకుంటున్నాం. అయితే ఆ సాంకేతికతలు అంత పురాతనకాలంలో భారత్‌లోనే కాక ప్రపంచంలో మరెక్కడా లేవని ఆధునిక శాస్త్ర విజ్ఞానం స్పష్టం చేసింది. మరింత స్పష్టంగా చెప్పాలంటే వేద కాలంలోని మన 'వైజ్ఞానిక, సాంకేతిక పురోగతి'ని ఆధునిక శాస్త్ర విజ్ఞానం సమర్థించడం లేదు. ఉదాహరణ కు సంస్కృత పదం 'విమానం'ను తీసుకోండి. విమానం అంటే కదిలే వాహనం అని అర్థం. కదిలే వాహనం అంటే అది రథం కావచ్చు లేదా ఓడ లేదా విమానమూ కావచ్చు. అయితే క్రీస్తు పూర్వం 2000 సంవత్సరాల నాడు రావణుని కాలంలో విమానాలు ఉన్నట్టు ఎలాంటి పురావస్తు శాస్త్ర సాక్ష్యాధారాలు లేవు. కనుకనే జలంధర్ సైన్స్ కాంగ్రెస్‌లో పురాతన భారతీయ వైజ్ఞానిక సాంకేతికతల గురించి పలువురు 'శాస్త్రవేత్త'ల ప్రకటనలు ప్రపంచ వ్యాప్తంగా వైజ్ఞానికుల, సాంకేతికవేత్తల పరిహాసానికి గురయ్యాయి.

కాగా పురాతన ఈజిప్షియన్, ఇరాకీ నాగరికతల మూలాలు భారత్‌లో ఉన్నాయనేందుకు, 1000 సంవత్సరాల క్రితం భారత్ మహా సంపన్నదేశమనేందుకు రుజువులు ఉన్నాయి. కచ్చితమైన చారిత్రక నిదర్శనాల ప్రాతిపదికనే ఆ విషయాలను ధ్రువీకరించడమూ, అంతర్జాతీయ వైజ్ఞానిక సమాజం ఆమోదించడమూ జరిగింది. చెప్పవచ్చిందేమిటంటే మన ముందు రెండు మార్గాలు ఉన్నాయి. ఒకటి–పురాతన భారతదేశంలో టెస్ట్ ట్యూబ్ బేబీలు, విమానాలు, గైడెడ్ మిస్సైల్స్ ఉన్నాయని చెప్పుకోవడం. అయితే మన ఈ ఘనతలను అంతర్జాతీయ వైజ్ఞానిక ప్రపంచం పరిహసిస్తోంది. రెండు– పురాతన ఈజిప్షియన్, ఇరాకీ నాగరికతల మూలాలు భారత్‌లో ఉన్నాయని, ఒక సహస్రాబ్దం క్రితం వరకు మన పుణ్యభూమి పరిపూర్ణ సిరిసంపదలకు నెలవుగాను, సాంకేతికంగా అత్యంత అభివృద్ధిచెందిన దేశంగా ఉండేదని చెప్పుకోవడం. మన ఈ ప్రాచీన అభ్యున్నతికి ప్రపంచ శాస్త్రవేత్తల నుంచి ప్రశంసలు లభిస్తున్నాయి. ఈ రెండు రకాల వారసత్వాలను గొప్పగా చాటుకోవడం వల్ల మన ఆత్మ గౌరవం ఇనుమడిస్తుంది. అయితే ఒక విచారకరమైన వాస్తవాన్ని మనం విస్మరించకూడదు. సంస్కృత భాష, గో రక్షణ, కుల ప్రాతిపదిక రిజర్వేషన్లకు అమిత ప్రాధాన్యమివ్వడం, వేద కాలంలో టెస్ట్ ట్యూబ్ బేబీల సృష్టి, పురాణ కాలంలో విమానాలు ఉన్నాయనే మిథ్యాఘనతలు చాటుకోవడంలో శక్తి సామర్థ్యాలను వ్యర్థం చేసుకోవడం ఎంతైనా శోచనీయం. మనం తక్షణమే ఇటువంటి స్వోత్కర్షలకు స్వస్తి చెప్పాల్సిన అవసరమున్నది. హేతుబద్ధమైన మార్గాన్ని అనుసరించాలి. కచ్చితమైన శాస్త్రీయ నిదర్శనాల ఆధారంగా మన పూర్వీకుల ప్రతిభాపాటవాలను గౌరవించి, సమున్నతం చేసుకోవాలి. చేతిలోఉన్న వజ్రపు కాంతులను విస్మరించి కిటికీ అద్దాల ధగధగలను మెచ్చుకోవడం సబబు కాదు కదా!

(వ్యాసకర్త ఆర్థికవేత్త, బెంగళూరు ఐఐఎం రిటైర్డ్ ప్రొఫెసర్)

మీ మౌనం న్యాయమేనా!



చదువులెన్నో చదివేటి విద్యార్థుల్లారా
సక్కనైన చదువుజెప్పె గురువులారా
శోధనల్లో మునిగితేలే శాస్త్రవేత్తలారా
రాతలెన్నో రాసేటి మేధావులారా

ప్రశ్నల పొత్తిల్లనుండే సైన్స్ పురుడు పోసుకొని
మానవాళి అభివృద్ధికి అడుగడుగున జాడలున్నా
ప్రశ్నించే హక్కునే కాలరాచే విషసంస్కృతి వచ్చినా
మీరు మౌనంగా ఉండడం న్యాయమా! ఇది మీకు తగునా!!

పురాణకాలంలోనే విమానాలున్నాయన్నా
వినాయకుడిది ప్లాస్టిక్ సర్జరీఅన్నా
ఆత్మనుండి పుట్టింది ఆటమ్ అని జెప్పినా
ఈథర్‌నుండి పుట్టింది ఈశ్వర్ అనిజెప్పినా
మీరు మౌనంగా ఉండడమే న్యాయమా! ఇది మీకు తగునా!!



నీ చుట్టూ ఉన్నోల్లను నీకు తెలియకుండనే
ఈర్ష్యా ద్వేషాలతో హతమార్చే ఆయుధమే
మతమని చెప్పక పోతివీ ఏనాడు
ఇది నీకు న్యాయమా! ఇది నీకు తగునా!


అవసరమే లేకున్నా
నీకు నువ్వే చేసుకొన్న బొమ్మే
దేవుడని నోరిప్పక పోతివీ ఏనాడు
ఇది నీకు న్యాయమా! ఇది నీకు తగునా!

నీలోన శాస్త్రీయ దృక్పథమే లేకుంటే
నీవెంత పెద్ద శాస్త్రవేత్తవైనా
నిత్య సత్యాలైనా ఐన్‌స్టీన్ న్యూటన్‌ల సూత్రాలు
తప్పుగానే అనిపిస్తాయ్ నీకు
శాస్త్ర పరిశోధనా చరిత్రలో
నీవెప్పటికైనా తిరోగమన వాదిగానే మిగిలిపోతావ్

– డా. మార్క శంకర్ నారాయణ

వ్యాసాలు, ఉత్తరాలు పంపవలసిన చిరునామా
ఎడిట్‌పేజీ, ఆంధ్రజ్యోతి, ప్లాట్–76, అశ్వినీ లే ఔట్, హుడా హైట్స్, రోడ్ నంబరు 70, జూబిలీ హిల్స్, హైదరాబాద్–500033.
మెయిల్: editpage@andhrajyothy.com

ముంగిట దృశ్య సంగీతం





బిందురేఖా సమన్వితాలైన ముగ్గులు అనేకానేక రూపాంతరాలు చెంది బహుముఖాలుగా విస్తరిస్తాయి. ముఖ్యంగా, వృత్త, త్రికోణ, చతుష్కోణ, పంచకోణ, షట్కోణ, అష్టకోణాలుగా రూపొందుతాయి.

తమిళనాడు, కర్ణాటక, ఆంధ్ర, కేరళ ప్రాంతాల్లోను, బెంగాల్, రాజస్థాన్‌లలోను ముగ్గులతో ఇంట్లోను, ముంగిళ్లలోను, ఇంటివెనుక దేవతార్చన చేసే స్థలాలలోనూ అలంకరించే సంప్రదాయం అనాదిగా వస్తున్నది. ఇది ఒక ప్రత్యేకత నార్జించుకొన్నకళ. దీని గురించి రాస్తే ఒక మహాగ్రంథమవుతుంది. ఈ ముగ్గులు రెండు విధాలుగా ఉన్నాయి. 1) సాంప్రదాయకాలు 2) ఆధునికాలు. రంగులతో అలంకరించేటప్పుడు రంగవల్లులంటారు.

ప్రయోజనం: ముగ్గులు అలంకారంతోబాటు, తాంత్రిక ప్రయోజనాన్ని కూడా సిద్ధింపజేస్తాయి. దృష్టిదోషాలు, భూతప్రేత పిచాచ, రాక్షస బాధల నుండి కాపాడటం కోసం ఇంటిని అలంకరించాలని ప్రాచీనుల విశ్వాసం. ముగ్గులు ఈ కింద ఉదాహరించిన కొన్ని ప్రయోజనాలను కలిగిస్తాయి అను విశ్వాసంతో ముగ్గులు వేయడం జరుగుతున్నది.

1) గృహాలంకారం 2) శుభప్రదం 3) అశుభాలు కలుగకుండా 4) లక్ష్మీప్రదం 5) పుణ్యం 6) సంపన్నతాప్రదర్శనం 7) వేడుక 8) ఆహ్వానం 9) అతిథి సత్కారం 10) మాంగల్యం 11) పండుగ పబ్బాలు 12) సంక్రాంతి 13) వివాహాలు 14) వ్రతాలు 15) చేతబడులు, ప్రయోగాలు 16) తాంత్రిక సాధనలు 17) యజ్ఞయాగాది క్రతువులు హోమాదులు మొదలైనవి. ముగ్గులు అశుభసమయంలో కూడా వేసే ఆచారముంది! హోమాదులు, యజ్ఞయాగాదిక్రతువుల్లో ప్రత్యేకమైన ముగ్గులు వేస్తారు. తాంత్రికులు ముగ్గులు తప్పనిసరిగా వేస్తారు. వీటిని యంత్రరూపాలుగా మలచి మంత్ర బీజాలతో సంపుటీకరించే ఆచారముంది. మరొకవిధంగా చెప్పాలంటే, యంత్రరూపాలను ముగ్గులుగా మలచటం కూడా విన్నాం! ముగ్గులు యంత్రాలుగానూ, యంత్రాలు ముగ్గులుగా మలచటం జరిగింది. యంత్ర మంత్ర, తంత్రాలలో రక్షణ, మారణ, మోహన, ఆకర్షణ, ఉచ్చాటన మొదలైన వాటిలో వీటిని, తాయెత్తులుగా, కవచాలుగా, మెడలోను, బాహువులకు కడతారు. ముగ్గులనబడెడునని కొన్ని బాహ్యంగా ప్రకటించేవి. యంత్ర రూపంలో వీటిని రహస్యంగా ఉంచుతారు. వీని రచనా పద్ధతులలోనూ, ద్రవ్యంలోనూ కూడా భేదాలున్నాయి. సామాన్యంగా వీటిని ఇంటి వెలుపల పిండితోను, ఇంట్లో సున్నం, సుద్దతోను చిత్రిస్తారు. తాంత్రిక ప్రయోజనాలలో పసుపు, కుంకుమ, బొగ్గు పొడి మొదలైన వర్ణసముదాయాన్ని కూడా వాడతారు. ముగ్గులు పెట్టడం స్త్రీలకు వెన్నతో పెట్టిన విద్య. వీటిని వేయడంలో చాకచక్యం, ముఖ్యంగా రూపధారణ – చాలా అవసరం. కొత్త ముగ్గులను సృష్టించడంలో యోచన, యోజన, లెక్కప్రకారంగా చేసే యుక్తి హద్దూ, వరుసక్రమం చాలా అవసరం. ఈ ముగ్గులు రెండు విధాలు . 1) బిందువు లేదా చుక్కలు 2) కర్రలు (గీతలు లేదా రేఖలు) ఈ రెంటి సమ్మేళనమే ముగ్గు రూపం దాలుస్తుంది. ముగ్గులు దృశ్యసంగీతం. ఇవి నవరసభరితాలు. వీటిని గురించి ఒక ఉద్గ్రంథం రాసినా సరిపోదు. యంత్రాలు ముగ్గుల ఉత్పత్తి క్రమానికి మూలం శ్రీ యంత్రమేనని దానిలోనుంచే సర్వసృష్టీ ఉత్పన్నమైందనీ విశ్వసించేవారున్నారు. బిందురేఖా సమన్వితాలైన ముగ్గులు అనేకానేక రూపాంతరాలు చెంది బహుముఖాలుగా విస్తరిస్తాయి. ముఖ్యంగా, వృత్త, త్రికోణ, చతుష్కోణ, పంచకోణ, షట్కోణ, అష్టకోణాలుగా రూపొందుతాయి. సప్తకోణ నవకోణపు ముగ్గులు ఎక్కడా కనిపించవు. బహుశా ఈ సంఖ్య కేవలం తాంత్రిక ప్రక్రియలోనే రహస్యంగా వాడతారేమో. ఈ ముగ్గులలోని బిందువుల, రేఖల మలుపుకు కోణాలకు, సంఖ్యకు, సంఖ్యా శాస్త్రంతోను, గ్రహాలతోను, రాసులతోను, వివిధ దేవతలతోను సంబంధం ఉంటుందని నా విశ్వాసం. వివిధ శక్తులకు వివిధ రూపాలు, సంఖ్యలు, సంబంధించి ఉంటాయి. త్రికోణం, శక్తిగాను, చతుష్కోణం దిక్కులుగాను, పంచకోణం, పంచభూతాలుగాను, షట్కోణం స్త్రీ, పురుష సంయోగంగాను గుర్తించాలి. చుట్టు గీసిన వక్రరేఖలు, వృత్తాలు, ఆకాశాన్ని ఆవరణను తెలుపుతాయి.

■ కొండపల్లి శేషగిరి రావు

(అముద్రిత రచన)

చైతన్య సంక్రాంతి

నింగినేలు ఉషయాద్రి శోభలు
రంగు రంగుల రంగవల్లుల
రాగరంజిత రమ్య విపంచిగ
సంకురాతిరి తరలివచ్చెను
సకల శుభావహమ్మై

మంచు ముత్యపు పిలుపునందిన
పౌష్యమాసపు పడతి వధువై
మహీతలపు ప్రణయవేదిక
ముగ్ధమోహన రాగసుధగా
సంకురాతిరి మరల వచ్చెను
సకల సుగుణాభిరామమ్మై

కృషికి ఫలితము చేతికందెను
రైతుబిడ్డకు ముదము హెచ్చెను
జియ్యరయ్యకూ చేవ వచ్చెను
తిరుప్పావై మధువు పంచగ
సంకురాతిరి శుభము పలికెను
సకల మానవోన్నతికై
కానీ–



గంగిరేడుల వినుతి హెచ్చిన
గంగిరెద్దుల గుణము పోవలె
హేతువాదపు విలువ తెలిసిన
కాంతిపథమే మనది కావలె

భోగిమంటలు నింగికెగసిన
భాగ్యమేమియు కూడిరాదు
ఆ అగ్ని జ్వాలల దహనమవవలె
అంతరంగపు కలుషమంతయు

అపుడె జాతికి తేజమొదవును
భాగ్యరాశులె పొంగిపొరలును
ప్రజల రాజమె వెలసినపుడదె
నిక్కమగు 'సంక్రాంతి' పర్వము!

– పింగళి పాండురంగరావు

విశ్వకల్యాణ
సంక్రాంతి లక్ష్మి

విశ్వశాంతి సువర్ణ సుప్రభాత కిరణాల్లో
భువిని సమతా పతంగాలు రివ్వున ఎగురగా
గుండె వాకిళ్ళ మమతల తోరణాలు వ్రేలగా
స్వర్ణ రథంలో వచ్చే సంక్రాంతి కల్యాణీ! స్వాగతం!!

తెలుగు గుమ్మాల ముంగిట ముత్యాల ముగ్గుల్లో
ముద్దుగాపూబంతుల గొబ్బెమ్మలను పేర్చి
'గొబ్బిలక్ష్మి'ని పూజించేకన్నెలను దీవించగా
వేగవచ్చే 'సర్వమంగళదాయని'కి సుస్వాగతం!!


గంగిరెద్దు కాలి మువ్వల శుభకర స్వరాలు
బుడబుక్కల వానిఢమరుకధ్వనులు
హరిదాసుభక్తి కీర్తనలుశుభాలందీయ
సాగివచ్చే'సౌభాగ్య లక్ష్మి' కిదే స్వాగతం!!

రైతన్నలకష్టం ఫలించిపంటసిరులనిచ్చి
పసిపాపల పై భోగిపళ్ళుశుభాలై కురియ
'సర్వేజనాఃసుఖినోభవంతు' అని ఆశీర్వదించ
తరలివచ్చే 'శ్రీ మహాలక్ష్మి'కి సుస్వాగతం!!

కుల మత భేదాలుభోగిమంటల్లో కాలగ
అవినీతి బకాసురులు అంతమందగ
యువజనాలలో చైతన్యకాంతులు విరియగ
వేగవచ్చే'సకల జనహితైషిణి'కి స్వాగతం!!

తెలుగు కలాలుపసిడికాంతుల తేజరిల్లు
ప్రతి గుండెలో అహింస, శాంతులు విరాజిల్ల
తెలుగు వెలుగుల స్వర్ణ కాంతి రథంలో
విచ్చేస్తున్న 'విశ్వకల్యాణ సంక్రాంతి లక్ష్మీ'! సుస్వాగతం!!

– కల్యాణశ్రీ





బేరాల్లేవ్.. అడిగినంత కట్టాల్సిందే!?

ప్రేక్షకుల హక్కుల మాటేంటి?.. ట్రాయ్ నిబంధనలను 'వాడేస్తున్నారు'.. 100 ఫ్రీ ఛానళ్ల లెక్క తెలిస్తే అవాక్కే!

(ఆంధ్రజ్యోతి, సిటీబ్యూరో
హైదరాబాద్ ప్రతినిధి)

అరటి పండు నుంచి ఆండ్రాయిడ్ ఫోన్ వరకూ ఏదైనా సరే.. బేరమాడతాం. అడిగే పద్ధతి, వ్యాపారి అవసరం.. వెరసి.. ఎంతో కొంత ధర తగ్గుతుంది! ఎక్కడైనా ఇదే పద్ధతి.. చివరకు కేబుల్ అబ్బాయి దగ్గరైనా ఇంతే! కానీ, చానళ్ల దగ్గర మాత్రం ఇలాంటి పప్పులు ఉడకవ్! తాము చెప్పినంత కట్టాల్సిందేనని కరాఖండిగా చెప్పేస్తాయి. అంత రేటా..? అంటే.. 'ఇష్టం ఉంటే చూడండి.. లేదంటే లేదు' అని మర్యాదగా చెబుతాయి! బేరమాడే అవకాశం లేకుండా.. భలేగా లెక్కలు చెబుతాయి. అదెలా అంటారా? మీకెంతో ప్రియమైన మా చానళ్లు చూడాలంటే నెలకు రూ.30 చెల్లిస్తే చాలు. అంటే రోజుకు రూపాయే! ఆ మాత్రం ఖర్చు పెట్టరా? అని తియ్యగా చెబుతుంటాయి. అలా.. అన్నింటికీ చెల్లిస్తే నెలకు కట్టాల్సిన మొత్తం భారీగా ఉంటుంది! ట్రాయ్ ఇచ్చిన అవకాశాన్ని చానళ్లు ఎంతగా వాడేస్తున్నాయో తెలిస్తే కళ్లు బైర్లు కమ్మాల్సిందే. ప్రేక్షకుల నుంచి డబ్బు వసూలు చేసేందుకు ట్రాయ్ గరిష్ఠంగా ఒక్కో చానల్‌కు రూ.19 వరకు (దీనికి 18% జీఎస్టీ అదనం) వసూలు చేయొచ్చన్న మాటను పే చానళ్లు దాదాపుగా పాటించాయి. తెలుగులో ఒకరిద్దరు మినహా మిగిలిన వారంతా తమకున్న చానళ్లలో ప్రధాన ఛానల్ ధరను రూ.19గా నిర్ధారించారు. అదే ట్రాయ్ రూ.5-10 వరకూ నిర్ధారించి ఉంటే అదే ఫైనల్ అయ్యేది. ఒక చానల్‌కు గరిష్ఠంగా రూ.19 వసూలు చేయొచ్చన్న దానికి ట్రాయ్ శాస్త్రీయ లెక్క ఏమిటంటే సమాధానం లేదు.

వంద.. ఉత్త మాటే..!

డిజిటలైజేషన్‌లో భాగంగా ట్రాయ్ ప్రేక్షకుడికి చాలా చేస్తుందన్నది ఉత్త మాటే. ఎందుకంటే.. ఈ లెక్కల లోతుల్లోకి వెళుతున్న కొద్దీ 'నేతి బీరలో నెయ్యి' చందంగానే ఉంది. రూ.130 చెల్లిస్తే 100 చానళ్లు ఉచితమన్న మాట చెవులకు ఇంపుగా వినిపిస్తుంటుంది. అదెంత నిజమన్నది రూల్ బుక్ తిరిగేసి.. వాస్తవ పరిస్థితిని మదింపు చేస్తే నోట మాట రాని పరిస్థితి. అందరూ గుర్తు పెట్టుకోవాల్సిన అంశం ఏమంటే రూ.130 చెల్లిస్తే వంద చానళ్లు ఉచితం ఎంతమాత్రం కాదు. ఆ మాటకొస్తే రూ.130 ప్లస్ 18 శాతం జీఎస్టీ కలిపితే రూ.24 అంటే రూ.154 కేవలం నెట్‌వర్క్ కెపాసిటీ ఫీజు మాత్రమే. అంటే.. చానల్స్‌ను మీ ఇంటి వరకూ తీసుకొచ్చేలా చేసినందుకు కడుతున్న మొత్తమే. ఇంతకాలం చూస్తున్న చానళ్లకు మీరు మొత్తంగా ఇస్తున్న రూ.150కు ఫిబ్రవరి 1 నుంచి మరో రూ.4 అదనంగా చెల్లిస్తున్నది కేవలం మీకు చానళ్లను ఇంటికి తీసుకొస్తున్నందుకే ఇస్తున్న విషయాన్ని మర్చిపోకూడదు. ఇక 100 చానళ్లు ఉచితం విషయానికొస్తే.. వాటిలో పే చానళ్లు ఉంటాయన్నది మర్చిపోకూడదు మరి!



కనీస బిల్లు ఎంతంటే?

తెలుగు ప్రేక్షకుడి సంగతే చూద్దాం. ఇప్పుడు పే చానళ్లుగా ఉన్న ప్రముఖ తెలుగు చానళ్లు నాలుగు బొకేల కింద 33 ఉన్నాయి. వీటి కోసం చెల్లించాల్సిన మొత్తం లెక్కను కాసేపు పక్కన పెడదాం. వంద ఉచితంలో 33 తీసేస్తే.. మిగిలిన చానళ్లు 67. వీటిలో తప్పనిసరిగా ప్రతి ఒక్కరూ తీసుకోవాల్సిన డీడీ చానళ్లు 26 ఉంటాయి. 67లో 27 తీసేస్తే.. 41. ఇప్పుడు తెలుగులో ఉచితంగా ఇచ్చే న్యూస్, ఆధ్యాత్మికతతో పాటు నాలుగైదు వినోద చానళ్లు ఉన్నాయి. అవన్నీ దాదాపు 45 వరకు ఉన్నాయి. అంటే.. 100 లెక్కలోకి తెలుగు చానళ్లు అన్నీ కూడా రాని పరిస్థితి. ట్రాయ్ నిబంధన ప్రకారం వందకు పైగా చానళ్లు తీసుకుంటే ప్రతి 25 చానళ్లకు రూ.20 లెక్కన (దీనికి 18 శాతం జీఎస్టీ అదనం) చెల్లించాలి. దీన్నిబట్టి '100 ఉచితం' అన్న దాంట్లో ఆంతర్యం అర్థమవుతుంది. ఇక బిల్లు లెక్కలోకి వెళితే.. తెలుగు చానళ్లను మాత్రమే తీసుకోవాలనుకునే వారి నెలసరి బిల్లే రూ.320 అవుతుంది. అంటే.. ఇప్పటివరకూ రూ.100-150తో చూసే వారు ఫిబ్రవరి 1 నుంచి కనీసం రూ.320 చెల్లించాలి.

ప్రభుత్వానికి ఆదాయం ఫుల్

రూపాయే కదా.. అని పెద్దగా పట్టించుకోం కానీ, దేశంలోని కోట్లాది మంది మీద రూపాయి భారం వేస్తే వచ్చే ఆదాయం ఎంత ఉంటుంది? ఈ వ్యవహారంలోనూ ఇదే పరిస్థితి. దేశంలో దాదాపు 18 కోట్ల కేబుల్ కనెక్షన్లు ఉన్నట్లు అంచనా. పెయిడ్ చానళ్ల ధరలు, ఇతరత్రా వాటి సంగతిని.. కేవలం టీవీలో చానళ్లు చూసేందుకు నెట్‌వర్క్ కెపాసిటీ ఫీజు కింద కట్టే రూ.130ని పక్కన పెట్టి.. దాని మీద విధించే 18 శాతం జీఎస్టీ లెక్కను మాత్రమే చూద్దాం. ఒక్కో కనెక్షన్ మీద రూ.24 ప్రభుత్వానికి చెల్లించాలి. చూసేందుకు చిన్నగా కనిపించినా.. 18 కోట్ల కనెక్షన్ల మీద జీఎస్టీ రూపంలో వచ్చే మొత్తాన్ని లెక్కిస్తే.. నెలకు అక్షరాలా రూ.430 కోట్లు. ఈ లెక్కన 18 కోట్ల కనెక్షన్లు తీసుకునే పెయిడ్ ఛానళ్లు.. వందకు మించితే చెల్లించే మొత్తం.. వగైరా.. వగైరా అన్నింటి మీద తప్పనిసరిగా విధించే జీఎస్టీ కలిపితే ప్రభుత్వానికి ప్రేక్షకుల నుంచి వచ్చే వార్షిక ఆదాయం రూ.20 వేల కోట్ల వరకూ ఉంటుందన్నది అంచనా. పేద.. ధనిక అన్న తేడా లేకుండా ప్రతిఒక్కరూ టీవీ చూస్తున్న వేళ.. జీఎస్టీ 18 శాతం ఎందుకు? 5 శాతం విధిస్తే సగటు జీవికి ఉపశమనం కలుగుతుంది కదా! పెయిడ్ చానళ్ల గరిష్ఠ మొత్తాన్ని రూ.19 నుంచి రూ.5కు తగ్గిస్తే బిల్లు మోత తగ్గే అవకాశం ఉంటుంది. ప్రజల నుంచి ఇంత లాభం పొందుతున్న ప్రభుత్వం.. ప్రజలకేం చేస్తున్నదంటే ఏమీ చేయడం లేదు. అమెరికాలో సెట్ టాప్ బాక్సుల్ని ప్రభుత్వమే ఉచితంగా అందిస్తుంది. మన దగ్గర మాత్రం రూ.1000-2000 వరకు ఖర్చు చేయాల్సిందే.

24 గంటల్లో మరమ్మతు.. లేదంటే..

సెట్ టాప్ బాక్సు సంబంధించి ఏదైనా ఫిర్యాదు ఇస్తే 24 గంటల్లో మరమ్మతు చేసివ్వాలి. ఒకవేళ రిపేర్ చేయకుంటే.. దాని బదులుగా మరో సెట్‌టాప్ బాక్సును తాత్కాలికంగా అమర్చాల్సి ఉంటుంది. సెట్‌టాప్ బాక్సును అన్ని సంస్థలు అమ్ముతాయి. కానీ, చట్టంలోని నిబంధన ప్రకారం అద్దెకు ఇవ్వొచ్చు. కానీ, అలాంటి అంశాలేవీ అమలు చేస్తున్నట్లు కనిపించదు. సెట్‌టాప్ బాక్సు కొనుగోలు చేసిన యజమానికి దాని మీద పూర్తి హక్కులు ఉంటాయి. కానీ, కొన్ని సెట్‌టాప్ బాక్సు కంపెనీలు మాత్రం అందుకు భిన్నంగా.. ఎవరైనా తమ నెట్‌వర్క్‌ను వాడుకోకుంటే తమ బాక్సుల్ని వెనక్కి ఇచ్చేయాలని డిమాండ్ చేస్తుంటారు. కేబుల్, డీటీహెచ్ ఆపరేటర్ ఎవరైనా సరే తమకు ఫిర్యాదు అందిన 8 గంటల్లోపు దాన్ని పరిష్కరించాలి. కస్టమర్ కేర్ సర్వీసును ఉదయం 8 నుంచి రాత్రి 10 గంటల వరకు అందించాలి.

ప్రేక్షకుల అనుమానాలు.. సమాధానాలు

సందేహం: ఫ్రీచానళ్లు చూడాలన్నా సెట్‌టాప్ బాక్సు కావాలా?
సమాధానం: కావాల్సిందే. మరో అవకాశం లేదు.
సందేహం: ఇంట్లో ఒకటి కంటే ఎక్కువ టీవీలు ఉంటే?
సమాధానం: ఇంట్లో ఎన్ని టీవీలు ఉంటే అన్ని సెట్‌టాప్ బాక్సుల్ని తీసుకోవాల్సిందే. కానీ, కేబుల్ ఆపరేటర్ అయితే మాత్రం కనెక్షన్ ఇచ్చి.. నెట్‌వర్క్ కెపాసిటీ ఫీజు కింద వసూలు చేసే రూ.130లో మినహాయింపు ఇచ్చే వీలుంది.
సందేహం: పే చానళ్లు చెబుతున్నట్లుగా బొకేలు తీసుకోవాలా? విడివిడిగా (అ లా కార్టే) తీసుకోవాలా?
సమాధానం: ఎలాగైనా తీసుకోవచ్చు. చానళ్లు ప్రకటించిన బొకేల్ని చూస్తే.. ఏ బొకేలో అయినా ముఖ్యమైన రెండు మూడు చానళ్ల విడి ధరలు బొకే ధర కంటే ఎక్కువగా ఉన్నాయి. అందువల్ల బొకే తీసుకోవడమే మేలు. కానీ, బొకేలోని ఒక్క చానల్‌నే తీసుకుంటామంటే మాత్రం విడిగా తీసుకోవచ్చు.
సందేహం: పంపిణీదారుడు డిస్కౌంట్ ఇవ్వొచ్చా?
సమాధానం: ఇవ్వొచ్చు. నాలుగు ప్రధాన తెలుగు బొకేల ధర ఇప్పుడు రూ.113 (పన్నులు అదనం). ఈ నాలుగింటికీ కలిపి ఎమ్మెస్వోకు రూ.22.60 డిస్కౌంట్‌గా లభిస్తుంది. తనకు లభించే మొత్తంలో కొంత తగ్గించుకొని చందాదారులకు రాయితీ ఇవ్వొచ్చు. అదే రీతిలో నాలుగు తెలుగు ప్రధాన చానళ్లను అ లా కార్టే ధరల్లో రూ.74 అవుతుంది. వీటిని ఒక బొకే రూపంలో కొంత డిస్కౌంట్‌కి ఇవ్వొచ్చు. అయితే.. ఉచిత చానళ్లను, పే చానళ్లను కలిపి ఒకే బొకేగా ఇవ్వకూడదు. ఎస్‌డీ, హెచ్‌డీ రూపాల్లో అందే ఒకే చానల్‌ను ఒక బొకేలో పెట్టకూడదు. చందాదారు ఎన్ని బొకేలైనా కోరుకోవచ్చు.
సందేహం: నెట్‌వర్క్ కెపాసిటీ ఫీజు కింద చెల్లించే రూ.130తో వచ్చే 100 చానళ్లలో ఉచిత చానళ్లను మాత్రమే ఎంచుకోవాలా?
సమాధానం: అలాంటిదేమీ లేదు. ఆ 100 చానళ్లలో ఉచిత చానళ్లు, పే చానళ్లు కలిసే ఉండవచ్చు. ఏ చానళ్లు ఎన్ని ఎంచుకోవాలనే స్వేచ్ఛ చందాదారుదే. అయితే పే చానళ్లకు అదనంగా చెల్లించాల్సి ఉంటుంది.

ఇలా ఎందుకు ఆలోచించరు?

మొబైల్ చార్జర్లకు యూనివర్సల్ పిన్‌లు ఉన్నట్లుగా.. సెట్‌టాప్ బాక్సులకు ఉండవు. దీంతో ఏదైనా కంపెనీ బాక్సుల్ని కొన్న తర్వాత.. వారి సేవలు నచ్చకుంటే మరో కంపెనీకి మారాలంటే మళ్లీ కొత్త బాక్సు కొనాలి. సెట్‌టాప్ బాక్సులు యూనివర్సల్‌గా ఉంటే ప్రజలపై భారం తగ్గే అవకాశం ఉంటుంది. ఇలాంటి విషయాల్లో ప్రభుత్వం దృష్టి సారించి నిబంధనల్ని రూపొందించాల్సిన అవసరం ఉందని కేబుల్ రంగం నిపుణులు సూచిస్తున్నారు.

వాతలకే ప్రచారం.. వరాలకు ఉండవే?

ప్రజల నుంచి ఆదాయం పొందే అంశాల మీద భారీగా ప్రచారం చేస్తున్న చానళ్లు.. ట్రాయ్ వారికిచ్చే వరాల గురించి మాత్రం ఎంతమాత్రం చెప్పవు. ఎందుకంటే.. వాటికి భారంగా మారుతుందన్న భయమే. సెట్‌టాప్ బాక్సుల్ని వాయిదాల పద్ధతిలో ఇవ్వొచ్చు. ఈ విషయాన్ని ఏ ఒక్కరూ చెప్పరు. బిల్లును ప్రీపెయిడ్, పోస్ట్ పెయిడ్ రూపంలో చెల్లించే వీలుంది. ట్రాయ్ అవకాశమిచ్చినా ప్రజలకు కేవలం ప్రీపెయిడ్ విధానాన్నే అనుసరిస్తున్నారు.

అసెంబ్లీలో భద్రతా ఏర్పాట్లపై
మండలి చైర్మన్ సమీక్ష

హైదరాబాద్, జనవరి 14 (ఆంధ్రజ్యోతి): అసెంబ్లీ సమావేశాలు ఈ నెల 17 నుంచి ప్రారంభమవనున్న నేపథ్యంలో భద్రతా ఏర్పాట్లపై శాసనమండలి చైర్మన్ స్వామిగౌడ్ వివిధ శాఖల ఉన్నతాధికారులతో సమీక్ష నిర్వహించారు. అసెంబ్లీలోని కమిటీహాలు-1లో సోమవారం జరిగిన ఈ సమీక్షా సమావేశంలో అసెంబ్లీ కార్యదర్శి నరసింహాచార్యులు, డీజీపీ మహేందర్‌రెడ్డి, ఎస్పీఎఫ్ అడిషనల్ డీజీ తేజ్‌దీప్‌కౌర్ మీనన్, హోంశాఖ ముఖ్య కార్యదర్శి రాజీవ్ త్రివేది, హైదరాబాద్, రాచకొండ సీపీలు, సెంట్రల్ జోన్ డీసీపీ, అసెంబ్లీ చీఫ్ మార్షల్ కరుణాకర్ ఇతర శాఖల ఉన్నతాధికారులు పాల్గొన్నారు. అసెంబ్లీ సమావేశాలు ప్రశాంతంగా జరిగేలా అన్ని రకాల జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులకు చైర్మన్ స్వామిగౌడ్ సూచించారు. అసెంబ్లీ సమావేశాల కవరేజీ విషయంలో మీడియా ప్రతినిధులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ఏర్పాట్లు చేశామని శాసనసభ కార్యదర్శి నరసింహాచార్యులు తెలిపారు. అసెంబ్లీ సమావేశాల నేపథ్యంలో మీడియాపై ఆంక్షలు విధించారన్న వార్తలను తోసిపుచ్చారు. హైదరాబాద్ సీపీ అంజన్‌కుమార్ మాట్లాడుతూ అసెంబ్లీ సమావేశాలు ప్రశాంతంగా నిర్వహించేందుకు అన్ని రకాల జాగ్రత్తలు తీసుకుంటున్నామని చెప్పారు. కాగా, మంగళవారం నుంచి మీడియా సిబ్బందికి అసెంబ్లీ పాసుల జారీ ప్రక్రియ మొదలు కానుంది. రెండు రకాల పాసులను జారీ చేశామని, వాటిని స్వయంగా వచ్చి తీసుకోవాలని మీడియా ప్రతినిధులకు అధికారులు సూచించారు.

● రేపు సంస్కృతాంధ్ర ద్విగుణిత అష్టావధానం

ఈ నెల16న గన్నవరం లలిత్ ఆదిత్య.. సంస్కృతాంధ్ర ద్విగుణిత అష్టావధానం నిర్వహించనున్నారు. రాష్ట్ర భాషా, సాంస్కృతిక శాఖ సౌజన్యంతో రవీంద్రభారతిలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించనున్నారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ సలహాదారు కేవీ రమణాచారి, సాంస్కృతిక శాఖ డైరెక్టర్ మామిడి హరికృష్ణ, సీపీఆర్వో జ్వాలా నర్సింహారావు, సంస్కృత శతావధాని డి. ప్రభాకరశర్మ తదితరులు పాల్గొంటారని అవధాన సమన్వయ కర్త దత్తాత్రేయ శర్మ, నిర్వాహకులు వెంకటరమణ శర్మ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు.

● పెట్రోల్, డీజిల్ ధరలకు రెక్కలు

పెట్రోల్, డీజిల్ ధరలు మళ్లీ పెరుగుతున్నాయి. కొత్త ఏడాది ప్రారంభమైన పక్షం రోజుల్లోనే ఆరు సార్లు ఇంధన ధరలు పెరిగాయి. అంతర్జాతీయ మార్కెట్లో ముడి చమురు ధరలు పెరగడంతో పెట్రోల్, డీజిల్ ధరలకు మళ్లీ రెక్కలొచ్చాయి. చమురు సంస్థలు సోమవారం పెట్రోల్‌పై 40 పైసలు, డీజిల్‌పై 53 పైసలు పెంచాయి. వరుసగా ఐదో రోజూ ఇంధన ధరలు పెరగడంతో ఢిల్లీలో లీటర్ పెట్రోల్ ధర రూ.70.13, డీజిల్ రూ.64.18కి చేరింది. హైదరాబాద్‌లో లీటర్ పెట్రోల్ ధర రూ.74.40, డీజిల్ రూ.69.77కి చేరింది. జనవరి 10 నుంచి ప్రతి రోజూ ఇంధన ధరలు పెరుగుతుండగా, తెలంగాణలో లీటర్ పెట్రోల్‌పై రూ.1.56, డీజిల్‌పై రూ. 2.20 చొప్పున పెరిగింది.

● 29 నుంచి బ్రిజేష్ ట్రైబ్యునల్ భేటీ!

బ్రిజేష్ కుమార్ నేతృత్వంలోని కృష్ణా ట్రైబ్యునల్ ఈ నెల 29 నుంచి 31 వరకు ప్రత్యేక సమావేశం నిర్వహించాలని నిర్ణయించింది. ఈ మేరకు తెలుగు రాష్ట్రాలకు సమాచారం అందించింది. అయితే, తమ న్యాయవాది అందుబాటులో లేనందున సమావేశాన్ని వాయిదా వేయాలని ఏపీ ప్రభుత్వం ట్రైబ్యునల్‌కు లేఖ రాసింది. వాస్తవానికి ఈ నెల 9 నుంచి 11 మధ్య సమావేశం జరగాల్సి ఉన్నా, సంక్రాంతి నేపథ్యంలో వాయిదా వేశారు. 29 నుంచి సమావేశం నిర్వహించాలని ట్రైబ్యునల్ నిర్ణయించినా.. మరో సారి వాయిదా పడే పరిస్థితి తలెత్తింది.

● 'జనరల్'లోనూ బీసీలను గెలిపించండి: జాజుల

పంచాయితీ ఎన్నికల్లో జనరల్ స్థానాల్లో పోటీ చేస్తున్న బీసీ అభ్యర్థులను గెలిపించాలని తెలంగాణ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్‌గౌడ్ విజ్ఞప్తి చేశారు. పార్టీలకు అతీతంగా బీసీ అభ్యర్థులకే ఓటు వేయాలని కోరుతూ ఓటర్లకు సోమవారం ఆయన బహిరంగ లేఖ రాశారు.

● ఎస్డీఎఫ్ ఖర్చు లెక్కలు చెప్పండి: నోడల్ ఏజెన్సీ

రాష్ట్ర ప్రభుత్వం ఓటాన్ అకౌంట్ బడ్జెట్ ప్రవేశపెట్టనున్న నేపథ్యంలో.. డిసెంబరు 2018 వరకూ ఉన్న ఎస్డీఎఫ్ లెక్కలను వెల్లడించాలని ఎస్డీఎఫ్ నోడల్ ఏజెన్సీ ప్రభుత్వ శాఖలకు స్పష్టం చేసింది. నోడల్ ఏజెన్సీగా వ్యవహరిస్తున్న ఎస్సీ డెవలప్‌మెంట్ శాఖ ఈ మేరకు ఆయా శాఖలకు లేఖలు రాసింది. 2018-19 బడ్జెట్‌లో కేటాయించిన నిధుల్లో, 2018 సెప్టెంబరు వరకు చేసిన ఖర్చు వివరాలను మాత్రమే వెల్లడించిన ప్రభుత్వ శాఖలు మిగతా వివరాలు ఇప్పటి వరకూ ఇవ్వలేదు. ఈ నేపథ్యంలోనే ఏజెన్సీ ప్రభుత్వశాఖలకు లేఖలు రాసిందని అధికారులు తెలిపారు.

నంది అవార్డు గ్రహీత
దర్శకుడు కట్టా రంగారావు మృతి



నేరేడుచర్ల, జనవరి 14: నమస్తే అన్న, ఇంద్రధనస్సు, ఆఖరి క్షణం, ఉద్యమం వంటి హిట్ చిత్రాలు అందించిన దర్శకుడు కట్టా రంగారావు (59) హైదరాబాద్‌లోని స్వగృహంలో ఆదివారం అర్ధరాత్రి కన్నుమూశారు. గత కొంతకాలంగా ఆయన కాలేయ సంబంధిత వ్యాధితో బాధపడుతున్నారు. ఆయన స్వస్థలం.. సూర్యాపేట జిల్లా నేరేడుచర్ల మండలం మేడారంలో సోమవారం సాయంత్రం అంత్యక్రియలు జరిగాయి. ఉద్యమం సినిమాకుగాను రంగారావు రాష్ట్ర ప్రభుత్వం నుంచి ఉత్తమ రచయితగా నంది అవార్డు అందుకున్నారు. దర్శక అసోసియేషన్ అధ్యక్షుడు ఎన్. శంకర్, దర్శకులు రాంప్రసాద్, ఎంఎస్, ప్రజా నాట్యమండలి రాష్ట్ర సభ్యుడు నాగసైదులు తదితరులు నివాళులర్పించారు.

కొన్ని రైళ్లలో ఫ్లెక్సీ ఫెయిర్ రద్దు

▸▸ తెలుగు రాష్ట్రాల పరిధిలో ఐదు రైళ్లకు వర్తింపు

హైదరాబాద్, జనవరి 14 (ఆంధ్రజ్యోతి): దక్షిణ మధ్య రైల్వే పరిధిలోని పలు ఎక్స్‌ప్రెస్ రైళ్లలో విడతల వారీగా ఫ్లెక్సీ ఫెయిర్ విధానాన్ని రద్దు చేయనున్నారు. 2016 సెప్టెంబరు 9న అమల్లోకి వచ్చిన ఈ విధానంలో ప్రయాణానికి 120 రోజుల ముందే టికెట్‌ను సాధారణ ధరపై బుక్ చేసుకునే వెసులుబాటు కల్పించారు. గత ఆర్థిక సంవత్సరంలో ఈ విధానం ద్వారా భారతీయ రైల్వేకు రూ. 540 కోట్ల మేర లాభం వచ్చినా.. దాదాపు 47 రైళ్లలో మాత్రం ఆక్యుపెన్సీ రేటు పడిపోతూ వచ్చింది. ఇందుకు కారణం.. 1.5 రెట్ల అధిక ధర చెల్లించి రైళ్లో ప్రయాణించడం కంటే.. ఆ మొత్తం ధర కంటే తక్కువ ఖర్చులో విమానాల్లో వెళ్లే అవకాశాలుండటమే. దీంతో.. విడతల వారీగా ఈ రైళ్లలో ఫ్లెక్సీఫెయిర్‌ను రద్దుచేయాలని భారతీయ రైల్వే నిర్ణయించింది. ఇందులో భాగంగానే.. దక్షిణ మధ్య రెల్వే పరిధిలోని సికింద్రాబాద్-పునె (శతాబ్ది ఎక్స్‌ప్రెస్), యశ్వంతపూర్-ఢిల్లీ(దురంతో), ఢిల్లీ-యశ్వంతపూర్(దురంతో), లోకమాన్యతిలక్-సికింద్రాబాద్(దురంతో), సికింద్రాబాద్-నిజాముద్దీన్(రాజధాని) ఎక్స్‌ప్రెస్‌లలో ఫిబ్రవరి, మార్చి, ఆగస్టు నెలల్లో విడతలవారీగా ఫ్లెక్సీఫెయిర్‌ను రద్దు చేస్తారు.

కామాటిపురా గ్యాంగ్‌రేప్ కేసు
నాలుగో నిందితుడిగా సాక్షి

మదీనా/హైదరాబాద్, జనవరి 14 (ఆంధ్రజ్యోతి): కామాటిపురాలో బాలికపై సామూహిక అత్యాచారం కేసు దర్యాప్తును పోలీసులు వేగవంతం చేశారు. ప్రధాన నిందితుడు రాజేశ్ మహేశ్వరితోపాటు మరో ఇద్దరు యువకులను డిసెంబరు 31న అరెస్టు చేసి, రిమాండ్‌కు తరలించగా.. ఈ కేసులో విజయ్‌కుమార్ అనే వ్యక్తిని సాక్షిగా పేర్కొన్నారు. అతడు కూడా తనపై లైంగిక దాడికి పాల్పడ్డాడని బాధితురాలు పోలీసులకు వాంగ్మూలం ఇవ్వడం, బాధితురాలి బంధువులు ఆదివారం పెద్దఎత్తున ఆందోళన చేపట్టడంతో.. పోలీసులు ఎఫ్ఐఆర్‌లో విజయ్‌కుమార్ పేరును నిందితుల జాబితాలో చేర్చారు. ఆదివారం రాత్రి అతణ్ని అదుపులోకి తీసుకున్నట్లు తెలిసింది. కాగా.. ఈ కేసు దర్యాప్తు బాధ్యతలను ఏసీపీ శ్రీదేవికి అప్పగిస్తూ హైదరాబాద్ నగర పోలీసు కమిషనర్ అంజనీకుమార్ ఆదేశాలు జారీ చేశారు.

'ధరణి' వచ్చేసింది!

కాకతీయ కళాతోరణం లోగోతో వెబ్‌సైట్.. సంక్రాంతి కానుకగా అందుబాటులోకి



▸▸ రెవెన్యూ, రిజిస్ట్రేషన్ శాఖల ద్వారా 14 రకాల సేవలు

హైదరాబాద్, జనవరి 14 (ఆంధ్రజ్యోతి): తెలంగాణ ప్రభుత్వం సమీకృత భూ రికార్డుల నిర్వహణ వ్యవస్థ (ధరణి)ను సంక్రాంతి కానుకగా అందుబాటులోకి తెచ్చింది. కాకతీయ కళాతోరణంతో.. రెండు చేతులతో భూములను కాపాడేలా లోగోతో కొత్త వెబ్‌సైట్‌ను ప్రజలకు అందుబాటులోకి తీసుకొచ్చింది. ధరణి ప్రాజెక్టు కింద 14 రకాల రెవెన్యూ, రిజిస్ట్రేషన్ సేవలను అందించనున్నట్లు వెబ్‌సైట్‌లో పెట్టారు. ఇందులో 4 సేవలు రెవెన్యూ శాఖకు చెందినవి కాగా.. 10 సేవలు రిజిస్ట్రేషన్ శాఖ అందించేవి ఉన్నాయి. 2017 సెప్టెంబరు నుంచి భూ రికార్డుల నవీకరణ చేపట్టిన యంత్రాంగం.. రికార్డులను అత్యాధునిక బ్లాక్ చెయిన్ టెక్నాలజీతో నిర్వహించడానికి వీలుగా ధరణి ప్రాజెక్టును ప్రతిపాదించిన విషయం తెలిసిందే. వాస్తవానికి ఏడాది క్రితమే ఈ పథకాన్ని ప్రభుత్వం ప్రకటించింది. కానీ, కార్యరూపం దాల్చలేదు. ఇటీవల అసెంబ్లీ ఎన్నికలు పూర్తి కావడంతో రెవెన్యూ యంత్రాంగమంతా ప్రస్తుతం ఈ ప్రాజెక్టుపై పూర్తిస్థాయిలో దృష్టి సారించింది. 3 రోజుల క్రితం వికారాబాద్ జిల్లాలోని పరిగి సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో 'ధరణి' ప్రాజెక్టును రెవెన్యూ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి, భూపరిపాలన ప్రధాన కమిషనర్ రాజేశ్వర్ తివారి అధికారికంగా ప్రారంభించారు. దాంతో భూ రికార్డులన్నీ ప్రజలకు అందుబాటులోకి తెస్తూ http//:dharani.telangana.gov.in పేరుతో వెబ్‌సైట్ అంతర్జాలంలో ప్రత్యక్షమయింది. కాగా రాష్ట్రంలో 71.94 లక్షల ఖాతాలు వివాదాల్లేనివిగా తేల్చగా.. అందులో 55.09 లక్షల ఖాతాలపై డిజిటల్ సంతకాలు చేసి ఈ వెబ్‌సైట్‌లో పెట్టారు. ఆ రికార్డులన్నీ ప్రజలు నేరుగా పరిశీలించే అవకాశం దక్కనుంది. ఇప్పటికే 21 మండలాల్లో తహసీల్దార్లే ధరణి సాఫ్ట్‌వేర్‌పై ప్రయోగాత్మకంగా భూముల రిజిస్ట్రేషన్ చేస్తుండగా.. 4 సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లో సబ్ రిజిస్ట్రార్లు ఇదే సాఫ్ట్‌వేర్ ఆధారంగా రిజిస్ట్రేషన్ చేస్తున్నారు. త్వరలో రాష్ట్రమంతటా ధరణి ప్రాజెక్టు అధికారికంగా ప్రారంభం కానుంది.

బ్యాంకు ఖాతాల సాఫ్ట్‌వేర్

దేశవ్యాప్తంగా బ్లాక్‌చెయిన్ టెక్నాలజీకి ఉన్న పేరు అంతా ఇంతా కాదు. బ్యాంకు ఖాతాలో మనకు రూ.2 లక్షల నగదు ఉంటే.. రూ.50 వేలు డ్రా చేయగానే ఆ మొత్తం క్షణాల్లో ఖాతాలో తగ్గి.. రూ.1.50 లక్షలుగా నిల్వ చూపిస్తుంది. ధరణి ప్రాజెక్టులోనూ సరిగ్గా అదే విధానాన్ని అమల్లోకి తెచ్చారు. రైతులు భూములు విక్రయించి, రిజిస్ట్రేషన్ జరగ్గానే.. సదరు రైతు ఖాతా నుంచి ఆ భూమి తగ్గిపోతుంది. ఈ క్రమంలో మ్యుటేషన్ కోసం నోటీసులు కూడా ఆన్‌లైన్‌లో అప్పటికప్పుడే జనరేట్ అవుతాయి. వారం రోజుల తరువాత.. భూమిని కొనుగోలు చేసిన రైతు ఖాతాలోకి ఆ భూమి చేరుతుంది. అత్యాధునిక పరిజ్ఞానంతో రూపొందించిన సాఫ్ట్‌వేర్‌తో రికార్డులన్నీ తాజాగా ఉంటాయి. ప్రతి లావాదేవీ కూడా పక్కాగా రికార్డవుతుంది.

ధరణి అందించే సేవలు

రెవెన్యూశాఖ ద్వారా అందే సేవలు

- మ్యుటేషన్/సక్సేషన్
- భూ మార్పిడి
- వ్యవసాయ ఆదాయ ధ్రువీకరణ పత్రం
- భూముల విలువ ధ్రువీకరణ పత్రం

రిజిస్ట్రేషన్ల శాఖ ద్వారా అందే సేవలు

- సర్టిఫైడ్ కాపీ(సీసీ)
- డ్యూటీ అండ్ ఫీజుల క్యాలిక్యులేటర్
- ఇంకంబ్రాన్స్ సర్టిఫికెట్ (ఈసీ)
- ఈసీ పరిశీలించే అవకాశం
- పేమెంట్ రిజిస్ట్రేషన్ సర్వీసెస్
- పబ్లిక్ డేటా ఎంట్రీ
- శ్లాట్ బుకింగ్ అండ్ శ్లాట్ రీషెడ్యూలింగ్
- ట్రాక్ అప్లికేషన్
- రశీదుల పరిశీలన
- భూముల విలువలు

ధరణి ప్రత్యేకతలు ఇవీ..

- బ్లాక్ చెయిన్ టెక్నాలజీతో వెబ్‌సైట్ నడుస్తుంది
- వివాదాల్లేని భూముల క్రయవిక్రయాలు జరగ్గానే ఆ వివరాల నవీకరణ పూర్తవుతుంది. కోర్ బ్యాంకింగ్ తరహాలో నిధులు డ్రా చేసుకోగానే ఖాతాలో నిల్వ తగ్గినట్లుగా.. పదెకరాలు ఉన్న రైతు 4 ఎకరాల భూమిని విక్రయిస్తే వెంటనే ఆయన ఖాతాలో ఆరు ఎకరాలు కనిపిస్తుంది.
- భూములు కొనాలన్నా, విక్రయించాలన్నా తహసీల్దార్ కార్యాలయానికి రైతులు ఆధార్ కార్డు, ఎలక్ట్రానిక్ టైటిల్ డీడ్ కమ్ పట్టాదార్ పాస్‌పుస్తకం, సేల్ డీడ్ డాక్యుమెంట్‌తో రావాలి. విక్రయదారు కూడా ఆధార్‌కార్డు తీసుకొని రావాలి. భూమి రిజిస్ట్రేషన్ జరగ్గానే ఆన్‌లైన్‌లోనే నోటీసు కూడా జనరేట్ అవుతుంది.
- నిర్దిష్ట కాలవ్యవధిలో ఆ భూమిపై అభ్యంతరాలు లేకుంటే వెనువెంటనే మ్యుటేషన్ చేస్తారు.
- అంతకుముందే స్టాంప్ డ్యూటీ, రిజిస్ట్రేషన్ ఫీజులను ఆన్‌లైన్‌లో చెల్లించాల్సి ఉంటుంది. ఆ రశీదులను తీసుకొని తహసీల్దార్ వద్దకు రాగానే వివరాలన్నీ సరిచూసుకొని తహసీల్దార్ భూముల రిజిస్ట్రేషన్ చేసేస్తారు. దీనికి తహసీల్దార్ బయోమెట్రిక్ (వేలిముద్ర) తప్పనిసరి. ఆ తర్వాత పట్టాదార్ పాస్‌పుస్తకం నేరుగా యాజమాని ఇంటికే కొరియర్‌లో చేరనుంది.
- నవీకరించిన రికార్డులు ప్రజలందరికీ అందుబాటులో ఉంటాయి. సమగ్ర వివరాలు మాత్రం వ్యవసాయశాఖతోపాటు బ్యాంకులు, స్థానిక సంస్థలు లాగిన్ ద్వారా చూసుకోవొచ్చు.
- ధరణి వెబ్‌సైట్‌లో సాదా బైనామాలు, అసైన్డ్ భూములు, వివాదాస్పద భూములతోపాటు అన్ని రకాల భూముల వివరాలు ఉంటాయి. రిజిస్ట్రేషన్ చేయడానికి వీల్లేని వివాదాస్పద భూముల వివరాల చిట్టా కూడా ఉంటుంది.

లోక్‌సభ తర్వాతే
విస్తరణ!

(మొదటి పేజీ తరువాయి)

సీఎంవో ముఖ్య కార్యదర్శి నర్సింగరావు, ముఖ్య సలహాదారు రాజీవ్ శర్మకు ప్రత్యేకంగా అప్పగించారు. వారు వెంటనే రంగంలోకి దిగి శాఖల ఏకీకరణ కసరత్తు మొదలు పెట్టారు. వ్యవసాయం, నీటిపారుదల, విద్య, వైద్యం.. ఇలా ప్రతి ప్రధాన శాఖను ఇకపై ఒక హెడ్‌గా పరిగణించనున్నారు. వాటి అనుబంధ విభాగాలను ప్రధాన శాఖ కిందికి తీసుకొస్తారు. అంటే, ఒకే పనిని వేర్వేరు శాఖల కింద, వేర్వేరుగా చేయడానికి ఈ కొత్త విధానంతో చరమగీతం పాడతారు.

రాష్ట్రస్థాయి కార్పొరేషన్లు, ఫెడరేషన్ల ఏకీకరణ

ప్రభుత్వ శాఖల తరహాలోనే ఒకే స్వభావం కలిగిన రాష్ట్రస్థాయి కార్పొరేషన్లు, ఫెడరేషన్లను కూడా ఒకే గొడుగు కిందికి తేవాలని సీఎం కేసీఆర్ ఉన్నతాధికారులను ఆదేశించారు. వ్యవసాయ శాఖకు అనుబంధంగా ఉండే ఆగ్రోస్, విత్తనాభివృద్ధి సంస్థ వంటివి ప్రస్తుతం వేర్వేరుగా పనిజేస్తున్నాయి. వీటిని ఒకే గొడుగు కిందికి తీసుకువచ్చే ప్రక్రియ కొనసాగుతోంది. దాంతో, నామినేటెడ్ పదవుల భర్తీలోనూ ఆలస్యం జరిగే అవకాశం కనిపిస్తోంది.

అయోమయంగా ఆర్థిక పరిస్థితి

ప్రస్తుతం రాష్ట్ర ఆర్థిక పరిస్థితి అయోమయంగా ఉందని ప్రభుత్వ ఉన్నతస్థాయి వర్గాలు భావిస్తున్నాయి. లోక్‌సభ ఎన్నికల నేపథ్యంలో, కేంద్రం ఈసారి ఓటాన్ అకౌంట్ బడ్జెట్ పెడుతుండటంతో, రాష్ట్రంలో కూడా ఓటాన్ అకౌంట్ బడ్జెట్ పెడతామని సీఎం కేసీఆర్ ఇప్పటికే ప్రకటించిన విషయం తెలిసిందే. అనేక పథకాలు కేంద్ర బడ్జెట్‌తో ముడిపడి ఉండటమే ఇందుకు కారణమని చెబుతున్నారు. కేంద్రంలోని ప్రస్తుత ఎన్డీయే ప్రభుత్వం తాము తిరిగి అధికారంలోకి వస్తే రైతు బంధు, రైతు బీమా అమలు చేస్తామని చెబుతోంది. కాళేశ్వరం ప్రాజెక్టుకు కేంద్రం జాతీయ హోదా ఇస్తే రూ.25 వేల కోట్లు కేటాయించే అవకాశం ఉంటుంది. ఆయుష్మాన్ భారత్ పథకానికి ఈసారి కేంద్రం ఎక్కువ నిధులు కేటాయిస్తే అందులో రాష్ట్ర ప్రభుత్వం భాగస్వామ్యం కావడానికి మొగ్గు చూపే వీలుంది. ఈ పరిస్థితుల్లో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల వాటాలపై స్పష్టత లేదని, అలాంటప్పుడు రాష్ట్ర ఆర్థిక ప్రణాళికను సిద్ధం చేసుకోవడం ఇప్పటికిప్పుడు సాధ్యపడదని కేసీఆర్ భావిస్తున్నట్టు తెలుస్తోంది. లోక్‌సభ ఎన్నికల తర్వాత కేంద్రంలో ఒకవేళ ప్రభుత్వం మారితే.. దాని విధానాలు, ప్రాధాన్యాలు, నిధుల కేటాయింపుల్లో మార్పులు ఖాయమని, అప్పుడు రాష్ట్ర ఆర్థిక ప్రణాళికలోనూ మార్పులు చేసుకోవడం అనివార్యమవుతుందనేది ముఖ్యమంత్రి ఆలోచనగా ఉన్నట్లు సమాచారం. ఇలాంటి అపరిపక్వ దశలో శాఖలకు మంత్రులను నియమించి, వారిని ఖాళీగా కూర్చోబెట్టడం ఎందుకని ఆయన భావిస్తున్నారని తెలుస్తోంది.

నెలలో రెండు కీలక నిర్ణయాలు

రెండో దఫా కొలువుదీరిన టీఆర్ఎస్ ప్రభుత్వం నెల రోజులు పూర్తి చేసుకుంది. ఈ నెల రోజుల్లో కేబినెట్ ఒకసారి సమావేశమైంది. రెండు కీలక నిర్ణయాలు తీసుకుంది. వాటిలో ఒకటి, పంచాయతీల రిజర్వేషన్. పంచాయతీల్లో రిజర్వేషన్లు మొత్తంమీద 50 శాతానికి మించకూడదనే నిర్ణయానికి సంబంధించిన ఫైలుకు సర్క్యులేషన్ పద్ధతిలో మంత్రివర్గం ఆమోదం తెలిపింది. కాగా, ఈనెల 7న తొలి మంత్రివర్గ సమావేశం జరిగింది. దీనిలోనే నామినేటెడ్ సభ్యుడిగా స్టీఫెన్సన్ నియామకానికి ఆమోదముద్ర వేశారు.

సీఎల్పీ నేతగా భట్టి?

శ్రీధర్‌బాబు, ఉత్తమ్‌ల పేర్లూ ప్రచారంలో



హైదరాబాద్, జనవరి 14 (ఆంధ్రజ్యోతి): రాష్ట్ర శాసనసభ సమావేశాలు ఈ నెల 17న ప్రారంభం కానున్న నేపథ్యంలో కాంగ్రెస్ పార్టీ తన టీమ్‌ను సిద్ధం చేస్తోంది. ఈ మేరకు బుధవారం అసెంబ్లీ కమిటీ హాల్‌లో కాంగ్రెస్ శాసనసభాపక్షం (సీఎల్పీ) సమావేశం కానుంది. దీనికి ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి కేసీ వేణుగోపాల్ పరిశీలకుడిగా రానున్నారు. ఇదే సమావేశంలో సీఎల్పీ నేత ఎంపిక జరగనుంది. సీఎల్పీ నేతగా టీపీసీసీ ప్రచార కమిటీ చైర్మన్ మల్లు భట్టి విక్రమార్క పేరే ప్రధానంగా వినిపిస్తోంది. అసెంబ్లీ డిప్యూటీ స్పీకర్‌గా పనిచేసిన అనుభవం ఆయనకు కలిసివస్తోంది. దీనికితోడు సామాజిక సమీకరణాలూ భట్టికే అనుకూలంగా ఉన్నట్లు చెబుతున్నారు. మరోవైపు శాసనసభా వ్యవహారాల మంత్రిగా పనిచేసిన అనుభవం రీత్యా దుద్దిళ్ల శ్రీధర్‌బాబు పేరు కూడా పార్టీ వర్గాల్లో వినిపిస్తోంది. అయితే ప్రస్తుతం టీపీసీసీ అధ్యక్షుడిగా ఉన్న ఉత్తమ్ కుమార్‌రెడ్డినే సీఎల్పీ నేతగానూ ఎంపిక చేసే అవకాశం ఉందన్న ప్రచారం పార్టీలోని మరికొన్ని వర్గాల్లో జరుగుతోంది. లోక్‌సభ ఎన్నికల తర్వాత టీపీసీసీకి కొత్త అధ్యక్షుడిని నియమించే అవకాశం ఉన్నట్లు ఆ వర్గాలు చెబుతున్నాయి. గతంలో వైఎస్ రాజశేఖర్‌రెడ్డి.. పీసీసీ అధ్యక్షుడిగా, సీఎల్పీ నేతగానూ 1999 నుంచి 2000 సంవత్సరం వరకు కొనసాగారని గుర్తు చేస్తున్నాయి. ఇదిలా ఉండగా.. మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి, ఎమ్మెల్యే జగ్గారెడ్డి కూడా సీఎల్పీ పదవిని ఆశిస్తున్న వారిలో ఉన్నట్లు చెబుతున్నారు.



'సిరి' ధాన్యాలకు బాసట!

పంటల పునరుజ్జీవానికి ఐఐఎంఆర్ కృషి.. చిరుధాన్యాల సాగుపై అవగాహన

- ఎకరానికి రూ.6వేల పెట్టుబడి సాయం
- పైలట్ ప్రాజెక్టుగా 36 మండలాలు ఎంపిక

(ఆంధ్రజ్యోతి న్యూస్‌నెట్‌వర్క్)



ఆధునిక జీవనశైలితో జబ్బులపాలవుతున్న ప్రజలు ఆలస్యంగా 'ఆరోగ్యమే మహాభాగ్యం' అన్న విషయాన్ని గుర్తించి.. 'చిరు ధాన్యమే లక్ష్మి' అంటూ వరి బువ్వను పక్కనపెట్టి చిరు ధాన్యాల వైపు మళ్లుతున్నారు. వరి, గోధుమ పంటలను ఎక్కువగా రసాయన ఎరువులు, పురుగు మందులు వాడి పండించడం.. వాటిని మిల్లుల్లో పాలిష్ చేయడంతో ఏ మాత్రం పోషక విలువలు లేని ఆహార ధాన్యాలుగా మారిపోతున్నాయి. ఆరోగ్య స్పృహ పెరిగిన ప్రజలు తాజాగా చిరు ధాన్యాల బాట పట్టారు. ఇంతవరకు బాగానే ఉన్నా.. చిరు ధాన్యాల పంటల సాగు దాదాపు అంతరించిపోయింది. 1996లో దేశంలో 3.66 కోట్ల హెక్టార్లలో చిరుధాన్యాల పంటలు సాగవగా.. 2016 నాటికి ఈ పంటల సాగు 1.45 కోట్ల హెక్టార్లకు పడిపోయింది. అదేసమయంలో వరి పంట 1.50 కోట్ల హెక్టార్లలో, గోధుమ 70 లక్షల హెక్టార్లలో పెరగడం విశేషం. తక్కువ పెట్టుబడి, తక్కువ పంట కాలం, వర్షాధార పంటలుగా సాగయ్యే చిరుధాన్యాలు మానవాళికి ప్రకృతి వరప్రసాదాలు. కానీ, ఇవన్నీ క్రమంగా అంతరించిపోతున్నాయి. చిరుధాన్యాలకు డిమాండ్ పెరగడంతో తాజాగా ధరలు ఆకాశాన్నంటుతున్నాయి. డిమాండ్‌కు తగిన సరఫరా ఉండడం లేదు. ఈ నేపథ్యంలో చిరుధాన్యాల పంటలకు పునరుజ్జీవం కల్పించాలని భారత తృణ ధాన్యాల పరిశోధన సంస్థ(ఐఐఎంఆర్) నిర్ణయించింది.

పైలట్ ప్రాజెక్టులో 'పాలమూరు'కు ప్రాతినిధ్యం

చిరుధాన్యాల పంటను అభివృద్ధి కోసం ఐఐఎంఆర్ విత్తనాలు, ఎరువులను సరఫరా చేయడంతో పాటు రూ.6 వేలు పెట్టుబడి సాయంగా అందిస్తోంది. కనుమరుగైపోతున్న జొన్న, సజ్జలు, రాగులు, కొర్రలు, అటవీ ప్రాంతాల్లో పండే వరిగలు, ఊదలు, సామలు వంటి పంటలను ఎక్కువగా పండించేలా రైతులను ప్రోత్సహించాలని నిర్ణయించింది. ఈ పంటల సాగుకు పైలట్ ప్రాజెక్టులో భాగంగా మహబూబ్‌నగర్, నాగర్‌కర్నూలుతో పాటు వికారాబాద్, ఆదిలాబాద్, రంగారెడ్డి, కుమ్రం భీం ఆసిఫాబాద్ జిల్లాల్లోని 36 మండలాలను ఎంపిక చేసింది. జోగులాంబ గద్వాలలో తెల్ల జొన్నలు 110 హెక్టార్లు, కొర్రలు 50 హెక్టార్లు, సజ్జలు 350 హెక్టార్లలో సాగు చేస్తున్నారు. నారాయణపేటలోని మల్‌దండి రకం తెల్ల జొన్నలకు తెలంగాణలో డిమాండ్ అధికం. ఈ ప్రాంతంలో ఎక్కువగా రాగి కూడా పండిస్తారు.

ప్రయోగాత్మకంగా 'అండుకొర్రలు'

చిరు ధాన్యాల్లో అండుకొర్రలు ప్రత్యేకమైనవి. జీర్ణక్రియను వేగవంతం చేయడంతోపాటు శరీరంలో కొవ్వు తగ్గించే అండుకొర్రలను ఆహారంగా తీసుకోవడానికి ప్రజలు ఆసక్తి చూపుతున్నారు. ఈ క్రమంలో అధిక దిగుబడినిచ్చే 10 రకాల అండుకొర్ర వంగడాలను విజయనగరం పరిశోధనా కేంద్రంలో ప్రయోగాత్మకంగా సాగు చేస్తున్నారు. ఇక్కడ రాగులు, కొర్రలు, అండుకొర్రలు, ఊదలు, సామలు, గంటెలు, జొన్నలు, వరిగెలపై అధ్యయనాలు జరుగుతున్నాయి. ముఖ్యంగా 10 రకాల అండుకొర్రలపై పరిశోధనలు చేస్తున్నారు. ఈ పంటను ఏప్రిల్ నుంచి ఆగస్టు వరకు వేసుకోవచ్చు. కంది, పొద్దుతిరుగుడు, మొక్కజొన్నల్లో అంతర పంటగానూ సాగు చేయొచ్చు. అండుకొర్రల్లో ప్రతి 100 గ్రాముల్లో మాంసకృత్తులు 14.63 గ్రాములు, పిండి పదార్థాలు 69.6గ్రా, కొవ్వు 5.18గ్రా, కాల్షియం 130 మిల్లీగ్రాములు, ఐరన్ 5.37మి.గ్రా, పీచుపదార్థం 2.58గ్రా, ఫాస్పరస్ 310 మి.గ్రా, పొటాషియం 570 మి.గ్రా, జింక్ 2.46గ్రా, ఖనిజాలు 1.8గ్రాములు ఉంటాయి. రక్తహీనతతో బాధపడేవారికివి ఉపయోగకరంగా ఉంటాయి. గ్లూకోజ్‌ని తగ్గించే అండుకొర్రలను ఆహారంగా తీసుకుంటే మధుమేహ రోగులకు షుగర్ స్థాయిలు పెరగకుండా ఉంటాయని నిపుణులు చెబుతున్నారు.

చిరుధాన్యాలతో మహర్దశ

చిరుధాన్యాల సాగును లాభసాటిగా తీర్చిదిద్దే లక్ష్యంతో ఇటీవల బాపట్లలో సదస్సు నిర్వహించారు. నాబార్డు సౌజన్యంతో నిర్వహించిన ఈ జాతీయ సదస్సులో చిరుధాన్యాలకు అదనపు విలువను చేర్చడం ద్వారా రైతులు అధిక ఆదాయం పొందడం ఎలా అనే విషయంపై చర్చించినట్లు శాస్త్రవేత్త బి.సుబ్బారాయుడు తెలిపారు. బాపట్లలో చిరుధాన్యాల ప్రాసెసింగ్ యూనిట్‌ను కూడా ప్రారంభించినట్లు చెప్పారు. వ్యవసాయ పరిశోధన సంస్థ ఆధ్వర్యంలో చిరుధాన్యాల సాగుపై రైతులకు శిక్షణ ఇస్తున్నామన్నారు. పండించిన పంటను నేరుగా విక్రయిస్తే రైతులకు సరైన ధర రాదని, ఉదాహరణకు జొన్నలకు కిలో రూ.20 వస్తాయని.. అదే ప్రాసెసింగ్ చేసి జొన్న పిండి, జొన్న ఉప్మారవ్వ, ఇడ్లీ రవ్వగా మార్చి విక్రయిస్తే కిలోకు రూ.80 వరకు వస్తాయని వివరించారు. ఈ దిశగా రైతులకు అవగాహన కల్పిస్తున్నట్లు చెప్పారు.



చిరు ధాన్యాలు పండించే మహిళా రైతును సన్మానిస్తున్న అకున్ సభర్వాల్

పౌష్టికాహారంలో చిరుధాన్యాలే కీలకం

- పంటల సాగుపై రాష్ట్రవ్యాప్తంగా అధ్యయనం: అకున్ సభర్వాల్
- జహీరాబాద్‌లో 'పాత పంటల జాతర' ప్రారంభం

హైదరాబాద్, జనవరి 14 (ఆంధ్రజ్యోతి): "చిరుధాన్యాల పంటలకు ప్రసిద్ధిగాంచిన పంజాబ్‌లోని మారుమూల గ్రామంలో పెరిగా. అక్కడ జవార్, బాజ్రా, కంగని, చీన అంటారు. వాటినే ఇక్కడ జొన్నలు, సజ్జలు, కొర్రలు, అరికెలు అంటాం. వాటిని అక్కడ ఇంకా కొనసాగిస్తున్నారు. పౌష్టికాహారంలో అత్యంత కీలకమైన చిరుధాన్యాలకు ఇప్పుడిప్పుడే డిమాండ్ ఏర్పడుతోంది. సంపూర్ణ ఆరోగ్యానికి ఇవి అత్యంత కీలకం" అని రాష్ట్ర పౌరసరఫరాల శాఖ కమిషనర్ అకున్ సభర్వాల్ చెప్పారు. చిరుధాన్యాలపై రైతులకు అవగాహన కల్పించేందుకు డెక్కన్ డెవలప్‌మెంట్ సొసైటీ (డీడీఎస్) ఆధ్వర్యంలో ఏటా నిర్వహించే పాత పంటల జాతర కార్యక్రమాన్ని సోమవారం జహీరాబాద్ మండలం అర్జున్‌నాయక్ తండాలో సభర్వాల్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాష్ట్రం ప్రగతిపథం వైపు వెళ్తున్న ప్రస్తుత తరుణంలో ఆహార భద్రత నుంచి పౌష్టికాహారం వైపు మళ్లాల్సిన అవసరం ఉందన్నారు. ఆహారభద్రత చట్టంతో దేశంలో ఆకలి సమస్య తీరినా.. పోషకాహారం సమస్య మాత్రం తీరలేదని చెప్పారు. నీటి సదుపాయం, ఎరువులు లేకున్నా చిరు ధాన్యాలను పండించవచ్చన్నారు. ఈ పంటలను ప్రోత్సహించాలన్న లక్ష్యంగా ప్రభుత్వం ఏ ప్రాంతంలో ఏ పంటలు పండుతాయనే అంశంపై రాష్ట్రవ్యాప్తంగా అధ్యయనం నిర్వహిస్తోందన్నారు. కాగా, చిరుధాన్యాల ఉత్పత్తి నానాటికి తగ్గుతుండడం ఆందోళనకర పరిణామమని డీడీఎస్ డైరెక్టర్ పీవీ సతీశ్ అన్నారు. దేశంలో ఈ పంటలను శతాబ్దాలుగా సాగు చేస్తున్నారని, ప్రజల ఆరోగ్యంలో ఇవి కీలకపాత్ర పోషించాయని చెప్పారు. జనాభా అవసరాలకు అనుగుణంగా ఉత్పత్తి పెరగాల్సింది పోయి గత ఐదేళ్లలో దాదాపు 20 శాతం తగ్గిందన్నారు. దేశంలో ఆహారభద్రత సంపూర్ణంగా అమలవ్వాలంటే చిరు ధాన్యాల పంటలను ప్రభుత్వం ప్రోత్సహించాల్సిన అవసరం ఉందని చెప్పారు.



మాయావతి ఆశీర్వాదం తీసుకుంటున్న తేజస్వీ యాదవ్

బిహార్ కూటమిలోకి ఎస్పీ-బీఎస్పీ!

- ఆర్జేడీ ప్రతిపాదన... హామీ ఇవ్వని మాయా, అఖిలేశ్
- యూపీలో కయ్యం.. బిహార్‌లో నెయ్యంపై అంతర్మథనం

లఖ్‌నవూ, జనవరి 14: ఉత్తరప్రదేశ్‌లో కుదరనిది బిహార్‌లో సాకారమవుతుందా? యూపీలో ఎస్పీ-బీఎస్పీలు పొత్తు పెట్టుకుని కాంగ్రెస్‌ను దూరం పెట్టాయి. కానీ బిహార్‌లో ఈ రెండు పార్టీలూ కాంగ్రెస్‌తో కలిసి నడిచే అవకాశాలు కనిపిస్తున్నాయి. ఇందుకు రాష్ట్రీయ జనతాదళ్ చొరవ తీసుకుంది. బిహార్‌లో పెద్ద పార్టీ అయిన ఆర్జేడీ అగ్రనేత తేజస్వీ యాదవ్ సోమవారం ఎస్పీ అధినేత అఖిలేశ్ యాదవ్, బీఎస్పీ చీఫ్ మాయావతిలను కలిశారు. పొత్తు పెట్టుకున్నందుకు అభినందనలు చెప్పడానికి, మాయావతి పుట్టినరోజు సందర్భంగా ముందస్తు గ్రీటింగ్స్ అందజేయడానికి మాత్రమే వచ్చానని తేజస్వి బయటికి చెబుతున్నా.. ఈ భేటీల వెనుక రాజకీయ కోణం సుస్పష్టం. ఎస్పీ-బీఎస్పీ పొత్తు బిహార్‌కూ విస్తరించాలన్నది తేజస్వీ సూచన. ఇప్పటికే బిహార్‌లో కాంగ్రెస్-ఆర్జేడీ పొత్తులో ఉన్నాయి. ఎస్పీ, బీఎస్పీ, ఆర్ఎల్‌డీ కూడా చేరితే మహాకూటమి అవుతుందని, అది అన్ని పార్టీలకూ మంచిదని వారిరువురికీ తేజస్వి నచ్చచెప్పినట్లు సమాచారం. దీనిపై అఖిలేశ్, మాయావతిలిద్దరూ ఇంకా ఎలాంటి హామీ ఇవ్వలేదు. యూపీలో కాంగ్రెస్‌ను విమర్శిస్తూ, పక్కనే ఉన్న బిహార్‌లో అంటకాగడం కరెక్టేనా, ఇది రాజకీయంగా ప్రతికూల పరిణామాలకు దారి తీస్తుందేమోనన్న శంక వారిలో ఉన్నట్లు బీఎస్పీ వర్గాలు తెలిపాయి.

జేఈఈ మెయిన్ ఆన్సర్ కీ విడుదల

న్యూఢిల్లీ, జనవరి 14: జేఈఈ మెయిన్-2019 ఆన్సర్ కీ విడుదలైంది. అభ్యర్థులు అధికారిక వెబ్‌సైట్ jeemain.nic.in లో కీ ని పొందవచ్చు. ఫలితాల కోసం తమ రిజిస్ట్రేషన్ నంబరును ఎంటర్ చేయాల్సి ఉంటుంది. వెబ్‌సైట్‌లో ప్రశ్నాపత్రం, ఆన్సర్ కీ రెండింటినీ విడుదల చేశారు. 'కీ'పైన అభ్యర్థులకు ఏవైనా అభ్యంతరాలు ఉంటే జనవరి 18లోగా తెలియజేయాలి. ఓవరాల్ కటాఫ్ 80-85 మధ్య ఉండవచ్చని నిపుణులు భావిస్తున్నారు. తుది ఫలితాలు జనవరి 31న విడుదలవుతాయి.

తొలి విడత పంచాయతీల్లో 769 మంది సర్పంచులు ఏకగ్రీవం

- 10,654 మంది వార్డు సభ్యులు కూడా
- 9 సర్పంచ్, 192 వార్డు సభ్యుల పదవులకు ఒక్కటి కూడా దాఖలుకాని నామినేషన్లు

హైదరాబాద్, జనవరి 14 (ఆంధ్రజ్యోతి): రాష్ట్రంలో పెద్ద సంఖ్యలో గ్రామ పంచాయతీలు ఏకగ్రీవమవుతున్నాయి. మొదటి విడత ఎన్నికలకుగాను నోటిఫికేషన్ జారీ చేసిన గ్రామ పంచాయతీల్లో 769 సర్పంచ్ పదవులు, 10,654 వార్డు సభ్యుల పదవులు ఏకగ్రీవమయ్యాయి. రాష్ట్రంలోని మొత్తం గ్రామ పంచాయతీల్లో మొదటి విడతగా 4,479 పంచాయతీలకు, 39,822 వార్డు సభ్యుల పదవులకు జనవరి 7న నోటిఫికేషన్ జారీ చేసిన విషయం తెలిసిందే. కాగా ఆదివారం మధ్యాహ్నం 3 గంటలకు నామినేషన్ల ఉపసంహరణ అనంతరం ఒకే ఒక్క నామినేషన్ దాఖలైన పదవులన్నింటినీ ఏకగ్రీవమైనట్లుగా రాష్ట్ర ఎన్నికల సంఘం సోమవారం పేర్కొంది. ఇదిలా ఉండగా మొదటి విడతలో తొమ్మిది పంచాయతీల్లో సర్పంచ్ పదవులకు ఒక్క నామినేషన్ కూడా దాఖలు కాలేదని తెలిపింది. వీటిలో నాగర్ కర్నూలు జిల్లాలో ఐదు, మంచిర్యాల, భద్రాద్రి-కొత్తగూడెం జిల్లాల్లో రెండు చొప్పున ఉన్నాయి. వీటితో పాటు వివిధ జిల్లాల్లోని 192 వార్డులకు కూడా నామినేషన్లు దాఖలు కాలేదని ఎన్నికల సంఘం పేర్కొంది. కాగా ఏకగ్రీవం, నామినేషన్లు దాఖలు కానివి మినహా 3,701 సర్పంచ్ పదవులకు, 28,976 వార్డు సభ్యుల పదవులకు ఈ నెల 21న ఎన్నికలు నిర్వహించనున్నారు. సర్పంచి పదవుల కోసం 12,202 మంది అభ్యర్థులు, వార్డు సభ్యుల పదవుల కోసం 70,094 మంది పోటీ పడుతున్నారు. ఈ నెల 21న ఉదయం 7 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు పోలింగ్ నిర్వహిస్తారు. మధ్యాహ్నం 2 గంటల నుంచి లెక్కింపు ప్రారంభించి ఫలితాలను వెల్లడిస్తారు.

కొన్ని పోలింగ్ కేంద్రాల ప్రాంతాల మార్పు..

గ్రామ పంచాయతీ ఎన్నికల్లో ఇప్పటికే గుర్తించిన పోలింగ్ కేంద్రాల్లో స్వల్ప మార్పులు చేస్తున్నారు. పోలింగ్ కేంద్రాల మార్పులకు సంబంధించి జిల్లా ఎన్నికల అధికారులైన కలెక్టర్లు పంపిన ప్రతిపాదనలకు రాష్ట్ర ఎన్నికల సంఘం కార్యదర్శి అశోక్‌కుమార్ ఆమోదం తెలిపారు. ఇక సర్పంచ్ పదవులతోపాటు వార్డు సభ్యుల పదవులన్నీ ఏకగ్రీవమైన పంచాయతీల్లో ఆ విషయాన్ని అధికారికంగా ప్రకటించిన రోజే ఉప సర్పంచ్ ఎన్నిక నిర్వహించాల్సిందిగా రిటర్నింగ్ అధికారులను ఆదేశించారు. మరోవైపు రెండో విడత ఎన్నికలు జరగనున్న గ్రామ పంచాయతీల్లో 4,135 సర్పంచ్ పదవులు, వాటి పరిధిలోని 36,602 వార్డు సభ్యుల పదవులకు 11, 12, 13వ తేదీల్లో నామినేషన్లను స్వీకరించారు. కాగా సర్పంచ్ పదవుల కోసం 25,419 నామినేషన్లు, వార్డు సభ్యుల పదవులకు 91,458 నామినేషన్లు దాఖలయ్యాయి.



దిగంబర్ అఖాడాలో మంటలను ఆర్పుతున్న సిబ్బంది, (ఇన్‌సెట్‌లో) పేలిన సిలిండర్

ప్రయాగ్‌రాజ్ కుంభమేళాలో అగ్ని ప్రమాదం

- సిలిండర్ పేలి కాలి బూడిదైన టెంట్లు.. తప్పిన ప్రాణ నష్టం
- నేటి నుంచి ప్రారంభం కానున్న కుంభమేళా

ప్రయాగ్‌రాజ్, జనవరి 14: మరికొన్ని గంటల్లో కుంభమేళా ప్రారంభం అవుతుందనగా ఉత్తరప్రదేశ్‌లోని ప్రయాగ్‌రాజ్ వద్ద సెక్టార్16లో ఉన్న దిగంబర్ అఖాడాలో ఓ సిలిండర్ పేలి అగ్ని ప్రమాదం చోటుచేసుకుంది. సోమవారం మధ్యాహ్నం 12.45కి ఈ ఘటన జరగ్గా క్షణాల్లో అగ్ని ఎగిసిపడింది. అక్కడ ఏర్పాటు చేసిన టెంట్లు కాలి బూడిదయ్యాయి. రెండు వాహనాలు, పలు వస్తువులు ధ్వంసమయ్యాయి. వెంటనే అప్రమత్తమైన ఫైర్ సిబ్బంది.. మంటల్ని అదుపులోకి తెచ్చారు. ఘటనలో ఎలాంటి ప్రాణనష్టం జరగకపోవడంతో అంతా ఊపిరి పీల్చుకున్నారు. కాగా.. మంగళవారం నుంచి కుంభమేళా ప్రారంభం కానుంది.

14 ఏళ్లలోపు పిల్లలకు ఆర్ఎఫ్ ట్యాగ్స్

50 రోజుల పాటు జరిగే కుంభమేళాలో దాదాపు 12 కోట్ల మంది యాత్రికులు పాల్గొంటారు. అంత మందిలో పిల్లలు తప్పిపోతే వెతకడం కష్టమే. అందుకే, యూపీ పోలీసులు.. మేళాకు వచ్చే 14 ఏళ్లలోపు వాళ్లందరికీ రేడియో ఫ్రీక్వెన్సీ ఐడెంటిఫికేషన్(ఆర్ఎఫ్) ట్యాగ్‌లను అందజేస్తున్నారు.

శబరిమలలో మకరజ్యోతి దర్శనం



శబరిమల, జనవరి 14: శబరిమలలో మకర జ్యోతి దర్శనంతో అయ్యప్ప భక్తులు పులకించారు. భక్తి భావం ఉప్పొంగింది.. 18 లక్షల మంది భక్తుల అయ్యప్ప నామస్మరణతో శబరిగిరి మార్మోగింది. పవిత్ర పంపానది, అయ్యప్పస్వామి కొలువుతీరిన సన్నిధానం పరిసరాలు భక్తజనంతో కిటకిటలాడాయి.

అది కృత్రిమ జ్యోతే : ఆలయ బోర్డు

పొన్నాంబలమేడుపై దర్శనమిచ్చే మకరజ్యోతి కృత్రిమమైందా? అనే ప్రశ్నకు జవాబు 2011లోనే దొరికింది! ఆ ఏడాది మకరజ్యోతి సందర్భంగా పులిమేడు వద్ద జరిగిన తోపులాటలో 102 మంది మృతిచెందారు. ఈ నేపథ్యంలో మకరజ్యోతిపై వాస్తవాలు బహిర్గతపర్చాలని ట్రావన్‌కోర్ దేవస్వం బోర్డు(టీడీబీ)ను కేరళ హైకోర్టు ఆదేశించింది. దీనిపై అప్పటి టీడీబీ అధ్యక్షుడు ఎం.రాజగోపాలన్ నాయర్ వివరణ ఇస్తూ.. 'అది కృత్రిమంగా వెలిగించే జ్యోతే.. ఈవిషయం భక్తులకూ బాగా తెలుసు' అని వెల్లడించారు. పొన్నాంబలమేడుపై నాలుగైదు కిలోల కర్పూరం బిళ్లలను కాల్చడం ద్వారా ఏర్పడే వెలుగులనే భక్తులు మకరజ్యోతిగా భావిస్తారని పేర్కొన్నారు.

కమలం కర్నాటకం

(మొదటి పేజీ తరువాయి)

సంక్రాంతి తర్వాత కర్ణాటకలో కొత్త ప్రభుత్వం అధికారంలోకి రావడం దాదాపు ఖాయమని స్పష్టం చేస్తున్నారు. 'జేడీఎస్-కాంగ్రెస్ కలిసి లోక్‌సభ ఎన్నికల్లో బరిలోకి దిగితే బీజేపీకి కష్టాలు తప్పవని హైకమాండ్ అభిప్రాయ పడుతోంది. కర్ణాటక నుంచి అధిక సంఖ్యలో సీట్లు గెలవడం పార్టీకి కీలకం. అధికారంలో ఉంటేనే అది సాధ్యపడుతుంది. సంకీర్ణ కూటమి అధికారం కోల్పోతే జేడీఎస్ ఒంటరిగా పోటీ చేయడమో, ఉనికి కోసం ఎన్డీయేలో చేరడమో జరుగుతుంది. దీం తో కాంగ్రెస్ నైతిక స్థైర్యం దెబ్బతింటుంది. అందువల్లే మా నేతలు గతంలోనూ ఇలాంటి ప్రయత్నం ఒకటి చేశారు' అని బీజేపీ ఎమ్మెల్యే ఒకరు వివరించారు. కాగా, ముగ్గురు కాంగ్రెస్ ఎమ్మెల్యేలను బీజేపీ ముంబై తరలించిందని కర్ణాటక మంత్రి శివకుమార్ ఆదివారం ఆరోపించారు. సంకీర్ణ ప్రభుత్వం ఏర్పాటు చేసిన నాటినుంచి ఇప్పటి వరకూ ఇలాంటి అరడజను ప్రయత్నాలను విఫలం చేసినట్లు కాంగ్రెస్ వర్గాలు పేర్కొన్నాయి. కేబినెట్ నుంచి ఉద్వాసనకు గురైన కాంగ్రెస్ ఎమ్మెల్యే రమేశ్ జార్కిహోళిని ఉపయోగించుకొని మద్దతు సమీకరణకు బీజేపీ ప్రయత్నిస్తోందని ఆరోపిస్తున్నాయి. 10మంది ఎమ్మెల్యేలను తనవైపు తిప్పుకోవడానికి ప్రయత్నాలు చేస్తున్న రమేశ్... ఇప్పటికి ఇద్దరిని మాత్రం తిప్పుకున్నట్లు పేర్కొన్నాయి. పార్టీ ఫిరాయించినందుకు ఒక్కో ఎమ్మెల్యేకు బీజేపీ రూ.30కోట్లు ఆఫర్ చేస్తోందంటూ గతవారం మాజీ సీఎం సిద్దరామయ్య తీవ్ర ఆరోపణలు చేశారు. ఢిల్లీలో అధికారంలో ఉన్న ఏ పార్టీకైనా కర్ణాటక పాడి ఆవు లాంటిదని, లోక్‌సభ ఎన్నికలకు ముందే సంకీర్ణ ప్రభుత్వాన్ని పడగొట్టాలని 'ఆపరేషన్ కమలం' పేరుతో బీజేపీ తీవ్రంగా ప్రయత్నిస్తోందని కాంగ్రెస్ సీనియర్ నేత ఒకరు ఆరోపించారు. ఇదిలా ఉండగా, బీజేపీ ప్రయత్నాలను మరోసారి వమ్ము చేస్తామని కర్ణాటక సీఎం కుమారస్వామి, దేవెగౌడ ధీమా వ్యక్తం చేశారు. కర్ణాటక అసెంబ్లీలో ప్రస్తుతం కాంగ్రెస్‌కు 80మంది (స్పీకర్‌తో కలిపి), జేడీఎస్‌కు 37మంది, బీఎస్పీకి ఒకరు, స్వతంత్ర ఎమ్మెల్యేలు ఇద్దరున్నారు. ఇక బీజేపీకి 104మంది ఎమ్మెల్యేల బలం ఉంది. కనీసం 14మంది సంకీర్ణ కూటమి ఎమ్మెల్యేలు రాజీనామా చేస్తే బీజేపీ అధికారాన్ని చేజిక్కించుకొనే అవకాశం ఉంది. కాగా, సోమవారం ఉదయం బెంగళూరులో కాంగ్రెస్ మంత్రులు అత్యవసర భేటీ జరిపారు. ఉప ముఖ్యమంత్రి పరమేశ్వర్ పిలుపు మేరకు అందుబాటులో ఉన్న మంత్రులతో పాటు సీనియర్ నేతలు ఈ సమావేశానికి హాజరయ్యారు. 'ఆపరేషన్ కమలం'లో భాగంగా సాగుతున్న ఎత్తుగడలను చిత్తు చేసే విషయమై చర్చించారు. అనంతరం డీసీఎం మీడియాతో మాట్లాడుతూ కొందరు కాంగ్రెస్ అసంతృప్త ఎమ్మెల్యేలు ఫోన్లకు అందుబాటులో లేనంత మాత్రాన భయపడాల్సిన అవసరం లేదన్నారు. అయితే కాంగ్రెస్‌కు చెందిన చించోళి ఎమ్మెల్యే ఉమేశ్‌జాదవ్, శివరాం హెబ్బార ఫోన్‌కు అందుబాటులోకి లేకుండా పోయారు. మరో పదిమంది కాంగ్రెస్ అసంతృప్త ఎమ్మెల్యేలు కూడా ముంబైలో మకాం వేశారు. కాగా బీజేపీకి చెందిన 88మంది ఎమ్మెల్యేలను హరియాణాలోని ఐటీసీ గ్రాండ్ భారత్ హోటల్‌కు తరలించారు. మిగిలినవారు ముఖ్యనాయకులతో పాటు ఉన్నట్టు తెలుస్తోంది. మరోవైపు, బీజేపీకి కౌంటర్ ఇచ్చేందుకు కాంగ్రెస్ సిద్ధమైంది. మాజీమంత్రి వి.సోమణ్ణతో పాటు పలువురిని కాంగ్రెస్ గూటికి చేర్చుకునేందుకు కసరత్తు చేసింది. అయితే ఆయన ససేమిరా అన్నట్టు తెలుస్తోంది. కర్ణాటక అంటే మోదీకి భయమని సీఎం కుమారస్వామి పేర్కొన్నారు. కర్ణాటక సీఎం కాంగ్రెస్ క్లర్క్ అని ఆయనే ఉద్దేశంతో అన్నారో తెలియదన్నారు.

అన్నీ పుకార్లే: యడ్యూరప్ప

ప్రభుత్వాన్ని కూల్చడానికి బీజేపీ ప్రయత్నిస్తోందన్న వార్తల్లో నిజం లేదని బీజేపీ సీనియర్ నేత యడ్యూరప్ప పేర్కొన్నారు. ఇక బీజేపీ ఎమ్మెల్యేలను కట్టడి చేసేందుకు ఆ పార్టీ అగ్రనేతలు కసరత్తు ముమ్మరం చేశారు. ఐదు రోజులుగా ఢిల్లీలో ఉన్న 100 మంది ఎమ్మెల్యేలను హరియాణాలో ఓ రిసార్టుకు తరలించారు. ఢిల్లీలో ఉదయం 11 గంటలకు జరగాల్సిన పార్టీ సమావేశం అమిత్‌షా రాకపోవడంతో మరోసారి మధ్యాహ్నానికి వాయిదా పడింది.

ప్రభుత్వానికి ముప్పు లేదు: సీఎం కుమారస్వామి

సంకీర్ణ ప్రభుత్వానికి బీజేపీతో వచ్చిన ముప్పేమీ లేదని సీఎం కుమారస్వామి అన్నారు. 'ఆపరేషన్ కమలం' ఎక్కడనుంచి సాగిస్తున్నారో, ఎమ్మెల్యేలను ఎలా ప్రలోభ పెడుతున్నారో, సంకీర్ణ పార్టీలకు చెందిన ఎవరెవరితో వారు సంప్రదిస్తున్నారో గుర్తించామని చెప్పారు. సోమవారం మైసూరులో సీఎం మాట్లాడుతూ ముగ్గురు కాంగ్రెస్ ఎమ్మెల్యేలు ముంబైలోని ఓ హోటల్‌లో బీజేపీ నేతలతో క్యాంప్ నిర్వహిస్తున్నారని మంత్రి డీకే శివకుమార్ ఆరోపించడాన్ని ఆయన ఖండించారు. వారు ముగ్గురూ తనకు సమాచారం ఇచ్చే ముంబై వెళ్లారని, తనతో టచ్‌లోనే ఉన్నారని తెలిపారు.

మహాకూటమి ప్రభావం ఎలా ఉంది?

- కేంద్రం పనితీరు మెరుగుపడిందా?
- 'నమో' యాప్‌లో ప్రజలను కోరిన మోదీ



న్యూఢిల్లీ, జనవరి 14: 'బీజేపీకి వ్యతిరేకంగా ఏర్పడుతున్న మహాకూటమిపై క్షేత్రస్థాయిలో ఎలాంటి చర్చ జరుగుతోంది? కూటమి ప్రభావం ఉంటుందా? ఓటర్లు ఈసారి ఏయే అంశాలను పరిగణనలోకి తీసుకోబోతున్నారు? కేంద్ర ప్రభుత్వ పనితీరు మరింత మెరుగుపడిందని వారు భావిస్తున్నారా, లేదా?' అనే ప్రశ్నలకు సమాధానాలు తెలుసుకునేందుకు నేరుగా ప్రధాని మోదీనే రంగంలోకి దిగారు. అత్యంత కీలకమైన లోక్‌సభ ఎన్నికల నేపథ్యంలో వివిధ అంశాలపై ప్రజాభిప్రాయ సేకరణను 'నమో (నరేంద్ర మోదీ)' యాప్ ద్వారా చేపట్టాలని నిర్ణయించారు. సార్వత్రిక సమరానికి సమయం దగ్గర పడుతున్నందున.. ప్రజానాడి తెలుసుకుని అందుకు అనుగుణంగా కీలక నిర్ణయాలు తీసుకోబోతున్నారు. ప్రభుత్వం, స్థానిక బీజేపీ నేతల పనితీరు, మహాకూటమి ప్రభావంతో పాటు ఎన్నికల్లో ప్రభావం చూపే అంశాలపైనా సర్వే నిర్వహిస్తున్నారు. 'మీ నియోజకవర్గంలో మహాఘట్‌బంధన్ ప్రభావం ఎలా ఉంది?' అని 'నమో' యాప్ ద్వారా దేశ ప్రజలను మోదీ సోమవారం కోరారు. 'నమో (నరేంద్రమోదీ) యాప్ ద్వారా మీ అభిప్రాయాలు తెలుసుకోవాలనుకుంటున్నాను. వివిధ అంశాలపై ప్రభుత్వం కొన్ని కీలక నిర్ణయాలు తీసుకునేందుకు ఈ ఫీడ్‌బ్యాక్ ఎంతో ఉపయోగపడుతుంది' అని ఒక వీడియోలో ప్రజలను కోరారు. ప్రస్తుతం ఈ వీడియో ఫేస్‌బుక్, ట్విటర్‌లో వైరల్ అవుతోంది. 'మీరేగాక మిగిలిన వారు కూడా ఈ సర్వేలో పాల్గొనేలా చేయండి' అని విజ్ఞప్తి చేశారు.

నాగేశ్వరరావు నియామకంపై పిల్

- సీబీఐ మధ్యంతర డైరెక్టర్‌గా తొలగించాలని సుప్రీంలో పిటిషన్

న్యూఢిల్లీ, జనవరి 14: సీబీఐ మధ్యంతర డైరెక్టర్‌గా ఐపీఎస్ అధికారి ఎం.నాగేశ్వరరావు నియామకాన్ని రద్దు చేయాలంటూ సుప్రీంకోర్టులో సోమవారం పిల్ దాఖలైంది. అలోక్ కుమార్‌ను సీబీఐ డైరెక్టర్‌గా ప్రధాని నేతృత్వంలోని కమిటీ ఇటీవల తొలగించింది. కొత్త డైరెక్టర్‌ను నియమించే వరకు నాగేశ్వరరావును తాత్కాలిక డైరెక్టర్‌గా ప్రభుత్వం ఈ నెల 10న నియమించింది. ఆయన నియామకం ప్రధాని, ప్రతిపక్ష నేత, సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తిలతో కూడిన అత్యున్నత స్థాయి కమిటీ నిర్ణయం మేరకు జరగలేదని సామాజిక కార్యకర్త అంజలి భరద్వాజ్ తన పిటిషన్‌లో పేర్కొన్నారు. నిబంధనల ప్రకారం కొత్త డైరెక్టర్ నియామకానికి ఆదేశించాలని పిటిషనర్ తరఫు న్యాయవాది ప్రశాంత్ భూషణ్ కోరారు.

ఏజీపీతో పొత్తుకు సిద్ధం: కాంగ్రెస్

- మాకు ఆ ఉద్దేశం లేదు: ఏజీపీ

న్యూఢిల్లీ, జనవరి 14: పౌరసత్వ చట్ట సవరణ బిల్లును వ్యతిరేకిస్తూ ఎన్డీఏ నుంచి వైదొలిగిన అసోం గణ పరిషత్(ఏజీపీ)తో పొత్తుకు సిద్ధమని కాంగ్రెస్ తెలిపింది. 'పొత్తులకు మేమెప్పుడూ సిద్ధమే. మాతో వారు చేతులు కలిపేందుకు సిద్ధమైతే.. మేము కూడా పొత్తు గురించి ఆలోచిస్తాం. పొత్తు అవకాశాలను కొట్టిపారేయలేం' అని అసోం మాజీ సీఎం, కాంగ్రెస్ నేత తరుణ్ గొగోయ్ తెలిపారు. అయితే తమకు పొత్తు పెట్టుకునే ఉద్దేశం లేదని ఏజీపీ బదులిచ్చింది. 'ప్రస్తుతం మేము పొత్తుల గురించి ఆలోచించడం లేదు. మాకు ఆ ఉద్దేశం కూడా లేదు. మేము ఎవరితోనూ చర్చలు జరపం.' అని ఏజీపీ అధ్యక్షుడు అతుల్ బోరా స్పష్టం చేశారు.

ఎందుకీ రచ్చ?

- వివాదం సమసిపోవాలి: జస్టిస్ సిక్రీ
- బాసట ప్రకటించిన కట్జూ

న్యూఢిల్లీ, జనవరి 14: కామన్వెల్త్ ట్రైబ్యునల్ పదవిని చేపట్టడానికి విముఖత చూపిన సుప్రీంకోర్టు జడ్జి జస్టిస్ ఏకే సిక్రీ- ఈ వివాదం ఇంక సమసిపోవాలని అభిప్రాయపడ్డారు. 'ఎందుకీ వివాదం? దీన్ని ఇంకా కొనసాగించడం నాకు ఇష్టం లేదు.. దయచేసి ముగించండి' అని ఆయన సోమవారంఓ కార్యక్రమం అనంతరం మీడియాతో అన్నారు. పదవీ విరమణ తరువాత లండన్‌లోని కామన్వెల్త్ సెక్రటేరియట్ ఆర్బిట్రాల్ ట్రైబ్యునల్ (సీఎస్ఏటీ) ఛైర్మన్‌గా నామినేట్ చేసేందుకు జస్టిస్ సిక్రీ అభిప్రాయాన్ని కేంద్రం గత ఏడాది డిసెంబరు మొదటివారంలోనే కోరింది. ఇందుకు సిక్రీ సరేనన్నారు. ఆ తరువాత- సీబీఐ వ్యవహారంపై సుప్రీం ఇచ్చిన తీర్పు, తదనంతర పరిణామాలు మొత్తం పరిస్థితిని మార్చేశాయి. అలోక్ వర్మను తొలగించాలా, కొనసాగించాలా... అన్నది నిర్ణయించాల్సిన త్రిసభ్య కమిటీ సమావేశానికి సుప్రీం సీజే తన తరఫున ఏకే సిక్రీని పంపారు. మోదీ, సిక్రీలు సీబీఐ చీఫ్‌గా అలోక్‌వర్మ తొలగింపునకు ఓటేయగా మల్లికార్జున ఖర్గే దానితో విభేదించారు. ప్రభుత్వానికి అనుకూలంగా వ్యవహరించినందుకే జస్టిస్ సిక్రీకి పదవిని ఇస్తున్నారని వార్తలు వెలువడ్డంతో అంగీకారం తెలుపుతూ ప్రభుత్వానికి ఇచ్చిన లేఖను వెనక్కి తీసుకుంటున్నట్లు ఆయన ప్రకటించారు. కాగా, జస్టిస్ సిక్రీ నిజాయితీగల వారని, ఆయనపై లేనిపోనివి రాయడం అసంబద్ధమనీ మాజీ న్యాయమూర్తి జస్టిస్ మార్కండేయ కట్జూ విమర్శించారు.

మమత చిత్రాలకు ఇంత ధరా!

- 25 చిత్రపటాలు సీబీఐ స్వాధీనం
- పోంజీ నిందితుడు కొనడమే కారణం

కోల్‌కతా, జనవరి 14: పశ్చిమ బెంగాల్ సీఎం మమతా బెనర్జీ వేసిన 25 చిత్రపటాలకు అసలు కంటే ఎక్కువ ధరకు విక్రయించినట్లు సీబీఐ అనుమానాలు వ్యక్తం చేసింది. చిత్ర పటాల అసలు ధర ఎంతనేదానిపై ఆరా తీస్తోంది. దీనికోసం ఆ చిత్ర పటాలను స్వాధీనం చేసుకుంది. పోంజీ కుంభకోణంలో నిందితుల్లో ఓ వ్యక్తి ఈ చిత్రపటాలను కొనడమే దీనికి కారణం. చిత్రపటాల అసలు ధర కన్నా ఎక్కువ చెల్లించి తృణమూల్ కాంగ్రెస్‌కు మేలు చేశారన్నది సీబీఐ అభియోగం. వీటి అసలు ధర ఎంతనేది తెలిసిన తర్వాత తృణమూల్ కాంగ్రెస్‌కు చెల్లించిన మొత్తంతో పోల్చుతూ మరో నివేదికను సీబీఐ అధికారులు కోర్టు ముందుంచనున్నారు.

సజ్జన్ కేసులో సీబీఐకి సుప్రీం నోటీసులు

న్యూఢిల్లీ, జనవరి 14: సిక్కుల ఊచకోత ఘటనలో జీవిత ఖైదు పడిన కాంగ్రెస్ మాజీ నేత సజ్జన్ కుమార్ కేసులో సీబీఐకి సుప్రీంకోర్టు సోమవారం నోటీసులు జారీ చేసింది. 1984 నాటి కేసులో సజ్జన్‌ను దోషిగా తేల్చిన ఢిల్లీ హైకోర్టు ఆయనకు గతేడాది డిసెంబరు 17న యావజ్జీవ కారాగార శిక్ష విధించింది. దీన్ని సవాల్ చేస్తూ సజ్జన్ సుప్రీంకోర్టులో డిసెంబరు 22న పిటిషన్ దాఖలు చేశారు. ఈ పిటిషన్‌ను ప్రధాన న్యాయమూర్తి రంజన్ గొగోయ్, జస్టిస్ అశోక్ భూషణ్, జస్టిస్ ఎస్.కె.కౌల్‌ల ధర్మాసనం విచారించింది.

నవ్య
కుటుంబ కదంబం
మంగళవారం • 15 జనవరి 2019

ప్రత్యేకం



కొత్త ఆశల చిగురు... తియ్యగ ఊరించే చెరుకు... గుమ్మంలో హరిదాసు పాట... వీధుల్లో కోడి పందేలాట... సంక్రాంతి అంటేనే సంబరాల పంట. పిల్లా పెద్దా ఏకమై... ఊరూ వాడా పండగై సాగిపోయే ఈ అందమైన సకుటుంబ సపరివార జాతరను... కమ్మనైన స్వరంతో పాటగా వినిపించి అలరించారు కొందరు గాయనీమణులు. యూట్యూబ్‌లో పెట్టిన రెండు మూడు రోజులకే లక్షల మందిని ఈ పాటలు అలరిస్తున్నాయి. ఈ పాటల వెనుకనున్న ఆ మధుర గాత్రాల పరిచయమిది...

పాటల పండుగ

సల్లంగ వచ్చె.. సన్నంగ నవ్వె: తేలు విజయ

“సంక్రాంతి అంటేనే ప్రకృతి పండుగ. ఆ ప్రకృతిలో ఎంత ఒదిగినా తనివి తీరదు. లోగిళ్ల ముత్యాల ముగ్గులు... మగువల పట్టు పరికిణీలు... రైతన్న ఇంట పంటలు... అంతటా ఆనందాల సిరులతో కళకళలాడుతుంటుంది. ఆ సంతోషం, ఆ అనుభూతి ఎలా ఉంటుందో ఈ తరానికి చెప్పాలనే ప్రయత్నమే మా పాట...



తేలు విజయ

సల్లంగా వచ్చేనమ్మా సంకురాతిరి
సన్నంగా నవ్వేనమ్మా వెండి జాబిలి
సుక్కల్లో వెలిగేనమ్మా మొగలూ వాకిలి
ముగ్గుల్లో మెరి సేనమ్మా ఇంటి లోగిలి...

...ఇలా సాగుతుందీ జానపద గీతం. పాట నేను పాడితే మా వారు సుమంత్ కుమార్ లిరిక్స్ రాశారు. ఈ నెల 9న యూట్యూబ్‌లో అప్‌లోడ్ చేస్తే ఇప్పటికి 2.75 లక్షల మందికి పైగా వీక్షించారు. అచ్చమైన తెలుగు సంస్కృతిని ప్రతిబింబించిందని అభినందించారు. అన్ని వర్గాల వారినీ అలరించినందుకు సంతోషంగా ఉంది.

పాటే ప్రాణమైంది...

నాకు మొదటి నుంచీ పాటలంటే ఇష్టం. నాలుగేళ్లున్నప్పుడే స్కూల్లో పాడేదాన్ని. మాది కరీంనగర్ జిల్లా. ప్రస్తుతం కరీంనగర్ టౌన్‌లో ఉంటున్నాం. చిన్నప్పుడు మా అమ్మమ్మ వాళ్లు చేలల్లో పనులు చేసుకుంటూ జానపదాలు పాడుతుంటే వినేదాన్ని. కొన్ని రోజులకు నేనూ చిన్న చిన్నగా పాడటం మొదలుపెట్టాను. చదువుకుంటూనే అవకాశం దొరికినప్పుడు వేదికలపై ఆలపించేదాన్ని. ఎంఏ, ఎంఈడీ చేశాను. గానంపై ఉన్న మక్కువతో ఉద్యోగం చేయాలనిపించలేదు. కొంత కాలం కిందట ఓ కాంట్రాక్ట్ ఉద్యోగంలో చేరాను కానీ... మూడు నెలల్లోనే దానికీ స్వస్తి చెప్పాను. అప్పుడూ... ఇప్పుడూ పాటే ధ్యాస... పాటే ప్రాణం అయిపోయింది. అయితే నాకు సంగీతంలో ఓనమాలు తెలియవు. ఎవరి వద్దా శిష్యరికమూ చేయలేదు. మొదటి నుంచీ అలా విని, లయ తప్పకుండా ఆలపించడం అలవాటైపోయింది.

రెండు వేలకు పైనే...

నా మొట్టమొదటి ఆల్బమ్ 1998లో ‘నగారా మోగింది’. అప్పట్లో క్యాసెట్టుగా విడుదలైంది. సుమంత్ కుమార్ రచయిత. తరువాత ఆయన్నే పెళ్లి చేసుకున్నా. తొలి పాటతోనే ఎంతో పేరొచ్చింది. నాడు మొదలైన నా పాటల ప్రయాణం నేటికీ విరామం లేకుండా కొనసాగుతూనే ఉంది. ఇప్పటి వరకు ఐదు భాష (తెలుగు, హిందీ, కన్నడ, గోండి, లంబాడీ)ల్లో రెండు వేలకు పైనే పాటలు పాడి ఉంటాను. విపరీతమైన ఆదరణ లభించింది. ఎనిమిది సినిమాల్లో పాడాను. వాటిల్లో ‘బతుకమ్మ, పోరు తెలంగాణ, శౌర్య’ తదితర చిత్రాలు ఉన్నాయి. అమెరికా, ఆస్ట్రేలియా, మస్కట్, దుబాయ్‌ల్లో ప్రదర్శనలు ఇచ్చాను. 2015లో రికార్డు చేసిన ‘చిన్ని మా బతుకమ్మ’ ఓ ప్రైవేట్ ఛానల్‌లో వేసేవారు. అదీ మంచి క్లిక్ అయింది. ఇక ‘వదినే నువ్వొచ్చేనాల్ల’ జానపద గీతం సామాజిక మాధ్యమాల్లో చక్కర్లు కొట్టింది. యూట్యూబ్‌లో 1.22 కోట్ల మందికి పైగా ఆ పాటను వీక్షించారు.

ట్రెండ్‌కు తగ్గట్టుగా...

ఒక్క జానపదమే కాదు... అన్ని రకాల పాటలూ పాడతాను. మేము విడుదల చేసే గీతాలన్నీ అప్పటి ట్రెండ్, సందర్భానికి తగ్గట్టుగా ఉంటాయి. తెలంగాణ ఉద్యమంలో స్ఫూర్తి నింపేలా, గుడుంబా వల్ల జరిగే అనర్థాలు అందరికీ అర్థమయ్యేలా, మన తెలుగు జాతి సంస్కృతి సంప్రదాయాలు, సామాజిక అంశాలు నేటి తరానికి తెలిసొచ్చేలా సాగుతాయి నా పాటలన్నీ. ఇప్పుడు సంక్రాంతి పాట కూడా అంతే! ఇంటికే వచ్చే చుట్టాలు, రకరకాల పిండి వంటలు, ఊళ్లల్లో జరిగే జాతరలు, కోడి, ఎడ్ల పందేలు... సంక్రాంతి సంబరాన్ని తలపించేలా అన్నీ ఉంటాయి ఈ పాటలో! నాకు డబ్బులు ముఖ్యం కాదు. మన తెలుగు జాతి సంస్కృతి సంప్రదాయాలు, పండుగల్లోని గొప్పదనాన్ని నేటి తరానికి చెప్పేందుకు ఓ చిన్న ప్రయత్నం.

• హనుమా

మెరిపించిన మంగ్లీ



ఎప్పటిలానే ఈసారి కూడా ప్రముఖ యాంకర్ మంగ్లీ పాడి, నటించిన సంక్రాంతి పాట సూపర్ హిట్ అయింది. యూట్యూబ్‌లో పెట్టిన రెండు రోజులకే దాదాపు 25 లక్షల వ్యూస్ వచ్చాయంటే... తెలుగు నాట మంగ్లీ పాటకు ఎంత క్రేజ్ ఉందో వేరే చెప్పక్కర్లేదు. ‘రంగుల పుట్టిల్లూ తెలుగూ లోగిళ్లూ... ముగ్గులతో వాకిట విరిసే హరివిల్లూ’ అంటూ సాగే ఈ పాట దేశ విదేశాల్లో ఉన్న తెలుగు వారి మనసుకు హత్తుకుంది. సురేందర్ లిరిక్స్ రాశారు. “ఈ పాట అప్పటికప్పుడు అనుకుని చేసింది. మూడు గంటల్లో షూటింగ్ కూడా పూర్తి చేసేశాం. నాతో పాటు హనుమంతు యాదవ్ కూడా ఆలపించారు. అందులో నా గాత్రం, అభినయాన్ని ప్రపంచ వ్యాప్తంగా ఉన్న తెలుగు వారందరూ అభినందిస్తున్నారు. తమ ఇంటి బిడ్డలా భావించి చేస్తున్న కామెంట్లు చూస్తుంటే... ఈ జన్మకు ఇది చాలనిపిస్తుంది. గత సంక్రాంతికి చేసిన ‘ఆ దక్షిణాన్ని సూర్యుడు విరిచాడే’ వీడియో సాంగ్‌ను 2.59 కోట్ల మంది వీక్షించారు” అంటూ చెప్పుకొచ్చారు మంగ్లీ!



స్వాతి చినుకులు

యూట్యూబ్‌లో విడుదలైన మరో సంక్రాంతి పాట ‘ఊరే మన కన్న తల్లిరా... ఊరే మన తల్లి వేరురా’! లండన్‌లో ఉంటున్న స్వాతీరెడ్డి గానం చేసిన ఈ వీడియో సాంగ్‌కు కూడా వేలల్లో హిట్స్ వచ్చాయి. శ్రీరామమూర్తి రచించిన ఈ గీతానికి విషేపాల్ సంగీతం సమకూర్చారు. ఎస్పీ పవన్‌కుమార్ దర్శకత్వం వహించారు. ‘తల్లి వేరు తడపకుంటే తల్లడిల్లదా తల్లి... ఉన్న ఊరు మరిచిపోతే ఉస్సూరుమనదా కన్నతల్లి’ అంటూ సాహిత్యం సామాజిక అంశాలను స్పృశించింది.


అనుభవం

పతంగుల ప్రేమికుడు

గాలిపటాల మీద ఆపేక్ష వయసుతోపాటు పెరుగుతుందే తప్ప తరగదు. వైద్యులుగా ఎదిగినా, పతంగుల మీదున్న అభిమానంతో, తన దగ్గరొచ్చే ఆఫ్రికన్ రోగులకు పతంగులు పంచిపెడుతున్నారు ఇ.ఎన్.టి డాక్టర్ శాతవాహన చౌదరి! సంక్రాంతి పండగ సందర్భంగా గాలిపటాలతో తనకున్న అనుబంధాన్ని ‘నవ్య’తో ఇలా పంచుకున్నారు!

“నేను పుట్టింది, పెరిగింది హైదరాబాద్‌లోనే! 14 ఏళ్ల వయసు వరకూ, అంటే 1975 వరకూ నా చదువు ఇక్కడే సాగింది. ఆ తర్వాత చదువంతా గుంటూరులోనే! మా అమ్మమ్మ వాళ్ల ఊరు గుంటూరు జిల్లా, అమరావతి దగ్గరున్న విప్పర్ల గ్రామం. అయితే ఇక్కడున్నా, అక్కడికి వెళ్లినా సంక్రాంతి పండగ ముందు నెల రోజులు మొదలుకుని, పండగ పోయిన పదిహేను రోజుల వరకూ నాకు గాలిపటాలు ఎగరవేయడం అలవాటు. మరీ ముఖ్యంగా హైదరాబాద్‌లోనైతే పతంగులు, మాంజాలు, చరకాలు, గాలిపటాల పోటీలతో నా బాల్యమంతా ఎంతో సందడిగా సాగేది. గాలిపటాలు ఎగరేయడంలో కొన్ని పద్ధతులు అనుసరించేవాళ్లం. గాలిపటాన్ని తిప్పుతూ, దారం వదిలేస్తూ, దాని వేగం, మార్గాన్ని మళ్లిస్తూ అవతలివాళ్ల గాలిపటాన్ని తెగ్గోసేవాళ్లం. ఇందుకోసం వాడే మాంజా కూడా మేమే తయారు చేసుకునేవాళ్లం! రెండు చెట్లను కలుపుతూ దారం కట్టేవాళ్లం. గాజు పొడి, కలబంద గుజ్జు, గోధుమ పిండి లేదా బియ్యంపిండి లేదా బార్లీ పిండి, వీటిలో ఏదో ఒక పిండి... ఈ మూడింటిని కలిపి దారానికి పూసేవాళ్లం. ఈ దారం పూర్తిగా ఎండితే మాంజా తయారయినట్టే! ఎదుటివాడితో పోటీ పడాలంటే గాలిపటం స్థిరంగా ఎగిరితే సరిపోదు. ఇందుకోసం గాలిపటం కుడి, ఎడమవైపులకు తిరిగేలా, పల్టీలు కొట్టేలా, దారం పట్టుకుని తిప్పేవాళ్లం. ఇంకోసారి దారాన్ని లూజుగా వదిలేసి, అవతలి గాలిపటం దారాన్ని చుట్టుకునేలా చేసి లాగేసేవాళ్లం. ఈ పద్ధతులకు పేంచ్, డీల్ అనే పేర్లున్నాయి. ఈ పద్ధతులతో పతంగులు ఎగరేసి, అవతలివాళ్లను ఓడించిన సందర్భాలూ లేకపోలేదు. ఓ ఏడాది సంక్రాంతి పండగనాడు మా నాన్నగారు ప్రత్యేకంగా గాలిపటాలు ఎగరేయడం కోసం నన్ను భువనగిరి కోటకు తీసుకుని వెళ్లారు. అదొక మర్చిపోలేని అనుభవం.

వృత్తిలో భాగంగా...



నా దగ్గరకు చికిత్స కోసం ఎంతోమంది ఆఫ్రికన్లు వస్తూ ఉంటారు. టాంజానియా, కెన్యా, నైజీరియా, ఇథియోపియా, సోమాలియా.... ఈ దేశాల్లో విశాలమైన ఖాళీ ప్రదేశాలు ఉంటాయని వాళ్ల మాటల ద్వారా తెలుసుకున్నాను. గాలి పటాల మీద ఆసక్తి ఉండడం వల్లనేమో, ఖాళీ జాగా కనిపించినా, వినిపించినా నాకు పతంగులే గుర్తొస్తాయి. అలా వాళ్లు వాళ్ల దేశాల గురించి చెప్పినప్పుడు అక్కడ గాలిపటాలు ఎందుకు ఎగురవేయకూడదు? అని అనిపించి, సంక్రాంతి సమయంలో నన్ను కలిసే ప్రతి ఆఫ్రికన్ రోగికీ గాలిపటాలు, మాంజా పంచడం మొదలుపెట్టాను. గాలిపటం ఎలా ఎగరేయాలో వీడియోలు చూపించి మరీ వివరిస్తూ ఉంటాను. ఇలా ప్రతి ఏడాది చేస్తూనే ఉన్నాను. ఇలా చేయడం ద్వారా మన సంస్కృతి విదేశాలకు వ్యాప్తి చెందుతుందనీ నేను నమ్ముతాను. గాలిపటాల ప్రేమికుడిగా నాకదో సంతృప్తి!”

ముత్యాల ముగ్గు




25 చుక్కలు
చుక్క విడిచి చుక్క
1 వచ్చేవరకు

డి. అరుణ
పెదతండ, ఖమ్మం జిల్లా



23 చుక్కలు
23 వరుసలు
సరి చుక్క

జి.శిరీష
గిద్దలూరు, ప్రకాశం జిల్లా



24 చుక్కలు
6 వరుసలు
6కు నిలపాలి

జి.సువర్ణ
పెనుకొండ, అనంతపురం జిల్లా



12 చుక్కలు
సందు
6 వచ్చే వరకు

జి.శ్యామల
పుత్తూరు, చిత్తూరు జిల్లా



చుక్కలు
9 - 5 మధ్య చుక్క

యం.వనిత
నబాకోట, కడప జిల్లా



13 చుక్కలు, 13 వరుసలు

లింగాల తేజపావని
మందపాడు, కృష్ణా జిల్లా



26 చుక్కలు
6 వరుసలు
6 వచ్చేవరకు
సరి
చుక్కలు

యం.కుమారి
ఉమ్మలాడ, విశాఖ జిల్లా

ఆంధ్రజ్యోతి
నవ్య
డాక్టర్
మంగళవారం ● 15 జనవరి 2019



శత్రువును ఓడించాలంటే దాడి చేయాలి లేదా స్వశక్తితో శత్రువు భయపడి పారిపోయేలా చేయాలి. అయితే వైద్య విధానం ఇప్పటివరకూ మొదటి పద్ధతినే అనుసరిస్తూ వచ్చింది. కానీ రెండో పద్ధతితో అంతర్గతంగా మిత్ర బ్యాక్టీరియాను బలోపేతం చేయడం ద్వారా వ్యాధుల మీద విజయం సాధించవచ్చని పరిశోధనలు నిరూపించాయి. అలాంటి మిత్ర బ్యాక్టీరియాను పెంచేవే... 'ప్రొబయాటిక్స్'!

మందులు కాని మందులు



ప్రొబయాటిక్స్

ప్రతి ఒక్కరిలోనూ చెడు (పాథోజెన్స్) బ్యాక్టీరియా, మంచి బ్యాక్టీరియా ఉంటుంది. చెడు బ్యాక్టీరియాను దెబ్బ తీసే వైద్య విధానాల్లో మంచి బ్యాక్టీరియా కూడా మరణిస్తూ వచ్చింది. అంతకన్నా, మంచి బ్యాక్టీరియాను మరింత బలోపేతం చేయడం మేలు కదా! అనే ఆలోచనలు పరిశోధకుల్లో బలపడ్డాయి. ఆ పర్యవసానంగా వచ్చిందే ప్రొబయాటిక్స్ విధానం. సహజంగా మన పేగుల్లో విభిన్న రకాలకు చెందిన బ్యాక్టీరియా కోట్లలో ఉంటుంది. ఈ బ్యాక్టీరియాను ఫ్లోరా అని గానీ, మైక్రోబయోటా అని గానీ అంటారు.

వీటికి ఎదురే లేదు!

సహజంగా, మొత్తం జీర్ణవ్యవస్థకు కేంద్రంగా ఉండే గ్రహణి, ఈ ఫ్లోరా (మైక్రోబయోటా) పరస్పరంగా సత్సంబంధాలు కలిగి ఉంటాయి. మొత్తంగా చూస్తే ఈ మైక్రోబయోటా శరీరాన్ని చాలా బలంగానే ప్రభావితం చేస్తూ ఉంటుంది. అయితే, దీర్ఘకాలం కొనసాగే పోషకాహార లోపాలు, ఇన్‌ఫెక్షన్లు గానీ, వృద్ధాప్యం, ఒత్తిళ్లు, లేదా తరుచూ యాంటీబయాటిక్స్ తీసుకోవడం వంటివి గానీ, ఫ్లోరాలో సహజంగా ఉండే సమతుల్యతను దెబ్బ తీస్తాయి. ఈ పరిణామంతో స్థూలకాయం, మధుమేహం, పెద్ద పేగు కేన్సర్, పేగుల్లో వాపు ఏర్పడే ఇన్‌ఫ్లమేటరీ బావెల్ డిసీజ్, కొన్ని రకాల నరాల వ్యాధులు వచ్చే అవకాశం ఉంది. అయితే ప్రొబయాటిక్స్ ఆ పరిస్థితికి తావులేకుండా, మైక్రోబయోటాను బలోపేతం చేస్తుంది.

రకరకాల సమస్యలకు ఒకటే మందు!

● ప్రొబయాటిక్స్ తయారీ మూడు రకాలుగా ఉంటుంది. వాటిల్లో దోశ వంటి వాటికోసం పిండిని పులియబెట్టడం, పెరుగు తయారు చేయడం, మార్కెట్‌లో లభించే కొన్ని రకాల సప్లిమెంట్ల ద్వారా ప్రొబయాటిక్స్ లభిస్తాయి. ప్రస్తుతం భారత దేశంలోనే కాదు, ప్రపంచ దేశాలన్నిటిలోనూ ఇటీవలి కాలంలో చాలా మంది డాక్టర్లు, తమ పేషంట్లకు పలువ్యాధుల చికిత్సగా ప్రొబయోటిక్స్‌నే సూచిస్తున్నారు. అతిగా తీసుకునే యాంటీబయాటిక్స్, వైరస్, ఇన్‌ఫెక్షన్ల వల్ల వచ్చే డయేరియా, ఇన్‌ఫ్లమేటరీ బావెల్ డిసీజ్ (ఐ.బి.డి) వంటి సమస్యలకు నివారణగానూ, చికిత్సగానూ ప్రొబయాటిక్స్‌ను సూచిస్తున్నారు. పసిపిల్లల మరణాల్లో డయేరియా వ్యాధులు ఒక ప్రధాన కారణంగా ఉంటున్నాయి. తరుచూ ఇన్‌ఫెక్షన్లకు గురయ్యే వారిలో సహజంగానే పోషకలోపాలు ఏర్పడతాయి దీనివల్ల వారి ఎదుగుదల కుంటుపడుతుంది. శారీరక దృఢత్వంతో పాటు, వారి గ్రహణ శక్తి కూడా తగ్గుతుంది. వీటన్నిటికీ విరుగుడుగా ప్రొబయాటిక్స్ పనిచేస్తాయి.

● ప్రొబయాటిక్స్ 8 రకాల జీర్ణాశయ సంబంధ వ్యాధులను తగ్గిస్తాయి. ఒక మోస్తరు వాపును, జీవక్రియల అసమానతల్ని తొలగిస్తాయి. జీర్ణాశయ కేంద్రమైన గ్రహణి ధాతు శక్తిని పెంచుతాయి.

● పదార్థాలను పులియబెట్టినప్పుడు మైక్రోబయాటా విడుదల చేసే కొన్ని రసాయనాలు గ్రహణిలో ఉండిపోతాయి. ఇవి వ్యాధినిరోధకశక్తిని ఒక దారికి తేవడంతో పాటు, వ్యాధికారక బ్యాక్టీరియాను అడ్డుకుంటూ, జీవక్రియల్ని క్రమబద్ధం చేస్తాయి. ప్రొబయాటిక్స్ ప్రాథమిక సమస్యలనే కాదు, పిల్లల్లో వచ్చే ఏ.డి.హెచ్.డి (అటెన్షన్ డెఫిసిట్ హైపర్ యాక్టివిటీ డిజార్డర్) అనే మానసిక రుగ్మతను కూడా అదుపులోకి తెస్తాయి.

● ప్రొబయాటిక్స్ సమృద్ధిగా ఉండే ఆహారాన్ని తీసుకుంటే, ప్రవర్తనా సమస్యలు తొలగిపోవడంతో పాటు, మానసిక ఒత్తిళ్లు, ఆందోళన, మానసిక కుంగుబాటు వంటి రుగ్మతల నుంచి బయటపడే అవకాశం ఉంది.

● రెండు మాసాల పాటు ప్రొబయాటిక్స్ తీసుకుంటే, స్ట్రెస్ హార్మోన్స్ తగ్గుముఖం పట్టే అవకాశం ఉంది. డిప్రెషన్‌లోకి వెళుతున్న వాళ్లకు ప్రతిరోజూ ప్రొబయాటిక్ సప్లిమెంట్లు ఇస్తే, దిగులూ ఆందోళనా తగ్గి మనసు కుదుటపడటంతో పాటు కొన్ని పాజిటివ్ ప్రయోజనాలు కలుగుతాయి.

కేన్సర్ వైద్యంలో సైతం!

● కేన్సర్లలో 20 శాతం బ్యాక్టీరియాల వల్ల వచ్చేవే! ముఖ్యంగా హెలికోబ్యాక్టర్ పైలోరి, ఫూసోబ్యాక్టీరియా న్యూక్లియేటమ్, ఎప్‌స్టీన్ బార్ వైరస్ (ఇ.బి.వి), హ్యూమన్ పాపిలోమా వైరస్ (హెచ్.పి.వి) ఇవన్నీ కేన్సర్ కారకమైనవే.

● ప్రొబయాటిక్స్ పేగుల్లోని మైక్రోబయోటాను, దాని జీవక్రియలను, వ్యాధినిరోధక శక్తిని ఉత్తేజితం చేయడం ద్వారా కేన్సర్ కారకాలను అరికట్టగలుగుతాయి.

● శరీరంలోని హానికారకాల్ని నశింపచేసే సహజసిద్ధమైన హంతక కణాలు (నేచురల్ కిల్లర్స్) కేన్సర్లు వైరస్‌లు, కేన్సర్‌ను పెంచే సైటోటాక్సిటీకి వ్యతిరేకంగా వ్యాధినిరోధక శక్తిని నిలబెట్టడంలో కీలక పాత్ర పోషిస్తాయి. వివిధ రకాల ప్రొబయాటిక్ బ్యాక్టీరియాకు ఈ హంతక కణాలను చైతన్యపరిచే శక్తి ఉంది. సర్జరీ ద్వారా తొలగించిన కొన్ని రకాల కణుతులు క్రమం తప్పకుండా ప్రొబయాటిక్స్ తీసుకోవడం ద్వారా మళ్లీ కనిపించలేదని, 'ఇంటర్నేషనల్ జర్నల్ ఆఫ్ కేన్సర్' లోని ఒక వ్యాసం తెలిపింది.

● ప్రొబయాటిక్స్‌ను సోయా పాలతో కలిపి తీసుకోవడం వల్ల రొమ్ము కేన్సర్ బారిన పడే వారి సంఖ్య సగానికి తగ్గిపోయిందని 'కరెంట్ న్యూట్రిషన్ అండ్ ఫుడ్' జర్నల్‌లోని ఒక వ్యాసం వివరించింది. 'జర్నల్ ఆఫ్ కేన్సర్ ప్రివెన్షన్' అనే జర్నల్‌లో 6 మాసాల పాటు ప్రొబయాటిక్స్‌ను తీసుకోవడం ద్వారా హెచ్.పి.వి, గర్భాశయ కేన్సర్లు నయమాయ్యయని ఒక వ్యాసం ప్రచురించింది.



ఇతర లాభాలూ ఉన్నాయి!

● వ్యాధినిరోధక శక్తి తగ్గిన పెద్దవాళ్లలో గానీ, వ్యాధినిరోధక శక్తి ఇంకా బలపడని చిన్న పిల్లల్లో గానీ శ్వాసకోశాల్లో ఇన్‌ఫెక్షన్లు లేదా అలర్జీలు తలెత్తి ఉంటే అవి ప్రొబయాటిక్స్ ద్వారా తగ్గిపోతాయని పరిశోధనలు చెబుతున్నాయి.

● వర్జీనియా యూనివర్సిటీకి చెందిన పరిశోధకుల వివరణను బట్టి 'పాలిచ్చే తల్లుల్లో మైక్రోబయామ్ బ్యాక్టీరియా ఉంటే అది ఆమె సంతానంలో ఆటిజం గానీ, ఇతర నాడీ సంబంధిత వ్యాధులు రావడానికి మూలమవుతుంది.

● మైక్రోబయామ్, జీర్ణవ్యవస్థలోని గ్రహణిలోనూ, చర్మంలోనూ ఎక్కువ చురుకుగా ఉంటుంది. అందువల్ల జీర్ణాశయ సమస్యల కారణంగా యాంటీబయాటిక్స్ తీసుకుంటున్న వాళ్లు, వాటికి బదులుగా ప్రొబయాటిక్స్ తీసుకోవడం శ్రేయస్కరమని వైద్య నిపుణులు చెబుతున్నారు. చర్మ సమస్యలను నయం చేయడంలో కూడా ప్రొబయాటిక్స్ బాగా పనిచేస్తాయి.

సెక్సువల్ హెల్త్

కోరికలు తగ్గడానికి కారణం?

ప్రశ్న: డాక్టర్! పురుషుల్లో లైంగిక కోరికలు తగ్గడానికి కారణం ఏంటి? అందుకూ, వయసుకూ సంబంధం ఉందా? యుక్త వయస్కుల్లో సెక్స్ పట్ల ఆసక్తి తగ్గితే చికిత్స తీసుకోవడం అవసరమా?

(**ఓ సోదరుడు,** కర్నూలు)

యుక్తవయస్కులైన పురుషుల్లో లైంగిక కోరికలు తగ్గడానికి చాలా కారణాలుంటాయి. మద్యపానం, వ్యక్తిగత, వృత్తిపరమైన ఒత్తిళ్లు, మానసిక, శారీరక సమస్యలు, తమ శరీరాకృతి పట్ల అయిష్టతలు, తమ లైంగిక సామర్థ్యం పట్ల అనుమానాలు, భయాలు, అసంతృప్తులు... ఇలా లైంగిక కోరికలు తగ్గడానికి ఎన్నో కారణాలుంటాయి. కొన్ని సందర్భాల్లో విపరీతంగా వ్యాయామం చేయడం వల్ల కలిగే అలసట కారణంగా, ఊపిరి సలపని పనుల కారణంగా కూడా కోరికలు తగ్గుతాయి. టెస్టోస్టిరాన్ హార్మోన్ తగ్గినా లైంగికాసక్తి తగ్గుతుంది. అయితే ఇలా యుక్తవయస్కులైన పురుషుల్లో జరగడం అరుదు. అయినా రక్త పరీక్షతో హార్మోన్ పరిమాణాన్ని గుర్తించే వీలుంది. అయితే ఎక్కువ శాతం లైంగిక సమస్యలు, లైంగిక కోరికలు తగ్గడం లాంటివి అసలు కారణాన్ని గుర్తించి, సరిదిద్దితే తక్కువ వ్యవధిలోనే సర్దుకుంటాయి. వైద్యుల సహాయం అవసరం అనుకుంటే సెక్సాలజిస్ట్‌ని కలిసి చికిత్స తీసుకోవచ్చు.



డాక్టర్ షర్మిలా మజుందార్
సెక్సాలజిస్ట్ అండ్ సైకో అనలిస్ట్
mili77@gmail.com
9676762665 (కన్సల్టేషన్ కోసం)



అధ్యయనం

తుంటికీ కంటికీ లింకు!

'జర్నల్ ఆఫ్ ద అమెరికన్ మెడికల్ అసోషియేషన్'లో ఇటీవల ప్రచురితమైన ఒక వ్యాసంలో తుంటి ఎముకలు విరగడానికి గల కారణాల్లో కంటిచూపు సమస్యలే ప్రధానంగా ఉంటున్నాయని పేర్కొన్నారు. క్యాటరాక్ట్ సమస్యను నిర్లక్ష్యం చేసిన వాళ్లతో పోలిస్తే, సకాలంలో సర్జరీ చేసుకున్న వాళ్లల్లో తుంటి ఎముక విరిగే సమస్య చాలా తక్కువగా ఉందని ఆ వ్యాసంలో తెలిపారు. నిజానికి నడకలో ప్రతి కదలికలో సమతుల్యత, స్థిరత్వం చూపు మీదే ఆధారపడి ఉంటుంది. దృష్టిలోపం ఏర్పడిన వారిలో నడకలో, వృత్తి వ్యవహారాల్లో స్థిరత్వం ఉండదు కాబట్టి, తూగి పడిపోయే ప్రమాదమే ఎక్కువ. తుంటి ఎముక విరిగి పడిన 49శాతం మందిలో క్యాటరాక్ట్ సమస్యలే కారణంగా ఉన్నట్లు కూడా శాస్త్రవేత్తలు తమ అధ్యయనంలో కనుగొన్నారు. కంటి చూపునకూ, కాలు విరగడానికీ సంబంధమేమిటీ? అనుకుని నిర్లక్ష్యం చేస్తే, తుంటి విరిగి మంచాన పడి ఉండడమే మిగులుతుందని వారు హెచ్చరిస్తున్నారు. అందుకే క్యాటరాక్ట్ సమస్యలు ఉన్నవారు, వెంటనే సర్జరీ చేయించుకుంటే, ఆ పరిస్థితి ఉండదని వైద్య నిపుణులు ఆ వ్యాసం ద్వారా సూచిస్తున్నారు.

డైలీ సుడోకు - 426

		3	2					
7	2				9	4		
	9		6			1	7	
		8			1			4
6		2				3		9
1			9			8		
	7	5			6		3	
		9	5				4	8
					3	5		

ఎలా పూరించాలి?

ప్రతి బాక్స్‌లో 9 గళ్లు ఉంటాయి. నిలువుగా, అడ్డంగానూ ప్రతీ లైనులోనూ 1 నుంచి 9 వరకు అంకెలను పూరించాలి. ఒకసారి పూరించిన అంకెను తిరిగి వాడకూడదు.

సుడోకు - 425 సమాధానం

3	5	2	8	4	1	9	7	6
1	6	9	3	7	5	2	8	4
7	8	4	6	9	2	1	5	3
6	4	5	9	1	7	3	2	8
2	3	7	5	6	8	4	1	9
8	9	1	4	2	3	5	6	7
5	7	6	2	3	9	8	4	1
9	1	8	7	5	4	6	3	2
4	2	3	1	8	6	7	9	5

హార్మోనల్ హెల్త్

శాశ్వత పరిష్కారం లేదా?

ప్రశ్న: డాక్టర్! నా వయసు 25 ఏళ్లు. ఇంకా పెళ్లి కాలేదు. కొంతకాలంగా అంగస్తంభన సమస్య వేధిస్తోంది. అల్లోపతి, హోమియోపతి, ఆయుర్వేదం, హెర్బల్... ఇలా అన్ని రకాల మందులు వాడుతున్నాను. వాడినప్పుడు సమస్య కనిపించకపోయినా, ఆపిన వెంటనే తిరగబెడుతోంది. ఈ మందులకే నా నెలసరి ఖర్చు 8 వేల రూపాయాలు మించిపోతోంది. నా సమస్యకు శాశ్వత పరిష్కారం లేదా? ఇలా జీవితాంతం మందులు వాడవలసిందేనా? ఈ సమస్యతో పెళ్లి చేసుకోవాలంటేనే భయమేస్తోంది.

- (**ఓ సోదరుడు,** మంచిర్యాల)



అంగస్తంభన సమస్య ప్రతి పురుషుడు జీవితంలో ఏదో ఒక సందర్భంలో ఎదుర్కొనేదే! సరైన కారణాన్ని కనిపెట్టి సరిదిద్దగలిగితే ఈ సమస్య కచ్చితంగా పరిష్కారమవుతుంది. అంగస్తంభన సమస్యకు ప్రధానంగా మూడు కారణాలుంటాయి. అవి.... 1. మానసికమైన కారణాలు 2. రక్తనాళ సమస్యలు 3. హార్మోన్ సమస్యలు. వీటిలో ఏ కారణాన్నైనా సరిదిద్దే చికిత్సలున్నాయి. రక్తనాళ సమస్యలకు మాత్రమే కొంత దీర్ఘకాల చికిత్స అవసరమవుతుంది. మిగతా రెండు కారణాలనూ రెండు నుంచి మూడు నెలల్లోనే సరిదిద్దవచ్చు. కాబట్టి అంగస్తంభన సమస్యకు ఫలవంతమైన చికిత్సలున్నాయి. కాబట్టి కంగారు పడకండి. ఇక మీ విషయంలో చెప్పాలంటే....మందులతో ఫలితం కనిపిస్తోంది కాబట్టి, మీ సమస్య శారీరకమైనది కాకపోవచ్చు. మానసిక కారణాలకు మందులతో పనిలేని చికిత్స ఉంది. పెళ్లికి ముందు, తర్వాత కొన్ని రోజులపాటు ఆత్మస్థయిర్యం పెంచే కౌన్సెలింగ్ తీసుకుంటే మీ సమస్య పరిష్కారమవుతుంది. కాబట్టి ఆండ్రాలజిస్ట్‌ని కలిసి సమస్యకు తగిన చికిత్స తీసుకోండి. నిర్భయంగా పెళ్లి చేసుకోండి.

డాక్టర్ రాహుల్ రెడ్డి
ఆండ్రాలజిస్ట్,
ఆండ్రోకేర్ ఆండ్రాలజీ ఇన్‌స్టిట్యూట్.
8332850090 (కన్సల్టేషన్ కోసం)



తిరుప్పావై



చిత్రాలు: కేశవ్ https://www.facebook.com/keshav61/

గోదాయై నిత్యమంగళం!

పెరియాళ్వార్ విష్ణుచిత్తుల కుమార్తెగా అవతరించిన ఆండాళ్ 'తిరుప్పావై' ప్రబంధాన్ని అనుగ్రహించి, ప్రపన్నజనులను ఆనందాంబుధిలో ఓలలాడించింది. ఆమె భూదేవి అవతారం. భూదేవిని వరాహస్వామి ప్రళయజలాల నుంచి రక్షించి, ఆమెకు జీవుల ఆత్మోజ్జీవనానికి ఆవశ్యకమైన 'లఘూపాయం' (తేలికైన మార్గం)గా 'వరాహ చరమ శ్లోకా'న్ని అనుగ్రహించాడు. ఆండాళ్ ఆ శ్లోక సారాన్ని తన దివ్యప్రబంధం 'తిరుప్పావై'లో ప్రవహింపజేసి, ప్రపత్తిని సామాన్యులకు అందుబాటులోకి తీసుకువచ్చింది.

గోపికల అనన్య భక్తినిష్ఠ, వారి భావాలు, ప్రార్థన, భగవానుని మెప్పించి 'పర' అనే భేరీవాద్యాన్ని పొందడం - వీటన్నింటినీ అపూర్వంగా, అనన్యసాధ్యంగా గోదాదేవి వర్ణించింది. శ్రీవిల్లిపుత్తూరు నివాసంగా, పెరియాళ్వారులుగా సంభావించే శ్రీ విష్ణుచిత్తుల ముద్దులపట్టిగా అవతరించిన ఆమె సాక్షాత్తూ భూదేవి! శీతల, వికసిత పద్మహారాలు ధరించే ఈ మహాభక్తురాలు సరళమైన, వ్యావహారిక ద్రావిడభాషలో పామరులకు కూడా సుబోధకంగా కూర్చిన 30 పాశురాల మాలిక (తమిళంలో అచ్చులు, హల్లుల సంఖ్య 30) తమిళ 'సంగం కవుల' కాలపు మహాకావ్యంగా పేరు పొందింది. క్లిష్టమైన సంస్కృతభాషలో కాకుండా... ఈ అమూల్య పాశుర ప్రబంధం పామరజనులకు కూడా అర్థమయ్యేంత సరళాతి సరళమైన వాక్యనిర్మాణంతో, సులభమైన, హృద్యమైన తమిళ పదాలలో, ప్రపత్తిమార్గాన్ని సుగమం చేస్తుంది.



ఈ పాశురాలను భక్తిశ్రద్ధలతో నిత్యం అనుసంధించిన వారికి శ్రియఃపతి శ్రీమన్నారాయణుడు... సుదర్శన, పాంచజన్య, కౌమోదకీ, నందకాలను ధరించి... చతుర్భుజాలతో అలరారే మహామహితాత్ముడు, షోడశకళా పరిశోభితమైన ముఖమండలం కలిగిన అఖండ తేజోమూర్తి, ప్రపన్నజన విధేయుడు, భక్తానుగ్రహతత్పరుడు సమస్త శుభపరంపరలనూ, ఆధ్యాత్మిక జ్ఞానసంపదనూ అనుగ్రహించగలడని పెద్దల మాట!




శ్రీమత్యై విష్ణుచిత్తార్య మనోనన్దన హేతవే
నందనందన సుందర్యై గోదాయై నిత్యమంగళం

● **శ్రీదేవీ మురళీధర్**


SMT. D.PARVATHI PRESENTS
DVV
M E G A P O W E R S T A R
MASS HIT
సంక్రాంతి శుభాకాంక్షలు
వినయ విధేయ రామ
DANAYYA DVV BOYAPATI SREENU
DEVI SRI PRASAD
M. RATHNAM RISHI PUNJABI - ARTHUR A. WILSON KOTAGIRI VENKATESWARA RAO
A.S. PRAKASH KANAL KANNAN V.Y. PRAVEEN KUMAR
#VVR /ALWAYSRAMCHARAN /DVVMOVIES
U/A


DIL RAJU PRESENTS
SRI VENKATESWARA CREATIONS
సంక్రాంతి శుభాకాంక్షలు
"DIL" RAJU PRODUCTION
BOMMA
BLOCKBUSTER
అంతేగా అంతేగా
FUN F2 FRUSTRATION
సంక్రాంతి అల్లుళ్ళు
SHIRISH - LAXMAN ANIL RAVIPUDI DEVI SRI PRASAD
HARSHITH REDDY SAMEER REDDY
AS PRAKASH TAMMIRAJU VENKAT BANDI RATNA KUMAR
S KRISHNA
VENKATESH VARUN TEJ
amazon
ADITYA MUSIC
U/A


NBK FILMS LLP
అఖండ విజయం
అందరి విజయం
వారాహి చలన చిత్రం
VIBRI
సంక్రాంతి శుభాకాంక్షలు
2వ వారం
NTR
కథానాయకుడు
క్రిష్ జాగర్లమూడి నందమూరి బాలకృష్ణ
సాయి కొర్రపాటి విష్ణు వర్ధన్ ఇందూరి యం.ఆర్.వి.ప్రసాద్ ఎమ్. ఎమ్. కీరవాణి
U


SVCC
SRI VENKATESWARA CINE CHITRA LLP
సంక్రాంతి శుభాకాంక్షలు
Mr. మజ్ను
BVSN PRASAD VENKY ATLURI
THAMAN S GEORGE C WILLIAMS NAVIN NOOLI
AVINASH KOLLA P SATISH CHANDRA SHREEMANI
SEKHAR VJ YOGESH
Boys will be boys
SONY MUSIC


ZEE STUDIOS IN ASSOCIATION WITH KAMAL JAIN PRESENTS
A KAIROS KONTENT STUDIOS PRODUCTION
KANGANA RANAUT IN & AS
మణికర్ణిక
THE QUEEN OF JHANSI
RELEASING ON 25TH JAN 2019
IN HINDI & TELUGU


సంక్రాంతి శుభాకాంక్షలు
RELEASING ON 1st FEBRUARY
IN YOUR FAVORITE THEATRES
నేనే ముఖ్యమంత్రి
FOR BUSINESS CONTACT
9000669911


'D' CREATIONS PRESENTS
సంక్రాంతి శుభాకాంక్షలు
దేవరాజ్ ఆర్
AL lahari MUSIC
సునీల్ కుమార్ దేసాయి
ఉద్ఘర్ష
bhushan
TELUGU-KANNADA-TAMIL-MALAYALAM
BATTLE AT ITS PEAK
నిర్మాత: దేవరాజ్ ఆర్
సహ నిర్మాతలు: మంజునాథ్ డి, రాజేంద్ర కుమార్
సంగీతం: సంజోయ్ చౌదరి ఛాయాగ్రహణం: పి.రాజన్, విష్ణువర్ధన్ ఎడిటర్: బి.ఎస్. కెంపరాజు
ప్రొడక్షన్ కంట్రోల్: ధవళ చిన్నారావు మేనేజర్: ఆనంద్ ఆర్ట్: కె.వి.రమణ పి.ఆర్.ఓ: వంశీ శేఖర్


"పేట" అద్భుత విజయంతో మా ఉద్యమానికి ఊపిరందించిన
తెలుగు ప్రేక్షక దేవుళ్ళకి నా సాష్టాంగ ప్రణామాలు! - అశోక్ వల్లభనేని
సూపర్ హిట్
సూపర్ స్టార్ రజినికాంత్
పేట
అశోక్ వల్లభనేని - కార్తీక్ సుబ్బరాజ్ చిత్రం - అనిరుధ్ సంగీతం


RUDRA PRODUCTION (UK), BOHRA BROS in association with
DR. JAYANTILAL GADA (pen)
Presents
ద యాక్సిడెంటల్ ప్రైమ్ మినిస్టర్
A VIJAY RATNAKAR GUTTE FILM
AKSHAYE KHANNA ANUPAM KHER
HE RULED THE COUNTRY... HE WROTE THE BOOK...
PRODUCED BY SUNIL BOHRA, DHAVAL JAYANTILAL GADA & BLOOM ARTS PTE LTD
CREATIVE PRODUCER HANSAL MEHTA CO PRODUCER JATINDER KUMAR BHARADWAJ, ASHOKE PANDIT
BASED ON SANJAYA BARU'S BOOK 'THE ACCIDENTAL PRIME MINISTER'
TELUGU VERSION RELEASING IN CINEMAS
JANUARY 18TH 2019
A RAJSHRI RELEASE

ఎంత డిపాజిట్ చేస్తారో చెప్పండి

ముంబై: రిజల్యూషన్ ప్రణాళికను సమర్పించే ముందు ఎంత మొత్తాన్ని డిపాజిట్ చేస్తారో తెలియజేయాలని అపెరల్ బ్రాండ్ రీడ్ అండ్ టేలర్ (ఆర్‌టీఐఎల్) కొనుగోలుకు ఆసక్తి చూపుతున్న ఎస్‌పీ గ్రోత్ పార్ట్‌నర్స్ (ఎస్‌పీజీపీ)కి జాతీయ కంపెనీ లా ట్రిబ్యునల్ (ఎన్‌సీఎల్‌టీ) స్పష్టం చేసింది. హాంకాంగ్‌కు చెందిన ఎస్‌పీజీపీ ధరావత్తు కింద రూ.50 కోట్లు డిపాజిట్ చేయాలని ఎన్‌సీఎల్‌టీ ముంబైకు సారథ్యం వహిస్తున్న భాస్కర పంతుల మోహన్, వి నల్లసేనాపతి గతంలో ఆదేశించారు.





130 ఔషధాలకు అమెరికా ఓకే

41% పెరిగిన ఏఎన్‌డీఏ ఆమోదాలు

కోలుకుంటున్న ఔషధ కంపెనీలు

హైదరాబాద్, ఆంధ్రజ్యోతి బిజినెస్

దేశీయ ఔషధ పరిశ్రమ ఎగుమతుల్లో దాదాపు మూడో వంతు ఎగుమతులు అమెరికాకే జరుగుతాయి. అమెరికా మార్కెట్ భారత ఔషధ కంపెనీలకు కీలకం. ఆయా ఔషధ కంపెనీలు అమెరికా మార్కెట్‌లో కొత్తగా జనరిక్ ఔషధాలను ప్రవేశపెట్టడానికి చేసుకునే దరఖాస్తులు (అబ్రివియేటెడ్ న్యూ డ్రగ్ అప్లికేషన్-ఏఎన్‌డీఏ), ఏఎన్‌డీఏలకు అమెరికా ఆహార, ఔషధ నియంత్రణ సంస్థ (యూఎస్‌ఎఫ్‌డీఏ) ఇచ్చిన అనుమతులు, పరిశోధన, అభివృద్ధిపై ఔషధ కంపెనీలు చేసే వ్యయం కంపెనీలు, పరిశ్రమ పనితీరును ప్రతిబింబిస్తాయి. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం ప్రథమార్థానికి దేశంలోని మొదటి 5 ఔషధ కంపెనీలు 130 ఏఎన్‌డీఏలకు ఆమోదం పొందాయి. ఏడాది క్రితం ఇదేకాలంలో ఆమోదం పొందిన 92 ఏఎన్‌డీఏలతో పోలిస్తే 41 శాతం వృద్ధి నమోదైంది. 2018, సెప్టెంబరు చివరినాటికి ఈ కంపెనీలకు లభించిన మొత్తం ఏఎన్‌డీఏ ఆమోదాలు 1,374 ఔషధాలకు చేరాయి. ఈ కంపెనీలు మొత్తం 2,025 జనరిక్ ఔషధాలను అమెరికా మార్కెట్లోకి ప్రవేశపట్టడానికి దరఖాస్తు చేసుకున్నాయి. దాదాపు గత రెండేళ్లుగా ఔషధ కంపెనీలకు ఎదురుగాలులు వీస్తున్నాయి. అమెరికా మార్కెట్‌లో ధరల క్షీణత, ఏపీఐల ధరలు పెరగడం, దేశీయ మార్కెట్‌లో ధరల నియంత్రణల వంటి ప్రతికూల అంశాలను కంపెనీలు ఎదుర్కొంటున్నాయి. దీంతో కంపెనీలు పరిశోధన అభివృద్ధిపై వ్యయాన్ని తాత్కాలికంగా తగ్గించినట్లు కనిపిస్తోంది. 2018-19 తొలి ఆరు నెలల్లో మొదటి 5 కంపెనీల విక్రయాల్లో ఆర్ అండ్ డీ వ్యయం 7.64 శాతానికి పరిమితమైంది. అంతక్రితం ఏడాది ఇదేకాలంలో ఇది దాదాపు 8.64 శాతం ఉంది.

38 శాతం అమెరికాకే..

గత ఆర్థిక సంవత్సరంలో 1,730 కోట్ల డాలర్ల (దాదాపు రూ.1,21,100 కోట్లు) విలువైన ఔషధాలను భారత కంపెనీలు విదేశాలకు ఎగుమతి చేశాయి. ఇందులో 37.8 శాతం వాటా (650 కోట్ల డాలర్లు) అమెరికాదే. అమెరికా తర్వాత యూరప్ దేశాలకు 21.1 శాతానికి సమానమైన 360 కోట్ల డాలర్ల విలువైన ఔషధాలను ఎగుమతి చేశారు. మొత్తం ఎగుమతుల్లో ఆసియా వాటా 19.8 శాతం, ఆఫ్రికా వాటా 19.4 శాతం మేరకు ఉంది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో ఔషధ పరిశ్రమ కోలుకుంటోందని ఇది వచ్చే ఆర్థిక సంవత్సరంలో కూడా కొనసాగగలదని పరిశ్రమ వర్గాలు అంచనా వేస్తున్నాయి. దేశీయ కంపెనీలు ఆసియాలో చైనా, జపాన్ వంటి మార్కెట్లలో మరింత పట్టు సాధించాలని, యూరోపియన్ మార్కెట్‌లో మరింతగా విస్తరించాలని భావిస్తున్నాయి.

8 సీట్లతో మరాజో కొత్త వేరియంట్

న్యూఢిల్లీ: మహీంద్రా అండ్ మహీంద్రా (ఎం అండ్ ఎం) తన మల్టీ పర్పస్ వెహికిల్ మరాజోలో ఎనిమిది సీట్లు కలిగిన కొత్త వేరియంట్‌ను సోమవారంనాడు విడుదల చేసింది. దీని ధర ఏడు సీట్ల ఎం8 వెర్షన్ (రూ.13.9 లక్షలు)తో పోల్చితే రూ.8,000 అధికమని కంపెనీ తెలిపింది. కొత్త వెర్షన్‌లో ఏడు అంగుళాల టచ్ స్క్రీన్ ఇన్ఫోటెయిన్‌మెంట్ సిస్టమ్, డైనమిక్ గైడ్‌లైన్స్‌తో కూడిన రివర్స్ పార్కింగ్ కెమెరా, 17 అంగుళాల అలాయ్ వీల్స్ ఉన్నట్టు ఎం అండ్ ఎం సేల్స్ అండ్ మార్కెటింగ్ చీఫ్ (ఆటోమోటివ్ డివిజన్) విజయ్ నక్రా తెలిపారు.

10 లక్షల గదులు

ఓయో లక్ష్యం

కోల్‌కతా: హాస్పిటాలిటీ సంస్థ ఓయో హోటల్స్ అండ్ రూమ్స్.. భారీ లక్ష్యంతో ముందుకు సాగుతోంది. ప్రస్తుతం ఓయో వద్ద 4.6 లక్షల హోటల్ గదులు అందుబాటులో ఉన్నాయి. వీటి సంఖ్య 10 లక్షలకు పెంచుకోవాలన్న లక్ష్యంతో ఉన్నట్టు ఓయో సీఈఓ (భారత్, దక్షిణాసియా) ఆదిత్య ఘోష్ తెలిపారు. ఏడాది లేదా ఏడాదిన్నర కాలంలో దీన్ని చేరుకోవచ్చని ఆయన చెప్పారు. ఈ స్థాయికి చేరుకుంటే ప్రపంచంలోనే నెంబర్ వన్ స్థానంలో నిలిచే అవకాశం ఉంటుందని తెలిపారు. ప్రస్తుతం ఓయో మూడో స్థానంలో ఉందన్నారు. 2023 నాటికి 25 లక్షల గదులను లక్ష్యంగా పెట్టుకున్నట్టు కంపెనీ ప్రమోటర్ రితేష్ అగర్వాల్ తెలిపారు. ప్రస్తుతం ప్రపంచవ్యాప్తంగా 13 వేలకు పైగా ఫ్రాంచైజీలు, లీజ్డ్ హోటళ్లు, 4.50 లక్షలకు పైగా గదులు కంపెనీ వద్ద ఉన్నాయి. ప్రతి నెలకు 64 వేలకు పైగా గదులను కంపెనీ జత చేసుకుంటోంది.

మళ్లీ తగ్గిన ప్యాసెంజర్ వాహనాల అమ్మకాలు

న్యూఢిల్లీ: దేశీయంగా ప్యాసెంజర్ వాహనాల (పీవీ) అమ్మకాలు తగ్గుతూనే ఉన్నాయి. గత డిసెంబరులోనూ పీవీల అమ్మకాలు తగ్గాయి. దీంతో జూలై నుంచి ఐదు నెలల్లో అమ్మకాలు తగ్గినట్టయింది. భారత ఆటోమొబైల్ తయారీదారుల సంఘం (సియామ్) విడుదల చేసిన వివరాల ప్రకారం.. గత డిసెంబరు నెలలో ప్యాసెంజర్ వాహనాల అమ్మకాలు 2,38,692 యూనిట్లుగా ఉన్నాయి. 2017 డిసెంబరులో 2,39,723 పీవీలు అమ్ముడయ్యాయి. దేశీయంగా కార్ల అమ్మకాలు డిసెంబరు నెలలో క్రితం ఏడాది ఇదే నెలతో పోల్చితే 2.01 శాతం తగ్గి 1,58,338 యూనిట్ల నుంచి 1,55,159 యూనిట్లకు చేరాయి. 2018 నవంబరులో పీవీల అమ్మకాలు 3.43 శాతం తగ్గాయి. గత జూలై, ఆగస్టు, సెప్టెంబరులో పీవీల అమ్మకాలు వరుసగా 2.71 శాతం, 2.46 శాతం, 5.61 శాతం క్షీణించాయి. అక్టోబరులో మాత్రం 1.55 శాతం పెరగడంతో అమ్మకాల్లో వరుస క్షీణతకు అడ్డుకట్టపడినట్టయింది. పండగల సీజన్‌లో అనుకున్న స్థాయిలో అమ్మకాలు జరగని కారణంగా డీలర్ల వద్ద నిల్వలు పేరుకుపోయాయని, ఈ నేపథ్యంతో ఆటో కంపెనీలు సర్దుబాటు చేస్తున్నాయని సియామ్ ప్రెసిడెంట్ రాజన్ వధేరా తెలిపారు. ఇంతకు ముందు ఇన్వెంటరీ స్థాయిలు 45-50 రోజుల వరకు ఉండేదని, ఇప్పుడు 30-35 రోజులకు తగ్గినట్టు ఆయన చెప్పారు. అధిక ఇంధన ధరలు, ఫైనాన్స్ కొరత తదితర అంశాలు మూడో త్రైమాసికంలో అమ్మకాలు తగ్గడానికి కారణమైనట్టు ఆయన తెలిపారు.

సన్నగిల్లిన వ్యాపార విశ్వాసం

ఎన్నికల ఫలితాలపై ఆందోళన

న్యూఢిల్లీ: వచ్చే లోక్‌సభ ఎన్నికల ఫలితాలు, ఆర్థిక సంస్కరణల కొనసాగింపుపై వ్యాపార, పారిశ్రామిక వర్గాలు ఆందోళన చెందుతున్నాయి. దీంతో ఈ సంవత్సరం జనవరి-మార్చి త్రైమాసికం వ్యాపార అవకాశాలపై ఈ వర్గాలు ఏ మాత్రం ఆశాజనకంగా లేవు. డన్ అండ్ బ్రాడ్‌స్ట్రీట్ (డీ అండ్ బీ) అనే ఒక అంతర్జాతీయ సంస్థ తన తాజా నివేదికలో ఈ విషయం పేర్కొంది. ఈ సంస్థ ప్రతి మూడు నెలలకు, దీనిపై ఒక నివేదిక విడుదల చేస్తుంటుంది. జనవరి-మార్చి 2019 త్రైమాసికానికి సంబంధించిన వ్యాపార విశ్వాసంపై ఈ సంస్థ విడుదల చేసిన 'ది డన్ అండ్ బ్రాడ్‌స్ట్రీట్ కాంపోజిట్ బిజినెస్ ఆప్టిమిజం ఇండెక్స్' 81 నుంచి 73.8 శాతానికి పడిపోయింది. నికర లాభాలు, కొత్త ఆర్డర్లు, అమ్మకాల పరిమాణం, నిల్వలు (ఇన్వెంటరీ), అమ్మకం ధర, నియమించిన ఉద్యోగుల సంఖ్య ఆధారంగా డీ అండ్ బీ ఈ నివేదిక రూపొందిస్తుంది. ఇందులో నియమించే ఉద్యోగుల సంఖ్య విషయంలో మాత్రమే, గత ఏడాది నాలుగో త్రైమాసికం (అక్టోబరు-డిసెంబరు 2018)తో పోలిస్తే, ఈ ఏడాది మొదటి 3 నెలల్లో 7 శాతం వృద్ధి రేటు కనిపించింది. మిగతా ఐదు విషయాల్లో వ్యాపార విశ్వాసం సన్నగిల్లింది. సార్వత్రిక ఎన్నికల తర్వాత కొత్త ప్రభుత్వం ప్రకటించే పూర్తి స్థాయి బడ్జెట్‌పైనా వ్యాపార, పారిశ్రామికవర్గాల్లో అనిశ్చితి నెలకొంది. అమెరికాతోపాటు క్షీణిస్తున్న అంతర్జాతీయ ఆర్థిక వృద్ధి రేటు భారత కార్పొరేట్ రంగాన్ని భయపెడుతోంది.

మళ్లీ అగ్రస్థానంలోకి..!



- శాంసంగ్ వ్యూహాత్మక అడుగులు
- స్మార్ట్‌ఫోన్ల మార్కెట్లో 'ఎం' సీరిస్ ఫోన్లు
- దేశీయ విపణి కోసమే అభివృద్ధి
- ధర శ్రేణి రూ. 10,000-20,000
- ఈ నెల 28న విడుదల..ఆన్‌లైన్‌లోనే విక్రయం

గెలాక్సీ ఎం20లో 5,000 ఎంఏహెచ్, ఎం10లో 3,500 ఎంఏహెచ్ బ్యాటరీ ఉంటుంది.

గెలాక్సీ ఎం10,ఎం20 ఫోన్లను రెండు కెమెరాలతో విడుదల చేస్తున్నారు. ఎం30లో మూడు కెమెరాలు ఉంటాయి.

న్యూఢిల్లీ: భారత స్మార్ట్ ఫోన్ల మార్కెట్‌లో మళ్లీ అగ్రస్థానాన్ని చేజిక్కించుకునేందుకు శాంసంగ్ సిద్ధమవుతోంది. అందే బాటు ధరలో స్మార్ట్ ఫోన్లను ప్రవేశపెట్టి కొనుగోలుదారులను ఆకర్షించాలని భావిస్తోంది. కొంత కాలం క్రితం వరకూ స్మార్ట్ ఫోన్ల మార్కెట్లో అగ్రస్థానంలో కొనసాగిన శాంసంగ్ ఆ స్థానాన్ని షామీకి కోల్పోయిన విషయం తెలిసిందే. భారత మార్కెట్లో మళ్లీ పట్టు సాధించేందుకు అందుబాటు ధరల్లో సరికొత్త స్మార్ట్‌ఫోన్‌ను విడుదల చేసేందుకు రెడీ అవుతోంది. మార్కెట్‌లోకి 'గెలాక్సీ ఎం' సిరీస్ స్మార్ట్‌ఫోన్లను విడుదల చేయనున్నట్లు ప్రకటించింది. భారత మార్కెట్ కోసమే ఈ స్మార్ట్‌ఫోన్‌ను ప్రత్యేకంగా రూపొందించినట్లు శాంసంగ్ వెల్లడించింది. గెలాక్సీ ఎం సిరీస్ స్మార్ట్‌ఫోన్ల ధర రూ.10,000 నుంచి రూ.20,000 వరకూ ఉంటుంది. గెలాక్సీ ఎం10, ఎం20, ఎం30 పేర్లతో కొత్త ఫోన్లను విడుదల చేస్తున్నట్లు కంపెనీ వెల్లడించింది.

రెండంకెల వృద్ధి లక్ష్యం

భారత స్మార్ట్‌ఫోన్ మార్కెట్లో మళ్లీ రెండంకెల వృద్ధి సాధించాలని భావిస్తున్న కంపెనీ 'ఎం' సీరిస్ ఫోన్లు ఇందుకు దోహదం చేయగలవని ఆశిస్తోంది. కొత్త ఫోన్లను ఈ నెల 28న విడుదల చేయనున్నట్లు శాంసంగ్ ఇండియా సీనియర్ వైస్ ప్రెసిడెంట్ అసిమ్ వార్సి వెల్లడించారు. ఈ ఫోన్లను కేవలం ఆన్‌లైన్ ద్వారానే విక్రయించనున్నట్లు ఆయన చెప్పారు. తొలుత శాంసంగ్ వెబ్‌సైట్, ఈ-కామర్స్ పోర్టల్ అమెజాన్ ద్వారా విక్రయించనున్నామని, ఆ తర్వాత ఇతర ఆన్‌లైన్ ప్లాట్‌ఫామ్స్‌లోనూ అందుబాటులోకి వస్తాయన్నారు. మిలీనియల్స్, భారత మార్కెట్ కోసమే ఈ ఫోన్‌ను ప్రత్యేకంగా డిజైన్ చేసినట్లు వార్సి వివరించారు. 2019లో రెండంకెల వృద్ధిని సాధించేందుకు ఇది దోహదపడుతుందని భావిస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు.

వినియోగదారుల అవసరాలే ముఖ్యం

2019లో గెలాక్సీ ఎం సీరిస్‌తో భారత మార్కెట్లోకి సరికొత్త ఉత్పత్తిని ప్రవేశపెడుతున్నామని అసిమ్ వార్సి తెలిపారు. ఈ స్మార్ట్‌ఫోన్ కోసం పెట్టుబడులతో పాటు ప్లాంట్, ఎక్స్‌పీరియన్స్ సెంటర్ల విస్తరణను చేపట్టినట్లు ఆయన చెప్పారు. భారతీయ వినియోగదారుల అవసరాలే శాంసంగ్‌కు ముఖ్యమని, అందుకనుగుణంగానే దృష్టి పెడతామని తెలిపారు. ఈ-కామర్స్ కంపెనీల కోసం రూపొందించిన కొత్త నిబంధనలకు అనుగుణంగానే ఆన్‌లైన్‌లో ఉత్పత్తుల విక్రయాన్ని చేపట్టినట్లు వివరించారు. ఈ నిబంధనలు ఫిబ్రవరి 1 నుంచి అమలులోకి రానున్నాయి. ఆన్‌లైన్ మార్కెట్లో ఫోన్లను విక్రయిస్తూ.. వినియోగదారులను షామీ ఆకర్షిస్తోంది.

ఐటీ పరిమితి రూ. 5 లక్షలకు పెంపు?

- మధ్యతరగతికి మోదీ మెగా రాయితీ!
- తాత్కాలిక బడ్జెట్‌లో ప్రకటించే అవకాశం




న్యూఢిల్లీ: మధ్య తరగతి, ఉద్యోగ వర్గాలను ప్రసన్నం చేసుకునేందుకు ప్రధాని నరేంద్ర మోదీ మరో భారీ ఆలోచన చేస్తున్నట్లు సమాచారం. ఈ వర్గాలకు ఆదాయపు పన్ను పరిమితిని ప్రస్తుతం ఉన్న 2.5 లక్షల నుంచి రూ 5 లక్షలకు పెంచాలని యోచిస్తున్నారు. పెద్ద నోట్ల రద్దు వల్ల దెబ్బతిన్న ఈ వర్గాలకు ఈ ఉపశమనం కలగజేస్తేనే ఎన్నికల్లో వారి నుంచి ప్రతికూలత రాకుండా తట్టుకోగలమని అభిప్రాయపడుతోంది. ఫిబ్రవరి 1న ఆర్థిక మంత్రి అరుణ్ జైట్లీ ప్రవేశపెట్టబోయే ఓటాన్ అకౌంట్లో ఇందుకు సంబంధించిన ప్రతిపాదన వెలువడుతుందని విశ్వసనీయవర్గాలంటున్నాయి. ఐటీ పరిమితి పెంపుతో పాటు మెడికల్ బిల్లులు, ట్రాన్స్‌పోర్టు అలవెన్సు, విద్యాఫీజులు.. మొదలైనవి పన్ను మినహాయింపు జాబితాలో యథాతథంగా కొనసాగించాలని కూడా ప్రభుత్వం భావిస్తున్నట్లు కథనం. తాత్కాలిక బడ్జెట్లో భారీ వరాలను ప్రకటించడం ఔచిత్యం కాకపోయినప్పటికీ ఎన్నికల సమయంలో బీజేపీ ఎలాంటి రిస్క్ తీసుకోదల్చుకోలేదని ఉన్నతస్థాయి వర్గాలంటున్నాయి. మధ్యతరగతి అనేది బీజేపీకి ఉన్న అతి పెద్ద ఓటుబ్యాంకనీ, 10 శాతం ఈబీసీ రిజర్వేషన్ల కల్పన ఒక్కటే సరిపోదనీ, పూర్తిగా సంతృప్తి పర్చాలంటే మెగా రాయితీ ఇవ్వాల్సిందేనని భావిస్తున్నట్లు చెబుతున్నారు. అయితే ఈ రెట్టింపు చేయడానికి ఒకే ఒక ఇబ్బంది.. మరో నెల రోజుల్లో రాబోయే ప్రత్యక్ష పన్నుల కోడ్ (డీటీసీ). దీనికి సంబంధించిన నివేదిక ఫిబ్రవరి 28న ప్రవేశపెట్టనున్నారు. దానికి ముందే పన్ను రేట్లను మారిస్తే అది వివాదం రేపుతుందని అంటున్నారు. ఆదాయాన్నీ, పన్ను విధానాన్నీ పూర్తిగా పునర్నిర్వచించేది ఈ డీటీసీ. మరింత మందిని పన్ను పరిధిలోకి తేవడంతో పాటు వివిధ వర్గాల పన్ను చెల్లింపుదారులకు సమన్యాయం చేయడం దీని లక్ష్యం. ఇంతవరకూ రూ 2.5 లక్షల దాకా పన్నులేదు. రూ 2.5 లక్షల నుంచి 5 లక్షల దాకా 5 శాతం, 5 నుంచి 10లక్షల ఆదాయం ఉన్నవారికి 20 శాతం, 10 లక్షల పైన ఉన్నవారికి 30 శాతం పన్ను విధిస్తున్నారు.

ఎలక్ట్రానిక్స్ తయారీకి జోష్

రుణ హామీ, వడ్డీ రాయితీ!.. 2 కొత్త పథకాలు

జాతీయ విధానంలో ప్రకటించనున్న కేంద్రం



న్యూఢిల్లీ: దేశంలో ఎలక్ట్రానిక్ ఉత్పత్తుల తయారీ ప్లాంట్ల ఏర్పాటు, విస్తరణకు భారీగా ప్రోత్సాహకాలు కల్పించాలని కేంద్ర ప్రభుత్వం యోచిస్తోంది. ఈ రంగ తయారీదారులకు రూ.100 కోట్ల వరకు రుణాలపై పరపతి హామీ ఇవ్వడంతోపాటు రూ.1,000 కోట్ల వరకు రుణంపై వడ్డీ రాయితీ కూడా కల్పించాలని భావిస్తోంది. జాతీయ ఎలక్ట్రానిక్స్ విధానంలో భాగంగా 'క్రెడిట్ గ్యారంటీ ఫండ్' (సీజీఎఫ్)తో పాటు 'ఇంట్రెస్ట్ సబ్వెన్షన్ స్కీం' (ఐఎ స్‌ఎస్)లను ప్రవేశపెట్టాలని కేంద్ర ఎలక్ట్రానిక్స్, ఐటీ శాఖ ప్రతిపాదించినట్లు అధికారిక వర్గాలు తెలిపాయి. మంత్రిత్వ శాఖ ప్రతిపాదన ప్రకారం.. ఎలక్ట్రానిక్స్ ఉత్పత్తిదారులకు మంజూరైన రుణ మొత్తంలో 50 శాతం వరకు ప్రభుత్వం గ్యారంటీ ఇవ్వనుంది. ఇందుకోసం కేంద్రం తొలుత రూ.1,000 కోట్లతో ప్రత్యేక నిధిని ఏర్పాటు చేయనుందని అధికారికవర్గాలు వెల్లడించాయి ఈ ఫండ్‌కు బడ్జెట్ ద్వారా నిధులు కేటాయించడం జరుగుతుందన్నారు. ఇక ఐఎస్‌ఎస్ ద్వారా ఎలక్ట్రానిక్ ఉత్పత్తిదారులకు అంతర్జాతీయ మార్కెట్ల వడ్డీ రేటుకే దేశీయంగానూ రుణం లభించే ఏర్పాట్లు చేయాలనుకుంటున్నట్లు వారు వెల్లడించారు. ప్రస్తుతం భారత్‌లో పొందే టర్మ్ లోన్‌పై వార్షిక వడ్డీ రేటు 11-12 శాతం స్థాయిలో ఉండగా.. ఇంటర్నేషనల్ మార్కెట్లో 5-7 శాతం వడ్డీకే రుణం లభిస్తోంది. తమ ఇండస్ట్రీకి 4-6 శాతం వడ్డీ రాయితీ కల్పించాలని గత కొన్నాళ్ల నుంచి ఎలక్ట్రానిక్స్ ఉత్పత్తిదారులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నారు.

ఫాక్స్‌కాన్, ఫ్లెక్స్ వంటి అంతర్జాతీయ ఎలక్ట్రానిక్స్ మాన్యుఫాక్చరింగ్ సర్వీసెస్ కంపెనీలకు సైతం ఈ పథకాలను వర్తింపజేయనున్నట్లు తెలుస్తోంది. ఎలక్ట్రానిక్ ఉత్పత్తుల తయారీలో భారత్‌ను ప్రపంచ హబ్‌గా మార్చాలన్న ప్రధాని మోదీ ఆశయ సాధనకు ఇది సువర్ణ అవకాశమని ఇండియా సెల్యులార్ అండ్ ఎలక్ట్రానిక్స్ అసోసియేషన్ చైర్మన్ పంకజ్ మొహింద్రూ అన్నారు. దేశంలో మొబైల్ హ్యాండ్‌సెట్‌లతోపాటు ఇతర ఎలక్ట్రానిక్స్ ఉత్పత్తిదారుల పోటీ సామర్థ్యాన్ని పెంచేందుకు వడ్డీ సబ్సిడీ పథకం దోహదపడనుందన్నారు.

ఉత్పత్తుల విక్రయానికి మహిళలకు 'మార్కెట్ ప్లేస్'

న్యూఢిల్లీ: మహిళా ఔత్సాహిక పారిశ్రామికవేత్తలు, స్వయం సహాయక బృందాలు.. ఆన్‌లైన్‌లో తమ ఉత్పత్తులను విక్రయించుకునేందుకు ప్రభుత్వ ఈ-మార్కెట్‌ప్లేస్ (జీఈఎం)ను ప్రారంభించినట్లు వాణిజ్య మంత్రిత్వ శాఖ వెల్లడించింది. ప్రభుత్వ శాఖలు, ప్రభుత్వ రంగ యూనిట్లు, ఇతర ఏజెన్సీలకు ఉత్పత్తులు, సేవలు అందించేందుకు వాణిజ్య మంత్రిత్వ శాఖ జీఈఎం పేరుతో ఆన్‌లైన్ ప్లాట్‌ఫామ్‌ను నిర్వహిస్తోంది. 'వుమెనియా ఆన్ జీఈఎం' పేరుతో ఔత్సాహిక మహిళా పారిశ్రామికవేత్తలకు తోడ్పాటునందించాలని లక్ష్యంగా పెట్టుకున్నామని మంత్రిత్వ శాఖ తెలిపింది. ఔత్సాహిక మహిళా పారిశ్రామికవేత్తలు, స్వయం మహిళా బృందాలు ఉత్పత్తి చేస్తున్న హ్యాండీక్రాఫ్ట్స్, హ్యాండ్లూమ్, జౌళి, కాయిర్ ఉత్పత్తులు, గృహాలంకరణ, ఆఫీస్ ఫర్నీషింగ్ ఉత్పత్తులను నేరుగా వివిధ మంత్రిత్వ శాఖలు, డిపార్ట్‌మెంట్లు, ఇనిస్టిట్యూషన్లకు విక్రయించుకోవచ్చని పేర్కొంది. కాగా ఇప్పటి వరకు ఈ పోర్టల్‌లో 1,80,862 మంది విక్రేతలు, సర్వీస్ ప్రొవైడర్లు ఉండగా మొత్తం 7,31,431 ఉత్పత్తులను విక్రయిస్తున్నారు.


ఐసీఐసీఐ సెక్యూరిటీస్ లాభంలో క్షీణత

న్యూఢిల్లీ: డిసెంబరుతో ముగిసిన మూడో త్రైమాసికం (క్యూ3)లో ఐసీఐసీఐ సెక్యూరిటీస్ కంపెనీ నికర లాభం 34 శాతం తగ్గింది. గత ఏడాది ఇదే కాలంలో అనుబంధ కంపెనీలతో కలిపి (కన్సాలిడేటెడ్) రూ.153.9 కోట్లున్న నికర లాభం, ఈ ఆర్థిక సంవత్సరం మూడో త్రైమాసికంలో రూ.101.1 కోట్లకు పడిపోయింది. స్థూల ఆదాయం రూ.493.8 కోట్ల నుంచి రూ.404.7 కోట్లకు తగ్గింది. స్టాక్ మార్కెట్ల ఆటుపోట్లు, ఎన్‌బీఎఫ్‌సీలు ఎదుర్కొంటున్న నిధుల లభ్యత సమస్య, రెగ్యులేటరీ మార్కెట్‌లో చోటు చేసుకున్న ప్రధాన మార్పులతో మార్కెట్ దెబ్బతినడం...మూడో త్రైమాసికంలో కంపెనీ ఆదాయం, లాభాలను దెబ్బతీశాయని కంపెనీ పేర్కొంది. దీంతో బీఎస్ఈలో కంపెనీ షేరు 1.32 శాతం నష్టంతో రూ.276.05 వద్ద ముగిసింది.

8 నెలల కనిష్ఠానికి ద్రవ్యోల్బణం

డిసెంబరులో 3.8 శాతం.. వడ్డీ రేట్లు తగ్గే చాన్స్

న్యూఢిల్లీ: టోకు ధరల సూచీ (డబ్ల్యూపీఐ) ఆధారిత ద్రవ్యోల్బణం గత ఏడాది డిసెంబరు నెలలో 3.80 శాతంగా నమోదైంది. ఇది ఎనిమిది నెలల కనిష్ఠ స్థాయి కావడం విశేషం. ద్రవ్యోల్బణం తగ్గిన నేపథ్యంలో ఆర్‌బీఐ వడ్డీ రేట్లును తగ్గించవచ్చన్న అంచనాలు వెలువడుతున్నాయి. ఇంతకు ముందు గత ఏప్రిల్‌లో ద్రవ్యోల్బణం 3.62 శాతంగా నమోదైంది. ఇంధనాలు, కొన్ని ఆహార ఉత్పత్తుల ధరలు తగ్గడం వల్ల ద్రవ్యోల్బణం దిగిరావడానికి అవకాశం ఏర్పడింది. 2018 నవంబరులో డబ్ల్యూపీఐ ద్రవ్యోల్బణం 4.64 శాతంగా ఉంది. కాగా 2017 డిసెంబరులో ద్రవ్యోల్బణం 3.58 శాతంగా నమోదైంది.



రిటైల్ ద్రవ్యోల్బణం 2.19 శాతం

డిసెంబరు నెలలో రిటైల్ ద్రవ్యోల్బణం 2.19 శాతంగా నమోదైంది. ఇది 18 నెలల కనిష్ఠ స్థాయి. కూరగాయలు, పళ్లు, ఇంధన ధరల తగ్గుదలతో రిటైల్ ద్రవ్యోల్బణం మరింత దిగిరావడానికి అవకాశం ఏర్పడింది. గత నవంబరు నెలలో ఇది 2.33 శాతంగా ఉంది. ఇంతకు ముందు 2017 జూన్‌లో ద్రవ్యోల్బణం 2.51 శాతంగా నమోదైంది.

సెన్సెక్స్	నిఫ్టీ	బంగారం	వెండి	రూపాయి డాలర్	ముడి చమురు
35853.56	10737.60	32,410	39,155	70.92	60.04
↓ 156.28	↓ 57.35	↑ 180 (ముంబై 10 గ్రాములు (99.9 స్వచ్ఛత))	↑ 5	↓	↓



పీఈ, వీసీ పెట్టుబడుల రికార్డు



ముంబై : దేశంలో ప్రైవేట్ ఈక్విటీ (పీఈ), వెంచర్ క్యాపిటల్ (వీసీ) పెట్టుబడులు ఊపందుకుంటున్నాయి. ఇప్పటికే వ్యాపారంలో ఉన్న కంపెనీల ఈక్విటీలో పెట్టే పెట్టుబడులను పీఈ పెట్టుబడులని, వ్యాపార ప్రారంభ దశలో ఉన్న కంపెనీలు లేదా స్టార్టప్ కంపెనీల ఈక్విటీలో పెట్టే పెట్టుబడులను వీసీ పెట్టుబడులని అంటారు. గత ఏడాది (2018) పీఈ, వీసీ పెట్టుబడుల ద్వారా భారత కంపెనీలు రికార్డు స్థాయిలో 3,510 కోట్ల డాలర్ల పెట్టుబడులను ఆకర్షించాయి. ప్రస్తుత డాలర్-రూపాయి మారకం రేటు ప్రకారం, ఇది సుమారు రూ.2.45 లక్షల కోట్లకు సమానం. అంతకు ముందు సంవత్సరం (2017)తో పోలిస్తే ఇది 35 శాతం ఎక్కువ. ఇదే సమయంలో పీఈ, వీసీ సంస్థలు భారత కంపెనీల నుంచి గతంలో ఎన్నడూ లేని విధంగా 2,610 కోట్ల డాలర్ల (సుమారు రూ.1.82 లక్షల కోట్లు) పెట్టుబడులను వెనక్కి తీసుకున్నాయి. అంతకు ముందు మూడు సంవత్సరాల్లో వెనక్కి తీసుకున్న మొత్తం కంటే ఇది ఎక్కువ. ఫ్లిప్‌కార్ట్ ఈక్విటీలో మెజారిటీ వాటాను వాల్‌మార్ట్ సంస్థ 1,600 కోట్ల డాలర్లకు కొనుగోలు చేయడం ఇందుకు ప్రధాన కారణమని ఎర్నెస్ట్ అండ్ యంగ్ (ఈవై) సంస్థ ఒక నివేదికలో పేర్కొంది. ఈ డీల్ ద్వారా సాఫ్ట్‌బ్యాంక్, టైగర్ గ్లోబల్ వంటి పీఈ, వీసీ సంస్థలు ఫ్లిప్‌కార్ట్‌లో ఉన్న తమ పెట్టుబడులను వాల్‌మార్ట్‌కు విక్రయించి పెట్టుబడులు వెనక్కి తీసుకున్నాయి. 'పీఈ/వీసీ సంస్థల పెట్టుబడులు, వెనక్కి తీసుకోవడం (ఎగ్జిట్) పరంగా చూస్తే 2018 మంచి సంవత్సరం. గత ఏడాది ప్రారంభంలో మేము అంచనా వేసిన విధంగానే పీఈ/వీసీ సంస్థల పెట్టుబడులు, ఉపసంహరణలు 2018లో రికార్డు స్థాయికి చేరాయి' అని ఈవై సంస్థ పీఈ సేవల విభాగం భాగస్వామి హెడ్ వివేక్ సోనీ తన నివేదికలో పేర్కొన్నారు.

ఈవై నివేదికలోని ప్రధాన అంశాలు

- 2018లో 28 శాతం వృద్ధి రేటుతో 761కి పెరిగిన ఒప్పందాలు
- స్టార్టప్ కంపెనీల్లో పుంజుకున్న పీఈ/వీసీల పెట్టుబడులు
- 50 కోట్ల డాలర్లు.. అంతకు మించిన ఒప్పందాలు 12
- 100 కోట్ల డాలర్లు మించిన ఒప్పందాలు 8
- పీఈ, వీసీ పెట్టుబడుల్లో ముందున్న సాఫ్ట్‌బ్యాంక్, టెన్‌సెంట్, నాస్పర్స్
- 76 ఒప్పందాల ద్వారా 2,590 కోట్ల డాలర్ల (74 శాతం) పెట్టుబడులు
- 3 శాతం వాటా కోసం హెచ్‌డీఎఫ్‌సీలో అత్యధికంగా 170 కోట్ల డాలర్ల పెట్టుబడి
- భారత పీఈ, వీసీ మార్కెట్‌లో ఫ్లిప్‌కార్ట్-వాల్‌మార్ట్ డీల్ అతిపెద్దది

APGVB
we are with you!

ఏపీజీవీబీ లాభం
రూ.450 కోట్లు

హైదరాబాద్ (ఆంధ్రజ్యోతి బిజినెస్): ఆంధ్రప్రదేశ్ గ్రామీణ వికాస్ బ్యాంకు డిసెంబరు 31వ తేదీతో ముగిసిన త్రైమాసికంలో రూ.450.35 కోట్ల నికర లాభం ఆర్జించింది. అంతకు ముందు ఏడాది ఇదే త్రైమాసికంలో ఆర్జించిన నికరలాభం రూ.401.76 కోట్లతో పోల్చితే ఇది 12.09 శాతం అధికం. 2018 డిసెంబరు 31నాటికి బ్యాంకు నగదు నిల్వల నిష్పత్తి బలంగా 16.37 శాతం ఉంది. గత ఏడాదితో పోల్చితే సిఏఆర్ 3.94 శాతం పెరిగింది. ఇదే కాలంలో కాసా 42.15 శాతం నుంచి 43.09 శాతానికి, ఆస్తులపై రాబడి 2.25 శాతం నుంచి 2.30 శాతానికి పెరిగాయి. నికర వడ్డీ మార్జిన్ కూడా 4.34 శాతానికి చేరింది. నిధుల వ్యయం 5.24 శాతం నుంచి 5.05 శాతానికి, వ్యయ నిష్పత్తి 27.75 శాతం నుంచి 27.35 శాతానికి తగ్గాయని బ్యాంకు తెలిపింది. ఈ విభాగాలన్నింటిలోనూ ఎస్‌బీఐ నిర్వహణలోని ప్రాంతీయ గ్రామీణ బ్యాంకుల కన్నా మెరుగ్గా ఉంది. అయితే ఈక్విటీపై రాబడులు 22.21 శాతం వద్ద నిలకడగా ఉండగా రుణాలపై రాబడి 5.24 శాతం నుంచి 5.05 శాతానికి తగ్గింది. డిసెంబరు త్రైమాసికంలో బ్యాంకు డిపాజిట్లలో 7.47 శాతం, రుణాల్లో 19.06 శాతం వృద్ధి నమోదయిందని చైర్మన్ వి నర్సిరెడ్డి తెలిపారు. డిసెంబరు త్రైమాసికంలో బ్యాంకుకు వచ్చిన డిపాజిట్లు రూ.14,827.66 కోట్లు కాగా ఇచ్చిన రుణాలు రూ.15,897.88 కోట్లున్నాయి. గృహరుణాలు రూ.412.85 కోట్లకు పెరిగాయని, ఆ విభాగంలో బకాయిలు అదే తేదీ నాటికి రూ.1657.25 కోట్లకు చేరాయని ఆయన ప్రకటించారు. కాగా స్థూల ఎన్‌పీఏలు 1.39 శాతం (రూ.247.93 కోట్లు), నికర ఎన్‌పీఏలు 2.14 శాతం (రూ.286.85 కోట్లు) ఉన్నట్టు ఆయన తెలిపారు.

ఓలాలో సచిన్ బన్సల్
రూ.150 కోట్ల పెట్టుబడి

న్యూఢిల్లీ: మొబైల్ యాప్ ద్వారా టాక్సీలను బుక్ చేసుకునే సదుపాయం కల్పిస్తున్న ఓలాలో ఫ్లిప్‌కార్ట్ సహ వ్యవస్థాపకుడు సచిన్ బన్సల్ రూ.150 కోట్ల పెట్టుబడి పెట్టారు. కార్పొరేట్ వ్యవహారాల మంత్రిత్వ శాఖ వద్ద దాఖలు చేసిన వివరాల ఆధారంగా ఈ సమాచారం వెల్లడైంది. బన్సల్ పెట్టుబడులకు గాను షేర్లను కేటాయించారు. ఇ-కామర్స్ కంపెనీ ఫ్లిప్‌కార్ట్‌లో వాల్‌మార్ట్ 77 శాతం వరకు వాటా తీసుకున్న తర్వాత ఫ్లిప్‌కార్ట్ నుంచి బన్సల్ బయటకు వచ్చిన విషయం తెలిసిందే. బెంగళూరుకు చెందిన ఓలా.. అమెరికాకు చెందిన ఉబర్‌తో భారత మార్కెట్లో పోటీ పడుతోంది. కార్యకలాపాల విస్తరణ కోసం 100 కోట్ల డాలర్లు సమీకరించాలన్నది ఓలా ప్రణాళిక.

10700 వద్ద రికవరీ

టెక్ వ్యూ

నిఫ్టీ ప్రారంభంలోనే 10800 కన్నా దిగజారి డౌన్ ట్రెండ్‌ను కొనసాగించింది. 10700 వరకు దిగజారిన తర్వాత అక్కడ మైనర్ రికవరీతో ఆ స్థాయికన్నా పైన ముగిసింది. ఇది మైనర్ పాజిటివ్ ట్రెండ్ సంకేతం. ట్రెండ్‌లో సానుకూలత కోసం ఈ ప్రధాన మద్దతు స్థాయిలో కొన్ని రోజుల పాటు కన్సాలిడేట్ కావాలి. స్పష్టమైన స్వల్పకాలిక ట్రెండ్ కోసం మరో రెండు రోజుల కదలికలు అవసరం.

మంగళవారం స్థాయిలివే...

నిరోధం : 10800 మద్దతు : 10700

- మరింత బలహీనత ప్రదర్శిస్తే 10700 వద్ద బలమైన రికవరీ సాధించి తీరాలి. అంతకన్నా దిగజారితే మైనర్ బలహీనత మరింతగా కొనసాగుతుంది. ప్రధాన మద్దతు స్థాయి 10500. ఇక్కడ స్వల్పకాలిక కన్సాలిడేషన్ ఉండవచ్చు.
- రికవరీ సాధించినట్టయితే మరింత అప్‌ట్రెండ్‌లో పురోగమించడానికి ప్రధాన నిరోధం 10800 కన్నా పైన క్లోజ్ కావాలి.
- బ్యాంక్ నిఫ్టీ కూడా 27200 వద్ద మైనర్ రికవరీ సాధించినా బలంగా నిలదొక్కుకోలేకపోయింది.

■ వి.సుందర్ రాజా

ద్వితీయార్ధం నిస్తేజం

ఆస్ట్రో వ్యూ

తిథి : పుష్య శుక్ల నవమి
నక్షత్రం : అశ్విని/భరణి

రోహిణి, హస్త, శ్రవణం నక్షత్ర జాతకులు, వృషభ, కన్యా రాశుల వారు అప్రమత్తంగా ఉండాలి.

నిఫ్టీ : 10737.60 (-57.35)

ట్రెండ్ మార్పు వేళలు : 1.54

ధోరణి: నిఫ్టీ ఫ్యూచర్స్ నిస్తేజంగా ప్రారంభమై 10 గంటల నుంచి 11.45 వరకు మెరుగ్గా ట్రేడయి 1.15 నుంచి చివరి వరకు నిస్తేజంగాను ట్రేడయ్యే ఆస్కారం ఉంది.

ట్రేడింగ్ వ్యూహం: నిఫ్టీ ఫ్యూచర్స్ 10 గంటల సమయానికి ప్రారంభ స్థాయి/సగటు (ఎటిపి) కన్నా పైన ట్రేడవుతుంటే తగు స్టాప్‌లాస్‌తో లాంగ్ పొజిషన్లు తీసుకుని 11.45 సమయానికి క్లోజ్ చేసుకోవాలి. 1.30 తర్వాత ఎటిపి కన్నా దిగువకు వస్తే షార్ట్ పొజిషన్లు తీసుకుని ముగింపు సమయంలో క్లోజ్ చేసుకోవలసి ఉంటుంది.

నిరోధం : 10775, 10810


మద్దతు స్థాయిలు : 10695, 10660

ఇంట్రాడే ట్రేడింగ్‌కు ప్రారంభ స్థాయి కీలకం. అంతకన్నా దిగువన మాత్రమే షార్ట్ పొజిషన్లు శ్రేయస్కరం.

గమనిక : ఇది పూర్తిగా ఆస్ట్రోటెక్నికల్ అంశాల ఆధారంగా ఇచ్చిన సూచన. మార్కెట్ వాస్తవిక కదలికల ఆధారంగా నిర్ణయాలు తీసుకోవాలి.

■ డా.భువనగిరి అమరనాథశాస్త్రి
www.thefinanciala strologer.blogspot.in

బులియన్



బంగారం (10 గ్రాములు)	హైదరాబాద్	విజయవాడ	విశాఖపట్నం	ప్రొద్దుటూరు	చెన్నై
24 క్యారెట్లు	33,430	---	---	32,700	32,350
క్రితం ముగింపు	33,130	---	---	32,600	32,160
22 క్యారెట్లు	30,870	---	---	30,280	30,880
క్రితం ముగింపు	30,670	---	---	30,250	30,690
వెండి (కిలో)	40,300	---	---	40,200	42,600
క్రితం ముగింపు	40,100	---	---	40,100	42,700

రిటైల్ (ఒక గుడ్డు) ధర రూ. 4.95 — నెక్ (100 గుడ్లు)



హైదరాబాద్	433	చిత్తూరు	443
వరంగల్	435	చెన్నై	450
విజయవాడ	443	నమక్కల్	435
గోదావరి	443	బెంగళూరు	445
విశాఖపట్నం	445	ముంబై	483

ఫామ్‌గేట్ ధర (కిలో) రూ. — వెన్‌కాబ్ బ్రాయిలర్ చికెన్



హైదరాబాద్	87	విజయవాడ	89
కరీంనగర్	88	గుంటూరు	90
వరంగల్	87	ఒంగోలు	91
మహబూబ్‌నగర్	87	చిత్తూరు	91
కర్నూలు	87	నెల్లూరు	91
విశాఖపట్నం	86	అనంతపురం	83
గోదావరి	86		

భెల్‌కు రూ.565 కోట్ల
సింగరేణి ఆర్డర్

న్యూఢిల్లీ : తెలంగాణలో సోలార్ ఫొటోవోల్టాయిక్ విద్యుత్ ప్లాంట్లు ఏర్పాటు చేయడానికి సింగరేణి కాలరీస్ కంపెనీ నుంచి ప్రభుత్వ రంగంలోని భెల్‌కు రూ.565 కోట్ల ఆర్డర్ లభించింది. ఇపిసి విధానం కింద ఈ పవర్ ప్లాంట్లు రామగుండం (50 మెగావాట్లు), ఇల్లందు (39 ఎండబ్ల్యు), మణుగూరు (30 ఎండబ్ల్యు), పెగడపల్లి (10 ఎండబ్ల్యు) వద్ద ఏర్పాటు చేయాల్సి ఉంటుందని భెల్ తెలిపింది. ఈ ఆర్డర్‌తో సోలార్ విభాగంలో చేతిలో ఉన్న ఆర్డర్ల పరిమాణం 710 మెగావాట్లకు చేరినట్టు భెల్ ప్రకటించింది.

కోరమాండల్ ఇంటర్నేషనల్

హైదరాబాద్: కోరమాండల్ ఇంటర్నేషనల్ బోర్డు ఈ నెల 21 సమావేశం కానుంది. ఈ సమావేశంలో 2018-19 సంవత్సరానికి మధ్యంతర డివిడెండును చెల్లించే అంశాన్ని పరిశీలించనుంది.

దెబ్బతీసిన ఐఐపీ

సెన్సెక్స్ 150 పాయింట్లు, నిఫ్టీ 57 పాయింట్ల నష్టం

ముంబై: దేశీయ స్టాక్ మార్కెట్లో నష్టాల పరంపర కొనసాగుతూనే ఉంది. పారిశ్రామికోత్పత్తి (ఐఐపీ) గణాంకాలు నిరుత్సాహపూరితంగా ఉండటం, ఆసియా మార్కెట్లలో బలహీనమైన ట్రెండ్ కారణంగా దేశీయ స్టాక్ మార్కెట్లు సోమవారం నష్టాల్లో ముగిశాయి. విదేశీ ఇన్వెస్టర్లు.. పెట్టుబడులకు దూరంగా ఉండటంతో సోమవారం మార్కెట్లు పూర్తిగా ఆటుపోట్లలోనే సాగాయి. దీంతో బీఎస్ఇ సెన్సెక్స్ 156.28 పాయింట్ల (0.43 శాతం) నష్టంతో 35853.56 పాయింట్ల వద్ద క్లోజవగా ఎన్ఎస్ఈ నిఫ్టీ 57.35 పాయింట్లు (0.53 శాతం) నష్టపోయి 10737.60 పాయిం్ల వద్ద ముగిసింది. తృతీయ త్రైమాసికంలో ఐటీ, బ్యాంకులు మిశ్రమ ఫలితాలను ప్రకటిస్తుండటం దేశీయ మార్కెట్లపై ప్రభావం చూపిస్తోందని, ఇదే సమయంలో ఐఐపీ గణాంకాలు, ప్రపంచ ఆర్థిక వ్యవస్థలో మందగమనం వంటి అంశాలు కూడా సెంటిమెంట్‌ను దెబ్బకొడుతున్నాయని జియోజిత్ ఫైనాన్షియల్ సర్వీసెస్ రీసెర్చ్ హెడ్ వినోద్ నాయర్ అన్నారు. ఇదే సమయంలో విదేశీ సంస్థాగత పెట్టుబడిదారులు (ఎఫ్ఐఐ) అమ్మకాలకే మొగ్గు చూపుతుండటంతో మార్కెట్లు కన్సాలిడేషన్ దిశగా సాగుతున్నాయని చెప్పారు. కాగా రూపాయి మరింత పతనంకావటం, చమురు ధరలు మళ్లీ పెరుగుతుండటం కూడా ప్రభావాన్ని చూపిస్తున్నాయని ఎమ్‌కే వెల్త్ మేనేజ్‌మెంట్ హెడ్ రీసెర్చ్ జోసఫ్ థామస్ తెలిపారు.

బ్లూచిప్ షేర్లన్నీ నష్టాల్లోనే..

సెన్సెక్స్ 30 షేర్లలోని ఎల్ అండ్ టీ, ఇండస్ఇండ్ బ్యాంక్, పవర్‌గ్రిడ్, ఎన్‌టీపీసీ, టీసీఎస్, ఐసీఐసీఐ బ్యాంక్, యాక్సిస్ బ్యాంక్, హీరో మోటోకార్ప్, భారతి ఎయిర్‌టెల్, ఎస్‌బీఐ షేర్లు 2.64 శాతం వరకు నష్టపోయాయి. డిసెంబరు త్రైమాసికంలో డీమార్ట్‌ను నిర్వహిస్తున్న ఎవెన్యూ సూపర్‌మార్ట్స్ ఆకట్టుకోకపోవటంతో సోమవారం బీఎస్ఈలో కంపెనీ షేరు 11 శాతానికి పైగా నష్టపోయింది. ఇంట్రాడేలో 11.65 శాతం తగ్గిన ఎవెన్యూ షేరు చివరకు 11.04 శాతం నష్టంతో రూ.1395.75 వద్ద క్లోజైంది.



జెట్ ఎయిర్, యెస్ బ్యాంక్ దూకుడు

రిజొల్యూషన్ ప్రణాళిక దాదాపు ఖరారు కావచ్చిందన్న వార్తలతో జెట్ ఎయిర్‌వేస్ షేరు దూసుకుపోయింది. బీఎస్ఈలో ఒక దశలో 17.15 శాతం లాభంతో రూ.297 స్థాయిని తాకి చివరకు 16.13 శాతం లాభపడి రూ.294.40 వద్ద స్థిరపడింది. ఎన్ఎస్ఈలో కూడా జెట్ షేరు 15.37 శాతం లాభంతో రూ.293.40 వద్ద క్లోజైంది. యెస్ బ్యాంక్ సీఈఓగా రజత్ మోంగాను షార్ట్‌లిస్ట్ చేశారన్న వార్తలతో బ్యాంక్ షేరు 6.22 శాతం పెరిగి రూ.195.40 వద్ద ముగిసింది.

ఇన్ఫీకి బైబ్యాక్ జోష్

ఇన్ఫోసిస్ షేర్ల బైబ్యాక్‌ను చేపడుతున్నట్లు ప్రకటించటంతో స్టాక్ మార్కెట్లో షేరు బాగా లాభపడింది. బీఎస్ఈలో 2.52 శాతం లాభపడి రూ.700.90 వద్ద క్లోజవగా ఎన్ఎస్ఈలో 2.60శాతం లాభంతో రూ.701.30 వద్ద ముగిసింది.

బీఎస్ఈలో తెలుగు రాష్ట్రాల కంపెనీల షేర్లు

ACI INFOCOM .65(.65)1201	BAMBINO AGRO 198.45(198.75)211	CYIENT 602.75(596)26924	GAYATRI PROJ 172.85(171.8)4320	KAVERI SEED 558.75(557.4)15486	N C L IND. 128.35(129.25)959	PENNAR STEEL 38.8(39.6)11731	SAVEN TECHNO 29.55(29.9)51917	USHER AGRO 2.2(2.2)5000
AGRO TECH FO 615.1(600.25)4006	BARTRONICSIN 7.29(7.3)9026	DANLAW TECH. 99.95(103.65)828	GENNEX LAB 3.64(3.61)14215	KCP LTD 89.45(89.85)1256	NACLIND 27.6(27.9)2646	PHYTOCHEM I. 40.85(44.7)408	SMPL .44(.42)700	VICEROY HOTE 4.55(4.75)27515
AISHWARYA TE 2.9(2.8)1875	BCG 3(3.32)136989	DECAN CEMENT 385.5(390.05)11	GMR INFRASTR 16.4(16.7)551103	KERNEX MICRO 25.6(24.4)1697	NATCO PHARM 684.2(687.35)3020	PITTIENG 63.15(64.25)12820	SMS PHARMACE 71.75(72.15)1690	VIJAY TEXTIL 42.85(44.85)5377
ALPHAGEO (I) 473.3(464)672	BHAGIRA.CHEM 428.4(427.1)682	DHAN ROTO SP 29.95(29)374	GODAVARI DRU 23.35(22.7)758	KNR CONST 214.9(214.45)5588	NCC 88.8(92.15)815397	POKARNA LTD 160.35(156.35)1148	SREE RAYALA 157.8(159.55)625	VIMTA LABS 294.1(300.3)6353
ALU FLUORIDE 115.7(119.35)3363	BHAGYA INL 36(34.95)4156	DIAMONPOWER 1.42(1.44)1031	GOLDSTONE EN 15.45(15.65)207	KREBS BIOCHM 112.8(110.35)1013	NEHA INTER. 4.19(4.2)2151	PRAJAY ENGS. 8.6(8.52)4122	STEEL EXCH 14.5(14.6)38	VIRAT CRANE 33.25(35.95)737
AMAR RAJA BA 762.45(756.1)22070	BHARATFIN 941.3(965.7)13313	DIVI'S LAB. 1528.15(1504.35)31660	GRANULES (I) 87.85(89.85)21980	LOKESH MACH 44.35(45.2)1029	NETTLINX LTD 50.95(51.8)8062	PREMIER EXPL 238.7(236.95)1002	SURANATP 4.65(4.61)6750	VIRINCHI 77.9(80.9)7898
ANDHRA BANK 29.35(29.5)9380	BNR UDYOG 16(15.91)79	DIVYA.GRANIT 85.5(84.4)9575	GVK POWERINF 7.55(7.7)77868	LOTUS CHOC 24(23.55)1499	NEULAND LAB. 509.6(510.75)409	PRSMJOHNSN 84.45(86)19498	SURYACHAKRA .33(.34)8101	VISAKA IND. 424.25(439.25)1982
ANDHRA CEMEN 5.89(5.86)5134	CAMBRIDGE 45.45(43.9)543	DQ ENT 8.03(8.3)14793	HBL P SYS 28.65(28.3)23174	MADHUCON PRJ 6.41(6.63)1920	NIHAR INFO 14.5(13.99)160	RAIN 117.15(116.75)62853	SURYAMBA SP 70(70)5	VISTA PHARMA 28.9(27.75)9697
ANDHRA PETRO 63.8(65.45)118795	CCHHL 7.3(7.4)3869	DR.REDDY'S 2582.05(2589.8)15279	HERITGFOOD 523.9(520.8)128	MOLD-TEK TEC 43.5(44)120	NILE LTD. 373(371.7)576	RAJ PACKAGIN 27(27)23	SURYLAK.COTT 42.6(43)2785	VIVIMED LABS 34.3(34.5)12144
ASTRA MICRO 83.55(83.45)24975	CCL PRODUCTS 266.55(268.9)68779	EMPEE SUGARS 1.31(1.31)1055	HIND.FLUROCA 15(15.65)956	MOSCHIP SEMI 24.95(23.95)70981	NTL 1.26(1.2)7004	REG.CERAMIC 4.5(4.29)340	SUVEN LIFE S 218.65(224.4)27233	VST INDUS. 3206.65(3189.5)369
AUROB.PHARMA 770.35(769.8)390091	CELESTIAL 8.12(8.24)6904	EVEREST ORG. 121.85(115.1)9355	INCAP LTD. 38(40)1325	MSR INDIA 11.28(11.77)9559	OIL COUNTRY 15.6(15.7)3158	RESTILE CER. 3.91(3.67)20120	TAJ GVK HOTL 180.15(181.55)1393	WATERBASE 162.4(159.75)45321
AVANTEL LTD 231.45(231.05)1784	CIL SECURITS 16.4(17.7)414	FACOR ALLOYS 1.99(1.94)56793	IPAPPM 443.9(450.9)3386		OLECTRA 232.4(227.35)11932	SAGAR CEM. 646.65(642.7)118	TANLA 28.9(30.15)33448	XLENERGY 1.1(1.05)1005
AVANTI FEEDS 372.4(376.2)12908	COROM INTER 454.9(462.9)3369	FIRSTOBJ 12(12.4)2744	IVRCL LTD .98(.99)43455		PADMALAYA TE 2.37(2.45)1307	SAMKRG PIST. 190.45(190.25)1295	TRANSCORP IN 23(22.1)329	ZEN TECH 78.85(75.85)7077
B.N.RATHI SE 28(26.45)20	CUBEX TUBING 13.45(14.12)69	GATI LTD. 81.95(81.4)45467	KAKATIYA CEM 197.1(195.95)6538		PALRED 39.15(40.4)526	SANGHI IND. 59.8(60.2)2630	TRANSGENE BI 4.48(4.27)15690	ZENOTECH 35.5(35.3)1266
BALAJI AMINE 440.5(441.9)1147	CYBERMATE 2.05(2.14)26344	GAYATRI BIO 2.69(2.82)50	KALLAM 18.45(18.65)7116		PANYAM CEMEN 13.33(13.3)650	SATVAH.ISPAT 9.2(9.21)301	TRANSPORT CO 299.3(303.35)70811	

ఎన్ఎస్ఈ-500

షేర్ల ప్రస్తుత, క్రితం ముగింపు ధరలు, వాణిజ్య పరిమాణం వరుసగా

NSE

AARTIDRUGS 619.75(605.6)139082	BHARTIARTL 331.6(335.1)3311854	EIHOTEL 182.1(184.3)48952	HFCL 24.55(24.7)6250759	JISLJALEQS 64.35(66.9)4025212	MRPL 69.3(70.6)1004087	[illegible]	RELIANCE 1096.8(1098.05)4111782	TATAGLOBAL 213.5(211.9)1036107
AARTIIND 1562.5(1549.7)80235	BHEL 67.8(68.55)4735962	ELECTCAST 21.1(21.1)60451	[illegible]	JKCEMENT 715(700.15)10398	MTNL 14.75(15.15)1079924	[illegible]	RELINFRA 306.3(307.7)2824338	TATAMOTORS 182.4(180.3)18935120
ABAN 74.45(75.6)333809	BIOCON 645.5(642.5)1857352	ELGIEQUIP 258.05(261.05)27064	[illegible]	JKIL 127.25(127.15)357101	MUTHOOTFIN 531.65(537.95)613762	[illegible]	RENUKA 10.95(11.15)331784	TATAMTRDVR 96.4(95.8)1969605
ABB 1307.35(1345.6)108921	BIRLACORPN 545.4(559.15)19115	EMAMILTD 426.7(433.05)500904	[illegible]	JKLAKSHMI 297.75(288)40243	NATCOPHARM 685.5(689.65)102838	[illegible]	REPCOHOME 422.9(434.25)665306	TATAPOWER 74.3(75)3702534
ABFRL 215.2(207.25)1102107	BLISSGVS 165.8(167.45)652434	ENGINERSIN 121.75(123.35)813147	[illegible]	JKTYRE 99.9(101)295004	NATIONALUM 61.45(63.2)2935255	[illegible]	RIIL 329.4(335.55)89877	TATASPONGE 780.8(816.25)284191
ABGSHIP 1.9(1.95)18655	BLUEDART 3270.35(3252.65)1141	EROSMEDIA 83.2(84.65)235208	[illegible]	JMFINANCIL 88.95(90.55)551400	NAUKRI 1640.3(1595.55)297706	[illegible]	RKFORGE 515.85(514.9)15772	TATASTEEL 470.85(474.2)5889917
ACC 1459.6(1458.65)326989	BLUESTARCO 607.55(609.9)27077	ESCORTS 753.05(753.55)1207539	[illegible]	JPASSOCIAT 7.2(7.35)7936785	NAVKARCORP 52.9(52.6)292025	[illegible]	RNAVAL 13.35(13.55)562386	TATASTLBSL 37.1(38.1)437819
ADANIENT 148.35(151.5)2624582	BOMDYEING 118.6(118.15)907304	ESSDEE 17.7(18.6)25293	[illegible]	JPINFRATEC 3.65(3.7)925696	NCC 88.75(92.15)8964184	[illegible]	ROLTA 7.55(7.8)1303912	TBZ 63.5(64.7)32029
[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]



సంప్రదాయ వస్త్రాలు ధరించి, చేతిలో చిడతలు, భుజాన తంబూరా, నెత్తిన అక్షయ పాత్ర, మెడలో తులసిమాలతో దర్శనమిచ్చే హరిదాసులు సంక్రాంతి కళను తమ వెంట తీసుకొచ్చేవారు. తెలవారకముందే..సంక్రాంతి సూరీడిని నిద్రలేపి, గొబ్బిమ్మలతో అలంకరించిన లోగిళ్లలో ప్రత్యక్షమయ్యేవారు. శ్రీమద్రమా రమణ గోవిందో హరి.....హరిలో రంగ హరి.....అంటూ భూపాలరాగంలో హరినామ సంకీర్తనలతో గ్రామానికి మేలుకొలుపు పాడేవారు. ఇప్పుడూ అదే సంప్రదాయమూ, అవే సంకీర్తనలూ వినపడుతున్నా.. హరిదాసులు మాత్రం ట్రెండు మార్చారు.

మోడ్రన్ హరిదాసులు

బైకులపై లోగిళ్లలోకి.. మైకుల్లో సంకీర్తనలు.. వేషమూ, పద్ధతీ అదే

కాలంతో పాటు వేగం పెంచడానికి యత్నం.. పండగలో కొత్త సందడి.. 'తూర్పు'లోనే 50మంది

(ఆంధ్రజ్యోతి-రాజమహేంద్రవరం)

హరిదాసులు ఒకనాడు పాదాల గజ్జెల చప్పుళ్లతో తమ ఉనికి తెలియజేస్తే.. ఇప్పుడు మోటారు బైకు శబ్ధంతో తమ రాకను చేరవేస్తున్నారు. సంకీర్తనలను పాడటం కాకుండా బైకుకు తగిలించిన మైకుల ద్వారా వినిపిస్తున్నారు. జనం, ఊర్లు పెరగడంతో హరిదాసులు కూడా వేగం పెంచారు. కాలినడకన తిరగలేక ఆధునిక సౌకర్యాలకు చిన్నచిన్నగా అలవాటు పడుతున్నారు. ఇలా నవ్యాంధ్రలో నవ్యపోకడలతో హరిదాసులు సంక్రాంతి కళను పెంచడానికి తమ వంతు ప్రయత్నిస్తున్నారు. తూర్పుగోదావరి జిల్లా రాజమహేంద్రవరం, సమీప గ్రామాలతో పాటు జిల్లాలో అనేక చోట్ల హరిదాసులు మోటారు సైకిళ్ల మీదే తమ సంప్రదాయాన్ని కొనసాగిస్తున్నారు. రికార్డు చేయించిన కీర్తనలను మైక్ ద్వారా ప్రజలకు వినిపిస్తున్నారు. ఈ మైకు కీర్తనలకు జనం అలవాటుపడుతున్నారు. పెద్ద సౌండ్‌తో హరినామ కీర్తనలు వినిపిస్తూ.. ఉదయాన్నే హరిదాసు ఇంటి ముందుకు రాగానే బియ్యం, కూరగాయలు, పండ్లు, డబ్బులు సమర్పించుకొంటున్నారు. సత్తుపల్లికి చెందిన హరిదాసు నరసింహం తూర్పు గోదావరి జిల్లా ఏలేశ్వరంలో రెండేళ్ల క్రితం బైక్ మీద తిరుగుతుంటే వింతగా చూసేవారు. ఇప్పుడు ఈ ఒక్క ప్రాంతంలోనే 50 మంది మోడ్రన్ హరిదాసులు కనిపిస్తున్నారు. రాజమహేంద్రవరానికి చెందిన హరిదాసు హరేరామ(రాము) ఇటీవల తన టీవీఎస్ మోపెడ్‌పై సంక్రాంతి సేవ చేస్తూ ఆంధ్రజ్యోతి కంటపడ్డారు. 45ఏళ్ల రాము రాజమహేంద్రవరం రూరల్‌లో కొంతమూరు, కోలమూరు, రాయుడుపాకలు, కోరుకొండ మండలాల్లోని గాడాల, మధురపూడి తదితర గ్రామాల్లో మోటార్‌బైక్ మీద తిరుగుతూ సంకీర్తన చేస్తున్నారు. ఈ సందర్భంగా ఆంధ్రజ్యోతితో ఆయన బోలెడు ముచ్చట్లు పంచుకొన్నారు.



మా వేషం ఇదీ

విష్ణుభక్తులైన హరిదాసులు హరేరామ కీర్తలను పాడుతూ జనంలో తిరుగుతూ భిక్షమెత్తుకోవడం సంప్రదాయంగా వచ్చింది. మేము బీసీ-ఏ వర్గానికి చెందిన వారం. కొన్నితరాల నుంచి ఈ సంప్రదాయాన్ని కాపాడుతూ జీవనోపాధి పొందుతున్నాం. పాండవులు వనవాసం చేసినప్పుడు ఉపయోగించిన అక్షయ పాత్రను మేం సాధించుకున్నాం. మేము వేకువజామునే స్నానం చేసి కాషాయవస్త్రాలు ధరిస్తాం. కుడి భుజం మీద తంబూర(సితార) పెట్టుకుంటాం. ఎడమ చేతిలో చిడతలు ఉంటాయి. మెడలో తులసిమాలలు, పూలదండలు ధరిస్తాం. కాళ్లకు గజ్జెలు కట్టుకుంటాం. మండ చేతులకు తులసి పూసలు ధరిస్తాం. పాదాలకు చెప్పులు కూడా వేసుకోం. బైక్ మీద తిరిగే సమయంలో కూడా చెప్పులు ధరించడం లేదు.

కష్టాలు మా తోడు..

సంప్రదాయాన్ని కొనసాగిస్తున్న హరిదాసులను కష్టాలు వెంటాడుతున్నాయి. నాకు సొంత ఇల్లు లేదు. రూ.3 వేలు ఇచ్చి అద్దెకు ఉంటున్నా. అదనపు సంపాదన కోసం ఖాళీ సమయాల్లో బట్టలు అమ్ముతాను.

తాతలనాటి సంప్రదాయం

నేను ఐదో తరగతి దాకే చదివాను. సంకీర్తనలన్నీ వారసత్వంగానే నేర్చుకున్నాను. మా ముత్తాత, తాత, తండ్రి కూడా హరిదాసులే. వారి నుంచే మాకు ఈ సంప్రదాయం సంక్రమించింది. మాది భద్రాచలం. 30ఏళ్ల క్రితమే రాజమహేంద్రవరం వచ్చి స్థిరపడ్డాం. మా తాత అబ్బాసలీ, నాన్న నరసింహులు ఎక్కువ కాలం నగర సంకీర్తన చేశారు. ధనుర్మాసం అంతా మహత్తరమైన రోజులు. సంక్రాంతి నెల పట్టినప్పటి నుంచి ముక్కనుమ వరకు నగర సంకీర్తన చేస్తూ భక్తుల నుంచి స్వయంపాకాలు, సంభావన స్వీకరిస్తాం. నాన్న నరసింహులు పశ్చిమగోదావరి జిల్లాలో సరిపల్లి, వరదరాజుపురం, తెలకపల్లి, చిన గొల్లల దిబ్బ, పెద్ద గొల్లల దిబ్బ ప్రాంతాల్లో నగరసంకీర్తన చేసేవారు. అప్పుడు ఒక్కడే అన్ని గ్రామాలు తిరగ్గా ఇవాళ అక్కడ ఎనిమిది మంది తిరుగుతున్నారు. పూర్వం పండుగ అనంతరం రూ.11 ఇచ్చేవారు. ఇప్పటికీ కొంతమంది అలాగే ఇస్తున్నారు. రూ.100 నుంచి రూ.5 వేల వరకు ఇచ్చేవారున్నారు. ముక్కనుమ తరువాత పిండివంటలు, సంభావన ఇస్తారు.

ఇదీ మైకు కథ..

విశాఖకు చెందిన అనుపోజు లక్ష్మణరావు సినీ పాటల బాణీ భక్తి పాటలను తయారు చేయగా.. హరిదాసుల్లో ఎక్కువమంది ఆ పాటలు రికార్డు చేయించుకుని మైకుల్లో వినిపిస్తున్నారు.



టమాట గుట్టు వీడింది

కూరగాయల్లో టమాట స్థానం ప్రత్యేకం.. ఎసిడిటీతో బాధపడేవారికి, మధుమేహ రోగులకు, హృద్రోగులకు, కంటి జబ్బులకు ఇది దివ్యౌషధం. అయితే, మిగతా కూరగాయల మాదిరి టమాటలను ఎక్కువ కాలం నిల్వ చేయలేం. తాజాగా, ఇండియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ ప్లాంట్ జినోమ్ రీసెర్చ్‌కు చెందిన శాస్త్రవేత్తలు.. టమాటాలు వేడిని తట్టుకోవడాన్ని నియంత్రించే జన్యువును గుర్తించారు. జన్యువును కనుగొనడంలో తనవంతు పాత్ర పోషించిన డాక్టర్ మనోజ్ ప్రసాద్ సంబంధిత వివరాలను 'ఆంధ్రజ్యోతి'కి వివరించారు. 'టమాటాలను ఎక్కువ కాలం నిల్వ చేయలేకపోవడానికి కారణం వైరస్‌లు. దీనికి వైరస్ త్వరగా సోకుతుంది. ఆ సమయంలో వైరస్‌ను ఎదుర్కొనేందుకు ఏ జన్యువు కీలకంగా వ్యవహరిస్తోందని పరిశోధన చేయగా సైడ్‌ఏడీ35 అనే జన్యువు కారణమని తెలిసింది. వేడిని నియంత్రించడంలోనూ ఇది కీలక పాత్ర పోషిస్తుందని తేలింది' అని వివరించారు. భవిష్యత్తులో ఈ పంట నిల్వకు అవసరమయ్యే పరిశోధనలకు ఊతమిచ్చిందని ఆయన వెల్లడించారు.

- స్పెషల్ డెస్క్

కళ్లు, కాళ్లు లేని జీవికి ట్రంప్ పేరు!


అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌కు ఒక గౌరవం కాని గౌరవం లభించనుంది. సైంటిస్టులు ఇటీవలే కనుగొన్న ఓ కొత్తజీవికి ఆయన పేరును పెట్టేందుకు రంగం సిద్ధమైంది. పాము తరహాలో ఉండే ఆ జీవికి కాళ్లు, కళ్లు లేవు. ఐదంగుళాల పరిమాణం ఉండే దాన్ని పనామా కెనాల్ అడుగున గుర్తించారు. ఈ ఉభయచర జీవి ఎక్కువ సమయం మట్టిలో తలపెట్టి కదలకుండా జీవితాన్ని గడిపేస్తుంటుంది. కాగా.. దీనికి పేరు పెట్టేందుకు నిర్వహించిన వేలంపాటలో ఎన్విరోబిల్డ్ అనే సంస్థ ఆ అవకాశాన్ని దక్కించుకుంది. సదరు జీవికి 'డెమోర్ఫిస్ డొనాల్డ్ ట్రంపీ' అనే పేరు నిర్ణయించామని ఆ సంస్థ అధినేత ఐడాన్ బెల్ ప్రకటించారు. ప్యారిస్ వాతావరణ ఒప్పందం నుంచి అమెరికా తప్పుకొన్న సంగతి తెలిసిందే. ట్రంప్ కూడా ఆ జీవిలా వాస్తవాల్ని గ్రహించకుండా గుడ్డిగా ఆలోచిస్తారని, తనకు తోచిందే నిజమనుకుంటారని.. అందుకే ఆయన పేరు పెట్టాలని నిర్ణయించామని బెల్ తెలిపారు. అయితే.. అందుకు అధికారికంగా అనుమతి లభించాల్సి ఉంది. ట్రంప్ జుట్టును పోలి ఉన్న పురుగుకు గత ఏడాది జనవరిలో 'నియోపాల్పా డొనాల్డ్‌ట్రంపీ' అన్న పేరును పెట్టిన సంగతి తెలిసిందే.



పురుడు పోసే రోబోలు

నిపుణుల పర్యవేక్షణలో సిజేరియన్ శస్త్రచికిత్స సాధ్యమే అంటున్న నిపుణులు

గర్భిణికి రాత్రి వేళ అకస్మాత్తుగా నొప్పులు మొదలయ్యాయి. వెంటనే ఆమెను భర్త దగ్గరలోని ఆస్పత్రికి తీసుకెళ్లారు. ఆమెను పరీక్షించిన నర్సు.. సిజేరియన్ చేయాలని చెప్పి వైద్యుడికి ఫోన్ చేసింది. గర్భిణిని ఆపరేషన్ థియేటర్‌కు తీసుకెళ్లాలని సూచించారు. మరోపక్క శస్త్రచికిత్సకు అవసరమైన ఏర్పాట్లు చకచకా జరిగిపోతున్నాయి. వీటన్నింటినీ చూస్తున్న భర్తలో ఉత్కంఠ పెరిగింది. ఆపరేషన్ థియేటర్‌లో ఉన్నట్టుండి ఒక రోబో ప్రత్యక్షమైంది. ఇంటి వద్ద ఉన్న వైద్యుడు ల్యాప్‌టాప్‌లో సూచనలిస్తుంటే.. ఆ రోబో జాగ్రత్తగా సిజేరియన్ చేసి తల్లీబిడ్డ ప్రాణాలు రక్షించింది! ప్రస్తుతానికి ఇది అసాధ్యం అనిపించినా.. భవిష్యత్తులో ఇది సాధ్యమే అంటున్నారు నిపుణులు! వైద్యుడు ఒక చోట ఉండి.. మరోచోట ఉన్న రోగికి రోబో ద్వారానే శస్త్రచికిత్స చేయించి ఔరా అనిపించిన విషయం తెలిసిందే! రానున్న రోజుల్లో వైద్యుల స్థానాన్ని రోబోలు భర్తీ చేస్తాయని, సాధారణ శస్త్రచికిత్సలతో పాటు మహిళలకు పురుడు పోసే బృహత్తర బాధ్యత నిర్వర్తించనున్నాయని స్పష్టం చేస్తున్నారు. 'కమిషన్ ఆన్ ద ఫ్యూచర్ ఆఫ్ సర్జరీ' నివేదికను రాయల్ కాలేజ్ సర్జన్లు రూపొందించారు. శిక్షణ పొందిన నిపుణుల నిరంతర పర్యవేక్షణలో సిజేరియన్ వంటి సున్నితమైన శస్త్రచికిత్సలు చేయడం సాధ్యమేనని కమిషన్ అధిపతి, ఆక్స్‌ఫర్డ్ వర్సిటీ న్యూరోసర్జన్ రిచర్డ్ కెర్ తెలిపారు. ప్రాణాంతక కేన్సర్‌ను ముందస్తుగా గుర్తించడంలోనూ రోబోలు కీలకంగా వ్యవహరించబోతున్నాయని పేర్కొన్నారు. అయితే రోబోలతో శస్త్రచికిత్సలపై పలు విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. రోబో సాయంతో 69 ఏళ్ల ఒక వృద్ధుడికి గుండె శస్త్రచికిత్స నిర్వహించగా.. అది విఫలమై మరణించారు.





30 ఏళ్లుగా తేనీటితోనే..

కేవలం 'టీ' తాగుతూ జీవిస్తున్న మహిళ

శీతాకాలం.. గజగజా వణికించే చలిలో వేడివేడి టీ కాని, కాఫీ కాని గొంతులో నుంచి దిగుతుంటే.. ఆ మజాయే వేరు కదూ! ఆ టీ, కాఫీలు తాగుతూ జీవితం మొత్తం గడపాలంటే? ఇబ్బందే! కానీ ఛత్తీస్‌గఢ్ కోరియా జిల్లాలోని బరదియాలో పిల్లి దేవి అనే మహిళ గత 30 ఏళ్లుగా టీ మాత్రమే తాగుతూ ఆరోగ్యంగా జీవిస్తోంది. తన ఆహారశైలితో ఆ చుట్టుపక్కల ఊళ్లలో ఆమె 'చాయ్ వాలి చాచీ'గా ఫేమస్ అయ్యింది. పదకొండేళ్ల వయసులో జిల్లా స్థాయి క్రీడా పోటీలకు వేరే ఊరికి వెళ్లి వచ్చినప్పటి నుంచీ ఆమె భోజనం చేయడం మానేసింది. కొత్తలో టీతో పాటు బిస్కెట్లు, బ్రెడ్డు తిన్నా.. తర్వాత అవి కూడా మానేసింది. దేవి ఆహారశైలిని, ఆరోగ్య పరిస్థితిని చూసిన డాక్టర్లు ఆశ్చర్యపోతున్నారు. టీ తాగుతూ ఒక మనిషి 30 ఏళ్లుగా జీవించడం సైన్సు పరంగా అసాధ్యమని చెబుతున్నారు.

50 ఏళ్లుగా అదే హ్యాండ్‌బ్యాగ్

అది 1970. ఆనాటి అమెరికా అధ్యక్షుడు రిచర్డ్ నిక్సన్‌ను కలిసినప్పుడు బ్రిటన్ రాణి ఎలిజబెత్ నల్లటి హ్యాండ్‌బ్యాగ్ పట్టుకుని కనిపించారు. ముప్పై ఏళ్ల తర్వాత బిల్ క్లింటన్‌ను కలిసినప్పుడు కూడా ఆమె చేతిలో అదే హ్యాండ్‌బ్యాగ్. 2018లో డొనాల్డ్ ట్రంప్‌ను కలిసినప్పుడూ అదే నలుపు రంగు హ్యాండ్‌బ్యాగ్‌తో కనిపించారు. రోజుకో కొత్త రకం హ్యాండ్ బ్యాగ్ వాడేంత ఆస్తి, హోదా ఉన్నా 50 ఏళ్లుగా దాన్నే ఎందుకు వాడటం అన్న అనుమానం రావచ్చు. కానీ ఇన్నేళ్లలో ఆమె చేతిలో హ్యాండ్‌బ్యాగ్‌లు చాలానే మారాయి. కానీ దాని బ్రాండ్, కలర్ మాత్రం మారలేదు. యాభై ఏళ్లుగా లూనార్ బ్రాండ్‌కు చెందిన బ్యాగునే ఎలిజబెత్ ఉపయోగిస్తున్నారు. వీటికి జిప్‌లు ఉండవు. బ్యాగ్‌ను సులువుగా ఉపయోగించేందుకు వీలుగా రాణి కోసమే ప్రత్యేకంగా డిజైన్ చేశారు. ఇలాంటివి ఆమె గదిలో వందల సంఖ్యలో ఉంటాయి. ఎలిజబెత్ ఎక్కడికైనా వెళ్లినప్పుడు నచ్చిన బ్యాగ్‌ను తీసుకుని వచ్చేస్తారన్న మాట.



మద్యం, మాంసానికి గిరిజనం.. రాం రాం!

మందుకొడితే జరిమానా.. కోళ్ల పెంపకానికీ దూరం.. పోలీస్‌స్టేషన్‌కు వెళ్లరు

పెద్దల తీర్పే అంతిమం.. జలకొరి, గురుదేవ్‌నగర్ గిరిజన గూడేల ఆదర్శం



అవి గిరిజన ఆవాసాలు.. అక్కడ నివసిస్తున్న జనాలంతా నిరక్షరాస్యులు! కానీ మందు కొడితే ఒళ్లు గుల్లవుతుందని ఎప్పుడో గుర్తించారు. దశాబ్దాలుగా తాగుడుకే కాదు.. మంసాహారానికి దూరంగా ఉంటున్నారు. కూరగాయలు, ఆకు కూరలే తింటున్నారు. సాగులో పరస్పరం సహకరించుకుని మంచి దిగుబడి సాధిస్తున్నారు. గూడాల్లో ఘర్షణలు, గొడవలు కనిపించవు. సమస్యలుంటే తండా పెద్దలే పరిష్కరిస్తారు. ఎన్నడూ పోలీస్‌స్టేషన్ మెట్లు ఎక్కరు. ఇలా అందరికీ ఆదర్శంగా నిలుస్తున్నారు.. ఆదిలాబాద్ జిల్లాలోని జల్‌కోరి, గురుదేవ్‌నగర్ గూడాల వాసులు.

తాగొస్తే రూ.11.5వేల జరిమానా!


జల్‌కోరి గూడెం ఇటీవలే గ్రామ పంచాయతీగా ఏర్పడింది. ఊర్లో 65 కుటుంబాలు ఉన్నాయి. పదేళ్ల క్రితం గిరిజన పెద్దలంతా సమావేశమై మద్య నిషేధంపై నిర్ణయం తీసుకున్నారు. జీవితాలను ఛిద్రం చేసే మద్యం మహమ్మారి ఊర్లో వద్దేవద్దంటూ తీర్మానించుకున్నారు. ఎవరైనా ఊర్లోకి తాగి వస్తే.. రూ.11.500 జరిమానా విధించాలని నిర్ణయించారు. ఈ తరం యువకులు కూడా దీనికి కట్టుబడి మద్యానికి దూరంగా ఉంటున్నారు. ఈ గూడెంలో దీపావళి సందర్భంగా దండారీ, గుస్సాడీ నృత్యాలు చేస్తారు. ఏటా డిసెంబరులో వచ్చే పౌర్ణమి నుంచి జనవరి మొదటివారం వరకు కుల దైవమైన భీందేవుడిని పూజిస్తారు.

గురువు పేరిట గురుదేవ్‌నగర్

గురుదేవ్‌నగర్ గూడెం.. బోథ్ మండలం బాబెర గ్రామ పంచాయతీ పరిధిలోనికి వస్తుంది. ఇక్కడి గిరిజనులంతా శాకాహారులే. మాంసాహారులతో, మద్యం సేవించేవారితో విభేదించి ప్రత్యేకంగా తమకోసం ఓ గూడాన్ని ఏర్పాటు చేసుకున్నారు. మాంసం వాసన పడొద్దని కోళ్ల పెంపకంపైనా నిషేధం విధించుకున్నారు. గూడెంలో ఎలాంటి చట్ట వ్యతిరేక కార్యకలాపాలు జరగవు. ప్రజల మధ్య సమస్యలొస్తే గూడెం పెద్దలు పరిష్కరిస్తారు.ఎవరూ పోలీస్ స్టేషన్‌కు వెళ్లే సాహసం చేయరు. ఇక్కడి శివాలయంలో పూజలు నిర్వహించిన గంగాదాస్ మహారాజ్‌ను తమ గురువుగా, కులపెద్దగా కొలుస్తారు. ఆయన మరణానంతరం గూడాన్ని గురుదేవ్‌నగర్‌గా పిలుచుకుంటున్నారు. ఈ గూడానికి సరైన రోడ్డు మార్గం లేదు. ఎప్పటికప్పుడు వారే శ్రమదానంతో రోడ్డును బాగుచేసుకుంటున్నారు.

- ఆంధ్రజ్యోతి, ఆదిలాబాద్

4డి టెక్నిక్‌తో ప్రిపరేషన్ సులువు



ఇంటర్ జువాలజీలో మంచి మార్కులు పొందాలంటే సబ్జెక్టు సన్నద్ధతలో కొన్ని పద్ధతులు పాటించాలి. అటు ఇంటర్ పరీక్షల్లోనూ, ఇటు నీట్ సహా వివిధ పోటీ పరీక్షల్లోనూ మంచి మార్కులను అప్పుడే పొందవచ్చు. ప్రామాణిక మెటీరియల్‌తో నోట్స్ ప్రిపరేషన్, దానిని పక్కాగా చదువుకోవడం, పదేపదే రివిజన్ చేసుకోవడం ఈ ప్రణాళికలో భాగం. తెలుగు రాష్ట్రాల్లో మూడేళ్లుగా నిర్వహించిన జువాలజీ ప్రశ్నపత్రాలను, అలాగే ఎంసెట్, నీట్‌ను లోతుగా విశ్లేషించి, అనువైన విధానాలతో రూపొందించిన వ్యాసమిది.

ఇంటర్ మొదటి సంవత్సరం జువాలజీ పేపర్‌లో మూడు విభాగాలుంటాయి. గరిష్ఠంగా 60 మార్కులు కేటాయించారు. పరీక్ష రాసేందుకు మూడు గంటల సమయం ఇస్తారు.

సెక్షన్-ఎ

పది ప్రశ్నలుంటాయి. అన్నింటికీ సమాధానాలు రాయాలి. ప్రతి ప్రశ్నకు రెండు మార్కులు కేటాయించారు. చాయిస్ ఉండదు. 60కి 60 మార్కులు సాధించాలంటే నిర్లక్ష్యం చేయకుండా యూనిట్స్ చివర ఇచ్చిన అన్ని వెరీ షార్ట్ ఆన్సర్ క్వశ్చన్స్‌ను క్షుణ్ణంగా చదవాలి. వాటితో పాటు ఒకటి లేదా రెండు ప్రశ్నలు ఇన్‌డైరెక్ట్‌గా కూడా ఇస్తారు. ఈ విభాగంలో ప్రశ్నలను ఊహించలేం. అందువల్ల ఏ యూనిట్‌ని వదిలిపెట్టకుండా పూర్తిగా చదవాలి.

పదేపదే అడుగుతున్న ప్రశ్నలు

Tautonymy
Protostomia & Deuterostomia
Retroperitoneal Organs
Species richness
Tendon & ligament
Sesmoid bone
Flame cells
Radula
Tube in a tube organisation
Anadromous migration
Jacobson's organs
Kinety
Cillium & Flagellum
Proter & ophisthe
Conjugation
Storage excretion
Niche
Commensalism & Mutualism
Green house effect
Incinerators

నీట్‌లో కూడా ఈ ప్రశ్నలను ఆధారం చేసుకొని 6-8 ప్రశ్నలు అడుగుతున్నారు. కాబట్టి ఈ విభాగంపై ఎక్కువ దృష్టి సారించాలి.

సెక్షన్-బి

విభాగంలో ఎనిమిది ప్రశ్నలు ఇస్తారు. ఆరు ప్రశ్నలకు సమాధానాలు రాయాలి. ప్రతి ప్రశ్నకు నాలుగు మార్కులు. ఈ విభాగంలో ఒక ప్రశ్న డయాగ్రమ్‌కు సంబంధించి ఉంటుంది.

1. Cockroach - mouth parts
2. Paramoecium 3. Neuron
4. Euglena 5. Ommatidium

డయాగ్రమ్స్ నీట్‌గా డ్రా చేసుకొని లేబులింగ్ ప్రాక్టీస్ చేసుకోవాలి.

సెక్షన్-సి

విభాగం నుంచి మూడు ప్రశ్నలిస్తారు. రెంటికి సమాధానాలను రాయాలి. ప్రతి సమాధానానికి ఎనిమిది మార్కులు కేటాయిస్తారు. నీట్ డయాగ్రమ్ సహా సమాధానాలు రాయాల్సి ఉంటుంది. ఈ విభాగానికి సంబంధించి మూడు ప్రశ్నలు వరుసగా యూనిట్ 6, 7, 8 నుంచి ఒక్కొక్క ప్రశ్న అడుగుతున్నారు.

ఇంటర్ మొదటి సంవత్సరం జంతుశాస్త్రం సిలబస్ పరంగా చూస్తే కొంచెం సంక్లిష్టంగా, కఠినంగా ఫీలయ్యే యూనిట్లు రెండు. అవి యూనిట్-3 జంతువైవిధ్యం-1, యూనిట్-4 జంతువైవిధ్యం-2. ఇంటర్‌లో యూనిట్-3 నుంచి 6 మార్కులు, యూనిట్-4 నుంచి 6 మార్కులకు ప్రశ్నలు వస్తాయి. ఈ రెండువిభాగాల నుంచి ఒక రెండు మార్కుల ప్రశ్న, ఒక నాలుగు మార్కుల ప్రశ్న అడుగుతున్నారు. యూనిట్-3 నుంచి ఒక రెండు మార్కుల ప్రశ్న ఒక 4 మార్కుల ప్రశ్న అడుగుతున్నారు. 4 మార్కుల ప్రశ్న కోసం 1. Crustacea 2. Cephalopoda 3. Polychaeta 4. Anthozoa 5. Echinoidea ప్రిపేరయితే సరిపోతుంది.

ప్రతి టిష్యూని ఫ్లో చార్ట్‌లా వేసి వాటికి సంబంధించిన నిర్దిష్ట లక్షణాలను, వాటి విధులను విడిగా గుర్తించి రాసుకుంటే సులభంగా గుర్తుంచుకోవచ్చు. పుస్తకంలోని ప్రతి టిష్యూకి సంబంధించి రంగుల బొమ్మలను ఇచ్చారు.

యూనిట్-4 నుంచి 4 మార్కుల ప్రశ్న కోసం
1. Flight adoptations in birds 2. Ratitae
3. Chondrichthyes & Osteichthyes
4. Hallmarks of chordates ప్రిపేరవ్వాలి.

ఎంసెట్, నీట్‌పరంగా ఒక్కో యూనిట్ నుంచి రెండు లేదా మూడు ప్రశ్నలు అడుగుతున్నారు.

ఈ యూనిట్‌లో పరిపూర్ణత సాధించడానికి 4డి టెక్నిక్ ఫాలో అయితే మంచిది. Distinguish, Differentiate, Drill, Discuss టెక్నిక్‌ని ఫాలో అవ్వాలి. ఈ చాప్టర్‌లో ప్రతి గ్రూపునకు కొన్ని ప్రత్యేక లక్షణాలు ఉంటాయి. వాటిని Distinguish చేసి మార్క్ చేసుకోవాలి. ఆ లక్షణాలను వేరే గ్రూపు లక్షణాలతో Differentiate చేయాలి. ఈ రెంటిని వీలైనన్నిసార్లు డ్రిల్ చేసుకోవాలి.

చివరాఖరుగా అన్ని ఉదాహరణలతో గుర్తుంచుకోవడానికి ఒక గ్రూప్ రూపొందించుకోవాలి. రోజుకో విభాగాన్ని కేటాయించుకుని, గ్రూపులోని సభ్యులు ముందుగానే ప్రిపేర్ అవ్వాలి. ఈ విభాగంలోని ముఖ్య లక్షణాలు, ఉదాహరణలు తీరిక సమయంలో సీక్వెన్షియల్‌గా ప్రశ్నల రూపంలో గ్రూప్ డిస్కషన్ పెట్టుకొని చర్చిస్తే పక్కాగా గుర్తుంటాయి. ఒత్తిడికి తావే ఉండదు.

మార్కులపరంగా ఆలోచిస్తే ఇంటర్‌తోపాటు ఎంసెట్, నీట్‌కు ఎక్కువ ప్రాధాన్యం ఉన్న విభాగం యూనిట్-8 జీవావరణం, పర్యావరణం. ఇంటర్‌లో సుమారు 14 మార్కులు, ఎంసెట్‌లో 3-4 ప్రశ్నలు, నీట్‌లో 6 నుంచి 8 ప్రశ్నలు వస్తున్నాయి. ఇంటర్ విభాగానికి వస్తే ఒక 2 మార్కుల ప్రశ్న, ఒక 4 మార్కుల ప్రశ్న, ఒక 8 మార్కుల ప్రశ్న అడుగుతున్నారు. యూనిట్-8 నుంచి 1. Food chains 2. Air pollution 3. Lake ecosystem నుంచి ఒక ప్రశ్న రావచ్చు. అన్ని విభాగాల కంటే అతి సరళమైన యూనిట్ ఇది. కంటెంట్‌పరంగా చాలా ఎక్కువ చదవాల్సి వస్తుందనిపిస్తుంది. కానీ, క్లాస్‌లో బాగా విని రన్నింగ్ నోట్స్ రాసుకొని టెక్స్‌బుక్ చదివేటప్పుడు సినాప్సిస్ రాసుకుంటే మెటీరియల్ క్వాంటిటీ తగ్గుతుంది. ఈ విభాగంలో ముఖ్యంగా మన పరిసరాలు, పర్యావరణం, కాలుష్య నివారణకు సంబంధించిన అంశాలు ఉంటాయి. మన నిత్యజీవితంలో ముడిపడిన అంశాలుంటాయి. ఆ దృక్కోణంలో ఆలోచిస్తూ ప్రిపేరవ్వాలి. నిజ జీవితంలోని అంశాలను క్రోడీకరిస్తూ సమస్యలు, పరిష్కారాలు ఆలోచిస్తూ చదివితే మంచిది. ఈ విభాగంలో ఎక్కువ ప్రశ్నలు మెమొరీ బేస్డ్ ఉంటాయి. కాబట్టి నోట్స్ తయారు చేసుకొనేపప్పుడు కొన్ని జాగ్రత్తలు పాటించాలి. ఒక పద్ధతిలో రాసుకుంటే తక్కువ సమయం కేటాయించుకున్నా ఎక్కువ స్కోరు సాధించవచ్చు.

యూనిట్-2 జంతుదేహ నిర్మాణం (స్ట్రక్చరల్ ఆర్గనైజేషన్) నుంచి ఇంటర్‌లో సుమారు 6-10 మార్కులు, ఎంసెట్‌లో 2-3 మార్కులు, నీట్‌లో రెండు ప్రశ్నలు అడుగుతున్నారు. యూనిట్-2కి సంబంధించి ఐపిఇలో ఒకటి నుంచి రెండు 4 మార్కుల ప్రశ్నలు అడుగుతున్నారు. 1. Haversian system
2. Cardiac muscle
3. Multipolar neuron
4. Types of cartilage
5. Lymph ప్రశ్నలపై ఎక్కువ దృష్టి సారించాలి. ఈ యూనిట్‌లో కణజాలాలు, వాటి రకాలు, విధులు సంక్షిప్తంగా ఇచ్చారు. ప్రతి టిష్యూని ఫ్లో చార్ట్‌లా వేసి వాటికి సంబంధించిన నిర్దిష్ట లక్షణాలను, వాటి విధులను విడిగా గుర్తించి రాసుకుంటే సులభంగా గుర్తుంచుకోవచ్చు. పుస్తకంలోని ప్రతి టిష్యూకి సంబంధించి రంగుల బొమ్మలను ఇచ్చారు. బొమ్మలను పరిశీలిస్తూ అందులోని వివిధ రకాల కణాలను, నిర్మాణాన్ని గమనిస్తూ, లేబులింగ్ చేసుకుంటూ వీలైతే బొమ్మలను ప్రాక్టీస్ చేస్తూ, మెమొరైజ్ చేసుకుంటే ప్రిపరేషన్ సులభతరం అవుతుంది. ఈ చాప్టర్‌తో సెకండియర్‌కు లింక్ ఉంది. అందువల్ల దీన్ని ఇప్పుడే జాగ్రత్తగా చదివితే రెండో సంవత్సరంలో ప్రిపరేషన్ సులువు. పాఠ్యాంశాలను తేలికగా అర్థం చేసుకోవచ్చు. నీట్ పరీక్షలో డయాగ్రమ్ ఆధారిత ప్రశ్నలు అడుగుతున్నారు కాబట్టి బొమ్మలు, లేబులింగ్ (విభాగాలను గుర్తించడం) బాగా నేర్చుకోవాలి.



డాక్టర్ ధూళిపాళ్ల శ్రీనివాసరావు
సీనియర్ ఫ్యాకల్టీ

ఇంటర్, ఎంసెట్‌పరంగా ఎక్కువగా ప్రాధాన్యం ఉన్న విభాగం యూనిట్-6 మానవ సంక్షేమంలో జీవశాస్త్రం. ఈ యూనిట్‌ని రెండు సబ్ పార్టులుగా విభజించుకుని చదువుకుంటే మంచిది. పార్ట్-1లో హ్యూమన్ డిసీజెస్. ఇంటర్‌పరంగా ఎక్కువ డిస్‌క్రిప్షన్ ఇచ్చారు. అదే ఎన్‌సిఇఆర్‌టి పుస్తకంలో వ్యాధుల గురించి సంక్షిప్తంగా ఇచ్చారు. ఇంటర్‌కు ఎలాగూ ప్రిపేరవ్వాలి కాబట్టి తెలుగు అకాడమిలో కంటెంట్ మొత్తం చదువుకుంటే మంచిది. వివరణాత్మకంగా చదువుకోవడం కొంచెం శ్రమ, ఓపికతో కూడిన వ్యవహారమైనప్పటికీ సబ్జెక్టుపై పూర్తి అవగాహన ఏర్పడుతుంది. లైఫ్ సైకిల్స్ సులభంగా అర్థమవుతాయి. యూనిట్-6లో

1. Plasmodium life history in man
2. Plasmodium life history in mosquito
3.Ascaris - life cycle 4. Entamoeba - life cycle ల నుంచి ఒక ప్రశ్న ఇస్తున్నారు. పారాసైట్స్, లైఫ్ సైకిల్‌ని దశలవారీగా డ్రా చేసుకొని ప్రిపేర్ కావాలి. పార్ట్-2లో టిడిఎ అబ్యూజ్‌కి సంబంధించి డ్రగ్స్, సోర్సెస్, ఎఫెక్ట్‌ని కంపారిటివ్ టేబుల్స్‌గా వేసుకొని నేర్చుకోవాలి. మ్యాచ్ ద ఫాలోయింగ్ మోడల్ ప్రశ్నలను ప్రాక్టీస్ చేసుకుంటే సాధ్యమైనన్ని ఎక్కువ మార్కులు సాధించవచ్చు.

యూనిట్-7 కాక్‌రోచ్ (బొద్దింక, పెరిప్లానేటా అమెరికానా) చాప్టర్ విషయానికి వస్తే ఇంటర్‌లో వివరంగా ఎన్‌సిఇఆర్‌టిలో సంక్షిప్తంగా ఇచ్చారు. ఈ విభాగంలోని డైజెస్టివ్ సిస్టమ్, సర్క్యులేటరి సిస్టమ్, ట్రాకియాల్ సిస్టమ్, రీ ప్రొడక్టివ్ సిస్టమ్ (ప్రత్యుత్పత్తి వ్యవస్థలను) క్షుణ్ణంగా నేర్చుకుంటే ఇంటర్‌లో ఒక 8 మార్కుల ప్రశ్నను, ఎంసెట్‌లో 2 -3, నీట్‌లో 1 - 2 ప్రశ్నలు రాయవచ్చు. పై వ్యవస్థలకు సంబంధించి డయాగ్రమ్స్‌పై ఎక్కువ దృష్టి పెడితే అన్ని రకాల ప్రశ్నలకు సమాధానాలు రాయవచ్చు. యూనిట్-1 విషయానికొస్తే ఒక రెండు మార్కుల ప్రశ్న, ఒక నాలుగు మార్కుల ప్రశ్న అడుగుతున్నారు.

ఈ విభాగాన్ని ఎన్‌సిఇఆర్‌టి పుస్తకాల్లో రెండో సంవత్సరం సిలబస్‌లో ఎకాలజి చాప్టర్‌తో అటాచ్ చేశారు. యానిమల్ కింగ్‌డమ్ క్లాసిఫికేషన్‌ని ఫ్లో చార్ట్ ద్వారా నేర్చుకోవాలి. యూనిట్-1లో రెండో విభాగంలో యూజ్‌ఫుల్ ప్రొడక్ట్స్, ఈవిల్ క్వార్టెట్స్, కన్‌సర్వేషన్, బయో డైవర్సిటీపై ఎక్కువ దృష్టి సారించాలి.

స్టేట్ సిలబస్‌లో మాత్రమే ఉండి ఎన్‌సిఇఆర్‌టి సిలబస్‌లో లేని పాఠ్యాంశం యూనిట్-5. ప్రోటోజోవాలో గమనం, ప్రత్యుత్పత్తి. ఇంటర్‌లో రెండు మార్కుల ప్రశ్న లు, ఒక 4 మార్కుల ప్రశ్న ఇస్తున్నారు. ఎంసెట్‌లో 2 నుంచి 3 ప్రశ్నలు వస్తున్నాయి. నీట్ సిలబస్‌లో లేదు కాబట్టి ప్రశ్నలు ఇవ్వడం లేదు. ఇంటర్‌పరంగా చూస్తే టైప్స్ ఆఫ్ ఫ్లాజెల్లా, బైనరి ఫిజన్‌పై ప్రశ్నలు వస్తున్నాయి. పరీక్షలో సెక్షన్-'ఎ'కి 50 నిమిషాలు, సెక్షన్-'బి'కి 60 నిమిషాలు, సెక్షన్-'సి'కి మరో 60 నిమిషాలు కేటాయించుకోవాలి. మిగిలిన పది నిమిషాల్లో రాసిన సమాధానాల్లో తప్పొప్పులను సరిచేసుకోవాలి.

పక్కా ప్రణాళికతో, విభాగాల వారీగా సిలబస్ కంటెంట్‌ను బట్టి సమయాన్ని కేటాయించుకోవాలి. వివిధ పద్ధతులతో ప్రిపరేషన్ టెక్నిక్స్ ప్లాన్ చేసుకొని ప్రిపేరయితే ఎలాంటి ఫార్మాట్ పరీక్షలో అయినా విజయం సాధించవచ్చు.

S.NO	UNIT	TS . EAMCET 2016	TS . EAMCET 2017	TS . EAMCET 2018	AP. EAMCET 2016	AP. EAMCET 2017	AP. EAMCET 2018	NEET 2016	NEET 2017	NEET 2018
1	I .DIVER SITY OF LIVING WORD	1	2	2	3	1	1	4	3	2
2	II. STRUCTURAL ORGANISATION	3	2	2	2	3	3	2	2	1
3	III. ANIMAL DIVERSITY - I	2	2	1	3	2	2	1	2	2
4	IV.ANIMAL DIVERSITY - II	2	1	3	3	2	2	1	3	2
5	V . LOCOMOTION AND REPRODUCTION IN PROTOZOA	2	2	2	2	1	2			
6	VI. BIOLOGY IN HUMANWELFARE	3	4	3	3	4	3	1		2
7	VII. COCKROACH	3	3	3	2	2	3	1		1
8	VIII. ECOLOGY AND ENVIRONMENT	3	3	3	2	4	3	6	3	9
TOTAL		19	19	19	20	19	19	16	13	19

S.NO	UNIT	2016 IPE								2017 IPE								2018 IPE							
		AP				TS				AP				TS				AP				TS			
		VSQ	SAQ	LAQ	MARKS	VSQ	SAQ	LAQ	MARKS	VSQ	SAQ	LAQ	MARKS	VSQ	SAQ	LAQ	MARKS	VSQ	SAQ	LAQ	MARKS	VSQ	SAQ	LAQ	MARKS
1	I .DIVER SITY OF LIVING WORD	1	1		6	1	1		6	1	1		6	1	1		6	1	1		6	1	1		6
2	II. STRUCTURAL ORGANISATION	3	1		10	3	1		10	3	1		10	1			2	2	1		8	1	2		10
3	III. ANIMAL DIVERSITY - I	1	1		6	1	1		6	1	1		6	1	1		6	2	1		8	1	1		6
4	IV.ANIMAL DIVERSITY - II	1	1		6	1	1		6	1	1		6	1	1		6	1	1		6	1	1		6
5	V . LOCOMOTION AND REPRODUCTION IN PROTOZOA	2	1		8	2	1		8	2	1		8	2	1		8	2	1		8	2	1		8
6	VI. BIOLOGY IN HUMANWELFARE	1	1	1	14	1	1	1	14	1	1	1	14	1	1	1	14	1	1	1	14	1	1	1	14
7	VII. COCKROACH		1	1	12		1	1	12		1	1	12	2	2	1	20		1	1	12	2		1	12
8	VIII. ECOLOGY AND ENVIRONMENT	1	1	1	14	1	1	1	14	1	1	1	14	1	1	1	14	1	1	1	14	1	1	1	14
TOTAL		10	8	3	76	10	8	3	76	10	8	3	76	10	8	3	76	10	8	3	76	10	8	3	76

Scholarship Alert

University of Essex Merit Scholarship for September 2019a

Category: Merit Based
Description: UK based University of Essex is offering scholarships in its various under graduation and postgraduation programmes and are seeking applications from the students of Indiawith academic excellence.
Eligibility: For under graduation programme, the applicant must have at least 80% in class 12 with 6.0 band in each component of IELTS, and for the post-graduation programme, 55% is must in their graduation degree and overall 6.5 band in IELTS with 6.0 band in each component. Requirement of IELTS is waived off for the applicants with 75% in the subject of English language in class 12.
Prizes & Rewards: Undergraduate students will bag GBP 3000 and postgraduates may get up to GBP 5000 as scholarship. Postgraduates students are also offered an optional internship of upto a year.
Last Date to Apply: February 15, 2019
Application: Online applications are accepted.
Short Source URL: http://www.b4s.in/nava/UOE4

ONGC Scholarship to Meritorious SC/ST Students 2018-19

Category: Means Based
Description: Oil and Natural Gas Corporation Limited is providing this financial assistance to the students of scheduled caste and scheduled tribe community who wish to pursue professional degree courses.
Eligibility: The applicant must be a first-year student of graduation studying engineering or MBBS courses or 1st year student pursuing Master's degree in Geology, Geophysics or MBA are also eligible. The gross annual income of the applicant must not exceed INR 4.5 Lakh.
Prizes & Rewards: Each selected student will get a scholarship amount of INR 48,000 per annum till the duration of the applicant's course, subject to his or her conduct and performance in each year's annual exam.
Last Date to apply: January 21, 2019
Application: Applications are invited through the institute, college or university.
Short Source URL:http://www.b4s.in/AJ/OST7

JN Tata Endowment for the Higher Education of Indians

Category: National Level
Description: Graduate candidates, who aspire to study abroad with post-graduation, doctoral or post-doctoral programmes from any stream from a recognized university or institution, can apply for this scholarship.
Eligibility: Applicant must have secured at least 60% in their last academic examination. Mid-career professionals are also welcomed under this call, of age not older than 45 years, with a good academic record and experience in their fields.
Prizes & Rewards: This one-time loan scholarship ranges between INR 1,00,000 and INR 10,00,000. The selected scholars may also be recommended for a gift scholarship up to INR 7,50,000 and partial travel assistance up to INR 50,000 from allied Trusts, as decided.
Last Date to Apply: Monday, 11th March, 2019 till 12.00 noon
Application: Applications are taken online only.
Short Source URL: http://www.b4s.in/AJ/JNT5



Courtesy: www.buddy4study.com

రెజ్లింగ్ లీగ్‌లో ముంబై బోణీ

పంచకుల: ఆసియాడ్ పతక విజేత వినేష్ ఫొగట్ అదరగొట్టడంతో ప్రొ రెజ్లింగ్ లీగ్‌లో ముంబై మహారథి జట్టు 4-3తో పంజాబ్ రాయల్స్‌పై గెలిచింది. మహిళల 53 కిలోల్లో వినేష్ 8-0తో అంజుపై నెగ్గి ముంబై విజయాన్ని ఖరారు చేసింది. తొలి మ్యాచ్‌గా జరిగిన 57 కిలోల విభాగంలో ఇబ్రజిమ్ 17-9తో నితిన్‌పై గెలిచి ముంబైకి పాయింట్ అందించాడు. అయితే, మహిళల 57 కిలోల్లో హిరిస్టోవా (పంజాబ్) 17-16 ఏంజెలికాపై నెగ్గి స్కోరు సమం చేసింది. తర్వాత 74 కిలోల్లో సచిన్ రాఠీ 3-2తో అమిత్‌పై, మహిళల 76కిలోల్లో జస్నీత్ 3-0తో వెస్కాన్‌పై గెలవడంతో ముంబై ఆధిక్యం 3-1కు పెరిగింది. ఇక..పురుషుల 86 కిలోల్లో మార్గిష్‌విలి (పంజాబ్) 10-2తో దీపక్ పూనియాపై గెలవగా, ఆఖరి మ్యాచ్‌లో స్టార్ రెజ్లర్ బజరంగ్ పూనియా 8-2తో హర్ఫూల్‌పై గెలిచి ముంబై ఆధిక్యాన్ని 3-4కు తగ్గించాడు.



4 ఏళ్లు... 35 కోట్లు

కిడాంబి శ్రీకాంత్‌కు భారీ డీల్

న్యూఢిల్లీ: భారత బ్యాడ్మింటన్ పురుషుల సింగిల్స్ లో నంబర్‌వన్‌గా ఉన్న కిడాంబి శ్రీకాంత్ జాక్ పాట్ కొట్టాడు. ఈ తెలుగు షట్లర్‌తో చైనాలోని అతిపెద్ద స్పోర్ట్స్ బ్రాండ్ లీ నింగ్‌తో భారీ ఒప్పందం కుదుర్చుకుంది. ఆ డీల్ విలువ నాలుగేళ్లకు ఏకంగా రూ. 35 కోట్లు కావడం విశేషం. ఒప్పంద వివరాలను కంపెనీ సోమవారం విడుదల చేసింది. 'లీ నింగ్ ప్రచారకర్తగా ఉండడం గౌరవంగా భావిస్తున్నా. కొత్త సీజన్‌లో నూతన లక్ష్యాలను నిర్దేశించుకున్నా. వాటిని సాధించడానికి శాయశక్తులా కృషి చేస్తాన'ని శ్రీకాంత్ చెప్పాడు. 2018 ఆసియా క్రీడల్లో లీనింగ్ భారత జట్టు అధికారిక స్పాన్సరర్‌గా వ్యవహరించింది. అలాగే 2020 టోక్యో ఒలింపిక్స్ వరకు భారత అపారెల్ స్పాన్సరర్‌గా కొనసాగనుంది. శ్రీకాంత్ తన కెరీర్‌లో అత్యున్నతస్థాయి చేరుకునేందుకు తమవంతు సహకారం అందిస్తామని కంపెనీ ప్రతినిధి తెలిపారు. చైనా, ఇండోనేసియా, సింగపూర్, ఆస్ట్రేలియా టీమ్‌లకు కూడా లీనింగ్ స్పాన్సరర్‌గా వ్యవహరిస్తోంది.

ఆశలు ఆవిరి

బహ్రెయిన్ చేతిలో ఓటమి
ఆసియా కప్ నుంచి అవుట్

షార్జా: ఆసియా కప్‌లో నాకౌట్ చేరాలనే భారత జట్టు ఆశలు మరోసారి అడియాశలయ్యాయి. మ్యాచ్ డ్రా దిశగా సాగుతుండడంతో.. నాకౌట్ బెర్త్ ఖాయమని భారత అభిమానులు సంబరాలు చేసుకుంటున్నారు. కానీ సెకండాఫ్ ఇంజ్యూరీ టైమ్‌లో ఫౌల్ భారత్‌కు శరాఘాతమైంది. గ్రూప్-ఎలో సోమవారం జరిగిన మ్యాచ్‌లో భారత్ 0-1తో బహ్రెయిన్ చేతిలో ఓడింది. ఈ మ్యాచ్‌ను కనీసం డ్రా చేసుకున్నా భారత్ టోర్నీ చరిత్రలో తొలిసారి నాకౌట్ చేరేది. కానీ, ఇదే గ్రూప్‌లో యూఏఈతో థాయ్‌లాండ్ మ్యాచ్ డ్రాగా ముగియడంతో.. భారత్ ఆఖరి స్థానంతో టోర్నీ నుంచి నిష్క్రమించింది. సెకండాఫ్ ఇంజ్యూరీ టైమ్‌లో షామ్సున్ నుంచి బంతిని లాక్కొనే క్రమంలో ప్రణయ్ హాల్డర్ ఫౌల్ చేయడంతో రిఫరీ పెనాల్టీ కిక్ ఇచ్చాడు. దీన్ని జమాల్ రషీద్ గోల్ చేసి బహ్రెయిన్‌ను గెలిపించాడు. భారత్ తరఫున 107 మ్యాచ్‌లు ఆడిన బైచుంగ్



భూటియా రికార్డును ఛెత్రీ సమం చేశాడు. భారత్‌పై మెరుగైన రికార్డున్న బహ్రెయిన్.. ఆరంభం నుంచే దాడికి దిగింది. బంతిపై ఎక్కువ ఆధిపత్యం ప్రదర్శించింది. కానీ, అప్రమత్తంగా వ్యవహరించిన భారత డిఫెన్స్ ప్రత్యర్థిని చివరి వరకు నిలువరించింది. ఫస్టాఫ్ తొలి ఐదు నిమిషాల్లో బహ్రెయిన్ వేగవంతమైన పాస్‌లతో భారత్‌పై ఒత్తిడి పెంచింది. ఆరో నిమిషంలో బహ్రెయిన్‌కు అవకాశం లభించినా దానిని వ్యర్థం చేసింది. ప్రణయ్ హాల్డర్ నుంచి బంతిని లాక్కున్న రోమయాహి నేరుగా గోల్‌లోకి షూట్ చేశాడు. కానీ, భారత గోల్ కీపర్ సంధూ అడ్డుకోవడం బంతిని రీబౌండ్ అయింది. కానీ, అల్ అసద్‌కు బంతి చిక్కినా.. తొందరపడి షూట్ చేయడంతో పక్కకు పోయింది. 28వ నిమిషంలో హాల్డర్, నార్జరీ సమన్వయంతో కదులుతూ.. ప్రత్యర్థి గోల్ పోస్టు దగ్గర్లో ఉన్న ఛెత్రికి పాస్ అందించారు. కానీ, బహ్రెయిన్ డిఫెండర్లు సమర్థంగా అడ్డుకోవడంతో అవకాశం చేజారింది. తర్వాత ఇరు జట్లూ అడపాదడపా దాడులు చేసినా గోల్ ఖాతా మాత్రం తెరవలేక పోయాయి. దీంతో ఫస్టాఫ్ గోల్ లెస్‌గా ముగిసింది. ఇక సెకండాఫ్‌లో కూడా ఇదే పరిస్థితి కొనసాగింది. 60వ నిమిషంలో బహ్రెయిన్ ప్లేయర్ మహరూన్ అవకాశాన్ని సృష్టించినా.. భారత డిఫెన్స్ అప్రమత్తంగా వ్యవహరించడంతో గోల్ చేయలేక పోయాడు. 74వ నిమిషంలో మరో ప్రయత్నాన్ని హాల్డర్ వమ్ము చేశాడు. దీంతో మ్యాచ్ డ్రాగా ముగియడం ఖాయమని అందరూ భావించారు. ఇంజ్యూరీ టైమ్‌లో ఫౌల్ భారత్ ఆశలను ఆవిరి చేసింది.



ఫేవరెట్లు శ్రీకాంత్, సైనా

● నేటి నుంచి మలేసియా ఓపెన్

కౌలాలంపూర్: భారత టాప్ షట్లర్లు కిడాంబి శ్రీకాంత్, సైనా నెహ్వాల్ కొత్త సీజన్‌ను సరికొత్త ఉత్సాహంతో ఆరంభించాలనుకుంటున్నారు. మంగళవారం క్వాలిఫయర్స్ మ్యాచ్‌లతో మొదలయ్యే మలేసియా ఓపెన్‌లో టైటిల్ లక్ష్యంగా వీరు బరిలోకి దిగనున్నారు. బుధవారం జరిగే తొలి రౌండ్ మ్యాచ్‌లో హాం కాంగ్ ప్లేయర్ ఎన్ క లాంగ్ అంగస్‌తో కిడాంబి తలపడనున్నాడు. మరోవైపు 2018లో మెరుగైన ప్రదర్శన చేసిన సైనా.. కామన్వెల్త్ స్వర్ణంతోపాటు ఆసియా క్రీడల్లో కాంస్యం సాధించింది. ఇండోనేసియా మాస్టర్స్, డెన్మార్క్ ఓపెన్, సయ్యద్ మోదీ టోర్నీల్లో ఫైనల్ చేరుకుంది. మహిళల సింగిల్స్ తొలి రౌండ్‌లో హాంకాంగ్ క్రీడాకారిణి డెంగ్ జోయ్‌తో నెహ్వాల్ తలపడనుంది. మరో సింగిల్స్ ప్లేయర్ సాయిప్రణీత్ టోర్నీకి దూరం కాగా.. డబుల్స్‌లో సాత్విక్ సాయిరాజ్-చిరాగ్ షెట్టి, అశ్విని పొన్నప్ప-సిక్కిరెడ్డి, మిక్స్‌డ్‌లో సాత్విక్-అశ్విని జోడీలు బరిలోకి దిగనున్నాయి. కశ్యప్, అజయ్ జయరామ్, శుభాంకర్ డే, వైష్ణవి రెడ్డి జక్కా, రితుపర్ణ దాస్ సింగిల్స్ క్వాలిఫయర్ మ్యాచ్‌లు ఆడనున్నారు.

పాండ్యా, రాహుల్ బేషరతు క్షమాపణ

ముంబై: మహిళలపై అసభ్య వ్యాఖ్యలు చేసి సస్పెండైన క్రికెటర్లు హార్దిక్ పాండ్యా, కేఎల్ రాహుల్ బేషరతుగా క్షమాపణలు చెప్పారు. ఓ టీవీ షోలో వారిద్దరూ చేసిన వ్యాఖ్యలతో దుమారం చెలరేగడంతో పాండ్యా, రాహుల్‌కు బీసీసీఐ షోకాజ్ నోటీస్ జారీ చేసిన సంగతి తెలిసిందే. ఈమేరకు షోకాజ్‌లకు వారు బదులిచ్చారు. షోకాజ్‌కు వారు ఇచ్చిన వివరణను పాలక మండలి (సీఓఏ) చీఫ్ వినోద్ రాయ్ బోర్డు సీఈవో రాహుల్ జోహ్రీకి పంపారు.

శ్రీశాంత్ మద్దతు..

హార్దిక్ పాండ్యా, కె.ఎల్.రాహుల్‌లను బీసీసీఐ సస్పెండ్ చేయడాన్ని మాజీ క్రికెటర్ శ్రీశాంత్ తప్పుపట్టాడు. వారు చేసింది తప్పే అయినప్పటికీ అంతకంటే పెద్ద తప్పులు చేసిన వారిని బోర్డు ఎందుకు వదిలేసిందని ప్రశ్నించాడు. రానున్న ప్రపంచకప్‌లో వారిద్దరి అవసరం ఎంతో ఉందని, వారిని ఇప్పుడు సస్పెండ్ చేయడం సముచితం కాదన్నాడు.

1
అడిలైడ్‌లో ఆస్ట్రేలియాతో ఆడిన ఐదు వన్డేల్లో భారత్ ఒకేఒక మ్యాచ్ నెగ్గింది. మిగతా నాలుగింటిలో ఓడింది. 2012లో జరిగిన చివరి మ్యాచ్‌లో గంభీర్ శతకంతో భారత్ ఆ విజయం సాధించింది.

ఉదయం 8.50 గం. నుంచి సోనీ సిక్స్, సోనీ టెన్-3 లో

గెలిచి నిలిచేనా!



మూడు వన్డేల సిరీస్‌లో తొలి మ్యాచ్ ఫలితం కచ్చితంగా భారత్ ఊహించనిదే! సూపర్ బ్యాటింగ్ లైనప్ ఉండి కూడా ఓ మాదిరి స్కోరును ఛేదించలేక పోవడం షాక్‌కు గురి చేసింది. దీంతో ఇప్పుడు రెండో వన్డేలో కోహ్లీ సేన నెగ్గి తీరాల్సిన పరిస్థితి నెలకొంది. లేకుంటే సిరీస్‌ను ఆస్ట్రేలియాకు అప్పగించాల్సి ఉంటుంది. సమష్టి పోరుతో తిరిగి పోటీలో నిలవాలని టీమిండియా కసితో ఉంది. దీనికి ముందు తుది కూర్పుపై కూడా తీవ్రంగా కసరత్తు చేస్తోంది. అటు తొలి మ్యాచ్‌ను గెలిచిన జోష్‌తో ఆతిథ్య జట్టు భారత్‌ను మరో దెబ్బ కొట్టాలని భావిస్తోంది.

● ఆస్ట్రేలియాతో భారత్ రెండో వన్డే నేడు
● ఒత్తిడిలో కోహ్లీ సేన

అడిలైడ్: ఆస్ట్రేలియాతో జరిగిన తొలి వన్డేలో భారత బ్యాటింగ్ ఆర్డర్‌పై తీవ్ర చర్చ జరిగింది. రోహిత్ అద్భుత సెంచరీపై సందేహాలు లేకున్నా, ధోనీ అర్ధసెంచరీ చేసినా అతడు ఆడిన తీరే చర్చనీయాంశమైంది. మధ్య ఓవర్లలో నెమ్మదిగా ఆడడం జట్టు ఓటమికి కారణమని ఓ వాదన. అలాగే ధోనీని నాలుగో నెంబర్‌లో పంపాలనే డిమాండ్ కూడా వినిపిస్తోంది. ఈ నేపథ్యంలో ఆస్ట్రేలియాతో రెండో వన్డేకు సిద్ధమైన భారత్.. సిరీస్‌లో నిలవాలంటే ఈ మ్యాచ్‌లో కచ్చితంగా గెలవాల్సిన పరిస్థితి. పాండ్యా అనూహ్యంగా ఉద్వాసనకు గురవడం జట్టు సమతూకాన్ని దెబ్బతీసింది. సిడ్నీ వన్డేలో 4 రన్స్‌కే 3 వికెట్లు కోల్పోయిన దశలో బరిలోకి దిగిన ధోనీ పరిస్థితులకు తగ్గట్టు ఆడి 96 బంతుల్లో 51 రన్స్ చేశాడు. అయితే అతడి బ్యాటింగ్ నెమ్మదిగా సాగడంతో పాటు సరిగా స్ట్రయిక్‌ను రొటేట్ చేయలేదనే విమర్శ ఎదుర్కొంటున్నాడు. ఇక, ఆత్మవిశ్వాసంతో ఉన్న ఆసీస్ రెండో విజయంపై కన్నేసింది.

ధోనీపైనే దృష్టి: తొలి వన్డేలో జట్టు ప్రధాన బలమైన టాపార్డర్ విఫలమవడం మొత్తం ఆటతీరుపైనే ప్రభావం చూపింది. ముఖ్యంగా ధవన్, కోహ్లీ, రాయుడు స్కోరుబోర్డుపై ఐదు పరుగులైనా చేరకుండానే వెనుదిరిగారు. రోహిత్, ధోనీ భాగస్వామ్యం జట్టు పరువును కాస్తయినా కాపాడింది. నాలుగో ఓవర్‌లోనే క్రీజులోకి వచ్చిన ధోనీ దాదాపు 11 నెలల తర్వాత వన్డేల్లో అర్ధసెంచరీ సాధించాడు. నాలుగో నెంబర్‌లో అతడి సగటు 52.95గా ఉంది. ఇది తన ఓవరాల్ సగటు (50.11)కన్నా ఎక్కువే. ఈ స్థానంలో అతడి స్ట్రయిక్‌రేట్ కూడా 94.21తో ఇతర స్థానాలకన్నా ఎక్కువగానే ఉంది. దీంతో రాయుడుని కాదని ధోనీని ముందుగా పంపించడంపై టీమ్ మేనేజ్‌మెంట్ ఎలాంటి నిర్ణయం తీసుకుంటుందో చూడాలి. దినేశ్ కార్తీక్ స్థానంలో కేదార్ జాదవ్‌ను ఆడించే చాన్స్ ఉంది. తొలి వన్డేలో వికెట్ తీయకుండా ధారాళంగా పరుగులు సమర్పించుకున్న పేసర్ ఖలీల్ స్థానంలో సిరాజ్‌కు చాన్స్ ఇచ్చే విషయాన్నీ కొట్టిపారేయలేం.

ఉత్సాహంతో ఆసీస్: చివరి 23 మ్యాచ్‌ల్లో దక్కిన మూడో గెలుపుతో ఆసీస్ ఫుల్ జోష్‌లో ఉంది. బ్యాటింగ్, బౌలింగ్‌లో మెరుగైన ప్రదర్శనతో భారత్‌ను చిత్తు చేసింది. ఫించ్ మరోసారి విఫలమైనా మిడిలార్డర్‌లో హ్యాండ్స్‌కోంబ్, స్టొయినిస్, షాన్ మార్ష్ అదరగొట్టారు. ఇక ఏడోస్థానంలో మ్యాక్స్‌వెల్‌ను ఆడించడాన్ని తప్పుపడుతున్న మాజీలు..అతడిని మిడిలార్డర్‌లో పంపించాలని సూచిస్తున్నారు. బౌలింగ్‌లో రిచర్డ్‌సన్4 ఓవర్లలో కీలకమైన 4వికెట్లు తీసి గెలుపులో కీలకపాత్ర పోషించాడు. బెహ్రెన్‌డార్ఫ్, స్టొయినిస్ రెండేసి వికెట్లతో రాణించారు. మరోసారి ఆసీస్ ఇదే తరహా ఆటతో నెగ్గి సిరీస్‌ను దక్కించుకోవాలని చూస్తోంది. ఈసారి తుది జట్టును ప్రకటించకపోయినా మార్పులు ఉండే అవకాశం లేదు.

జట్లు (అంచనా)

భారత్: రోహిత్, ధవన్, విరాట్ కోహ్లీ (కెప్టెన్), రాయుడు, ధోనీ, కేదార్‌జాదవ్/దినేశ్ కార్తీక్, జడేజా, భువనేశ్వర్, కుల్దీప్ యాదవ్, ఖలీల్ అహ్మద్, షమి.

ఆస్ట్రేలియా: ఫించ్ (కెప్టెన్), అలెక్స్ కేరీ, ఖవాజా, షాన్ మార్ష్, హ్యాండ్స్‌కోంబ్, స్టొయినిస్, మ్యాక్స్‌వెల్, సిడిల్, రిచర్డ్‌సన్, లియాన్, బెహ్రెన్‌డార్ఫ్.

పిచ్, వాతావరణం

మ్యాచ్ రోజు అధిక ఉష్ణోగ్రత ఉండనుంది. ఇక్కడ కొంతకాలంగా తక్కువ స్కోర్లు నమోదవుతున్నాయి. 2005 నుంచి ఐదుసార్లు మాత్రమే జట్లు ఓవల్‌లో 280+ స్కోర్లు చేశాయి. అలాగే ఈ సీజన్‌కు ముందు ఆసీస్‌పై 232 పరుగుల లక్ష్యాన్ని కూడా దక్షిణాఫ్రికా ఛేదించలేకపోయింది.

కోహ్లీ డేటింగ్ వ్యాఖ్యలపై వివాదం!

ముంబై: మహిళలపై క్రికెటర్లు హార్దిక్ పాండ్యా, కేఎల్ రాహుల్ వ్యాఖ్యలు రేపిన దుమారం సద్దుమణగకముందే.. గతంలో విరాట్ కోహ్లీ చేసిన కొన్ని వ్యాఖ్యలు ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్ అవుతూ సంచలనం రేపుతున్నాయి. కోహ్లీ 19 ఏళ్ల వయసులో ఉండగా..ఓ ఇంటర్వ్యూలో అతడి తొలి డేటింగ్ అనుభవంపై ప్రశ్న ఎదురైంది. అందుకు కోహ్లీ బదులిస్తూ..తాను మొదటిసారి డేటింగ్ కోసం వెళ్లిన అమ్మాయిని చూసి పరుగెత్తడంతో అది విఫలమైందని బదులిచ్చాడు. ఎందుకని అడిగితే..'ఆమె అంద విహీనంగా ఉంది' అని చెప్పాడు. ఎప్పుడో 11 ఏళ్లనాటి ఈ ఇంటర్వ్యూ వీడియోను ఆస్ట్రేలియాకు చెందిన క్రికెట్ అభిమాని సోషల్‌మీడియాలో పోస్ట్ చేశాడు. అయితే కోహ్లీ వ్యాఖ్యలపై నెటిజన్లలో భిన్నాభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. మానసికంగా అంత పరిణతిలేని వయస్సులో కోహ్లీ చేసిన వ్యాఖ్యలను పట్టించుకోవాల్సిన అవసరం లేదని అత్యధికులు అభిప్రాయపడుతున్నారు.



మర్రే కథ ముగిసె..

ఆస్ట్రేలియన్ ఓపెన్ తన చివరి గ్రాండ్‌స్లామ్‌గా ప్రకటించిన బ్రిటన్ దిగ్గజ ఆటగాడు ఆండీ మర్రేకు టోర్నీ తొలిరౌండ్‌లోనే చుక్కెదురైంది. అన్‌సీడెడ్‌గా బరిలోకి దిగిన మర్రే.. 22వ సీడ్ రాబెర్టో బౌటిస్టా చేతిలో ఓడాడు. అయితే, ఓడినా ఐదు సెట్లపాటు పోరాడి చివరి మ్యాచ్‌ను చిరస్మరణీయం చేసుకున్నాడు. ఇక రికార్డు స్థాయిలో ఏడో టైటిల్‌పై కన్నేసిన డిఫెండింగ్ చాంపియన్ ఫెడరర్, వరల్డ్ నెంబర్ టు నడాల్, మహిళల మాజీ చాంపియన్లు షరపోవా, కెర్బర్ మొదటి రౌండ్‌ను సునాయాసంగా అధిగమించారు. తొమ్మిదో సీడ్ జాన్ ఇస్నర్ కంగుతినడం తొలిరోజు ఆటలో సంచలనం.



ఆండీ మర్రే

● తొలి రౌండ్‌లోనే ఓడిన బ్రిటన్ స్టార్
● ఫెడరర్, నడాల్, షరపోవా శుభారంభం

ఆస్ట్రేలియన్ ఓపెన్

మెల్‌బోర్న్: మూడు గ్రాండ్‌స్లామ్‌ల విజేత, బ్రిటన్ స్టార్ ఆండీ మర్రే ఆస్ట్రేలియన్ ఓపెన్ తొలిరౌండ్‌లో పోరాడి ఓడాడు. సోమవారం జరిగిన ఈ రౌండ్‌లో స్పెయిన్‌కు చెందిన రాబెర్టో బౌటిస్టా అగట్ 6-4, 6-4, 6-7 (7), 6-7 (7), 6-2తో మర్రేపై గెలుపొందాడు. 'ఈ మ్యాచ్‌ను అద్భుతంగా ముగించడం సంతోషంగా ఉంది' అని మ్యాచ్ అనంతరం 31 ఏళ్ల మర్రే వ్యాఖ్యానించాడు.

ఫెడరర్, నడాల్ సులువుగా..: ఏడో ఆస్ట్రేలియన్ ఓపెన్ టైటిల్‌తో రికార్డు పుస్తకాల్లోకెక్కాలని ఉవ్విళ్లూరుతున్న స్విస్ లెజెండ్ ఫెడరర్ 6-3, 6-4, 6-4తో ఇస్టోమిన్ (ఉజ్బెకిస్థాన్)పై సునాయాస గెలుపుతో రెండో రౌండ్‌కు చేరాడు. రెండో సీడ్ రఫెల్ నడాల్ 6-4, 6-3, 7-5తో స్థానిక ఆటగాడు జేమ్స్ డక్‌వర్త్‌ను చిత్తుచేసి ముందంజ వేశాడు. అలాగే ఐదో సీడ్ కెవిన్ ఆండర్సన్ (దక్షిణాఫ్రికా), నిరుటి రన్నరప్ మారిన్ సిలిచ్ (క్రొయేషియా) రెండోరౌండ్‌లో ప్రవేశించారు. తొమ్మిదో సీడ్ జాన్ ఇస్నర్ (అమెరికా)కు మొదటి రౌండ్‌లోనే షాక్ తగిలింది. సహచరుడు రీలీ ఒపెల్కా 7-6 (4), 7-6 (6), 6-7 (7), 7-6 (5)తో ఇస్నర్‌ను కంగుతినిపించాడు.

షరపోవా, కెర్బర్ ముందంజ..: మహిళల్లో రెండోసీడ్ ఆంజెలిక్ కెర్బర్ (జర్మనీ) 6-2, 6-2తో పొలోనా హెర్కోజ్ (స్లొవేనియా)ను, షరపోవా (రష్యా) 6-0, 6-0తో హరియట్ డార్ట్ (బ్రిటన్)ను, నిరుటి చాంపియన్ కరోలిన్ వోజ్నియాకి (డెన్మార్క్) 6-3, 6-4తో అలీసన్ వాన్ (బెల్జియం)ను ఓడించి రెండోరౌండ్‌లో అడుగుపెట్టారు. 8వ సీడ్ క్విటోవా (చెక్ రిపబ్లిక్), 5వ సీడ్ స్లోన్ స్టీఫెన్స్ (అమెరికా), 9వ సీడ్ కికి బెర్టెన్స్ (హాలెండ్)కూడా శుభారంభం చేశారు. 22వ సీడ్, ఫ్రెంచ్ ఓపెన్ మాజీ చాంపియన్ జెలెనా ఒస్టాపెంకో 1-6, 6-3, 2-6తో మరియా సక్కారి (గ్రీస్) చేతిలో ఓడింది.

ప్రజ్ఞేశ్ పరాజయం: ఆస్ట్రేలియన్ ఓపెన్ బరిలోకి దిగిన ఏకైక భారత ఆటగాడు ప్రజ్ఞేశ్ గుణేశ్వరన్ తొలిరౌండ్‌లోనే ఇంటిముఖం పట్టాడు. గుణేశ్వరన్ 6-7 (7), 3-6, 3-6తో ఫ్రాన్సిస్ టియాఫో (అమెరికా) చేతిలో ఓడిపోయాడు.



షరపోవా

రఫా జోక్ చేస్తే..



మెల్‌బోర్న్: స్పెయిన్ బుల్ రఫెల్ నడాల్ ఆట గురించి అందరికీ తెలిసిందే. అయితే, తనలోని హాస్యచతురతను కూడా బయటకు తీసి నవ్వులు పూయించాడు రఫా. ఆస్ట్రేలియన్ ఓపెన్‌లో వైల్డ్‌కార్డ్ ఎంట్రీ జేమ్స్ డక్‌వర్త్‌పై గెలిచాడు. అనంతరం ప్రెస్‌మీట్‌లో ఓ జర్నలిస్టు కునుకుతీస్తుండడం చూసి నడాల్ నవ్వాపుకోలేక పోయాడు. 'నా మాటలు జాగ్రత్తగా వినడానికే మీరలా కళ్లు మూసుకున్నారనుకుంటా' అని ఆ జర్నలిస్టుతో అన్నాడు. ఇద్దరి మధ్య సంభాషణ కొంత సేపు సరదాగా సాగింది.

దక్షిణాఫ్రికా క్లీన్‌స్వీప్

జొహాన్నెస్‌బర్గ్: పాకిస్థాన్‌తో మూడు టెస్టుల సిరీస్‌ను దక్షిణాఫ్రికా 3-0తో క్లీన్‌స్వీప్ చేసింది. సోమవారం ముగిసిన చివరి టెస్ట్‌లో సౌతాఫ్రికా 107 పరుగుల తేడాతో గెలిచింది. 381 పరుగుల భారీలక్ష్యంతో ఓవర్‌నైట్ 153/3తో నాలుగో రోజు ఆటను కొనసాగించిన పాక్ మిగిలిన 7వికెట్లను మరో 120 రన్స్‌కే కోల్పోయి 273 స్కోరు వద్ద ఆలౌటైంది. పేసర్ ఒలివర్ వరుసగా రెండు బంతుల్లో రెండు వికెట్లు తీసి పాక్ పతనానికి శ్రీకారం చుట్టాడు. ఆపై రబాడా ప్రత్యర్థి టెయిలెండర్ల పని పట్టాడు.

సంక్షిప్తస్కోర్లు
దక్షిణాఫ్రికా: 262, 303; **పాకిస్థాన్:** 185, 273.

క్వార్టర్స్‌లో తెలంగాణ, ఏపీ

జాతీయ హ్యాండ్‌బాల్

సిద్దిపేట కల్చరల్ (ఆంధ్రజ్యోతి): పాఠశాల క్రీడాసమాఖ్య ఆధ్వర్యంలో జరుగుతున్న జాతీయ హ్యాండ్‌బాల్ చాంపియన్‌షిప్‌లో తెలుగు రాష్ట్రాల జట్లు ముందంజ వేశాయి. సోమవారం జరిగిన పోటీలో బాలికల్లో తెలంగాణ, బాలురలో ఆంధ్రప్రదేశ్ జట్లు క్వార్టర్ ఫైనల్స్‌కు దూసుకెళ్లాయి. బాలుర ప్రీక్వార్టర్స్‌లో మధ్యప్రదేశ్‌పై ఏపీ విజయం సాధించగా.. బాలికల్లో పంజాబ్‌ను ఆతిథ్య తెలంగాణ ఓడించింది.

ఆ ఇద్దరు క్రికెటర్లకు ముంబై పోలీస్ పాఠాలు

ముంబై: క్రికెటర్లు హార్దిక్ పాండ్యా, కేఎల్ రాహుల్‌లకు ముంబై పోలీసులు వినూత్న రీతిలో 'గుణపాఠం' నేర్పే ప్రయత్నం చేశారు. ఓ టీవీ చాట్ షోలో మహిళలను కించపరుస్తూ పాండ్యా, రాహుల్ చేసిన వ్యాఖ్యలు తీవ్ర దుమారాన్ని రేపడంతో పాటు జట్టులో చోటును కోల్పోయేలా చేశాయి. అయితే ఈ విషయంలో వారికి హితబోధ చేస్తూ ముంబై పోలీసులు ట్విటర్‌లో ఓ ఇమేజితో పాటు చేసిన కామెంట్ వైరల్‌గా మారింది. 'ఓ గొప్ప ఆటగాడు ఎలా ఉండాలి? మైదానంలో అత్యధిక స్కోరు చేయాలి.. మైదానం వెలుపల మహిళల పట్ల గౌరవంతో మెలగాలి' అని బ్యాక్‌గ్రౌండ్‌లో పిచ్‌ను ఉంచిన ఇమేజిపై పేర్కొన్నారు. అలాగే 'ఎక్కడైనా.. ఎప్పుడైనా ఓ జెంటిల్‌మన్ అంటే జెంటిల్‌మన్‌గానే ఉండాలి..' అంటూ ట్వీట్ పెట్టారు.



కన్నయ్య కుమార్‌పై రాజద్రోహం కేసు

- మరో 8 మంది పైనా ఢిల్లీ పోలీసుల చార్జిషీట్
- రాజకీయ లబ్ధికే: కన్నయ్యకుమార్
- కోర్టులో పోరాడుతాం: ఉమర్ ఖాలిద్



న్యూఢిల్లీ, జనవరి 14: జేఎన్‌యూ విద్యార్థి సంఘం నాయకులు కన్నయ్య కుమార్, ఉమర్ ఖాలిద్, అనిర్బన్ భట్టాచార్యలపై రాజద్రోహం కేసు నమోదైంది. ఈ మేరకు ఢిల్లీ పోలీసులు సోమవారం స్థానిక సిటీ కోర్టులో 1200 పేజీల చార్జిషీట్ దాఖలు చేశారు. కశ్మీర్‌కు చెందిన విద్యార్థులు ఆఖిబ్ హుస్సేన్, ముజీబ్ హుస్సేన్, మునీబ్ హుస్సేన్, ఉమర్ గుల్, రెయీా రసోల్, బషీర్ భట్, బషారత్ లపైనా చార్జిషీట్ దాఖలైంది. ఉగ్రవాది అఫ్జల్ గురును ఉరి తీసిన సందర్భంగా దేశానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారనే ఆరోపణలతో వీరిపై 2016 ఫిబ్రవరి 9వ తేదీన రాజద్రోహం కేసు నమోదైన విషయం తెలిసిందే. సభకు వీరంతా నాయకత్వం వహించారని, దేశానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారని చార్జిషీటులో పోలీసులు పేర్కొన్నారు. సరైన సాక్ష్యాధారాలు లభించకపోవడంతో సీపీఐ నేత డీ రాజా కుమార్తె అపరాజిత, సెహ్లా రషీద్, రమానాగ, ఆశుతోష్ కుమార్, బనోజ్యోత్స్న లాహిరి సహా 36 మంది పేర్లను చార్జిషీట్‌లో కాలమ్ నెంబరు 12లో చేర్చారు. ఈ చార్జిషీట్‌పై మెట్రోపాలిటన్ మెజిస్ట్రేట్ సుమిత్ ఆనంద్ మంగళవారం విచారణ చేపడ్తారు. చార్జిషీట్‌లో నిందితులపై 124ఏ(రాజద్రోహం), 323, 465, 471, 143, 149, 147, 120బీ సెక్షన్ల కింద కేసులు నమోదయ్యాయి. సీసీటీవీ ఫుటేజీ, మొబైల్ ఫుటేజీ, డాక్యుమెంటరీ ఆధారాలను పొందుపరిచారు. జేఎన్‌యూలో గుమిగూడిన గుంపును దేశ వ్యతిరేక నినాదాలు చేయాలంటూ కన్నయ్య కుమార్ ప్రోత్సహించారని పోలీసులు ఆరోపించారు. బీజేపీ ఎంపీ మహేశ్ గిర్రి, ఏబీవీపీ నేతల ఫిర్యాదు మేరకు వీరిపై వసంత్ కుంజ్ పోలీసు స్టేషన్‌లో 2016 ఫిబ్రవరి 11న కేసు నమోదైంది. దీనిపై కన్నయ్యకుమార్ తీవ్రంగా స్పందించారు. "కోర్టులో చార్జిషీట్ దాఖలు చేసినందుకు పోలీసులకు, మోదీజీకి ధన్యవాదాలు. సంఘటన జరిగిన మూడేళ్లకు, లోక్‌సభ ఎన్నికలకు ముందు చేపట్టిన ఈ చర్య రాజకీయ లబ్ధి కోసమే. దేశ న్యాయవ్యవస్థపై నమ్మకం ఉంది. విచారణను వేగంగా నిర్వహిస్తే వాస్తవాలు వెల్లడవుతాయి. పోలీసులు ఆధారాలుగా సమర్పించిన వీడియోలను మేమూ చూస్తాం" అన్నారు. కన్నయ్య బిహార్‌లోని బెగుసరాయ్ నియోజకవర్గం నుంచి ఎంపీగా పోటీ చేయాలనుకుంటున్నారు. "పోలీసుల ఆరోపణలను అంగీకరించం. లోక్‌సభ ఎన్నికల్లో ప్రజల దృష్టిని మళ్లించేందుకే మూడేళ్ల తర్వాత చార్జిషీట్ దాఖలు చేశారు. కోర్టులో మేం పోరాడుతాం" అని ఉమర్ ఖాలిద్ చెప్పారు. "ఇది పూర్తిగా బోగస్ కేసు. అందరూ నిర్దోషులుగా బయటపడతారు. బీజేపీ రాజకీయ ప్రయోజనాల కోసమే ఎన్నికలకు ముందు చార్జిషీట్ దాఖలు చేయించింది. ఆ సంఘటన జరిగిన రోజు నేను క్యాంపస్‌లోనే లేను" అని షెహ్లా రషీద్ వివరించారు. "రాజకీయ దురుద్దేశంతో దాఖలు చేసిన ఈ చార్జిషీట్‌కు వ్యతిరేకంగా మేము కోర్టు లోపలా, బయటా పోరాడుతాం" అని సీపీఐ నేత డీ రాజా తెలిపారు.

చైనాలో మరో గ్రేట్ వాల్

న్యూక్లియర్ స్థావరాలకు రక్షణగా ఉక్కు ప్రాకారం



- హైపర్‌సోనిక్, విధ్వంసక క్షిపణులకూ లొంగని గోడ
- భూగర్భంలో నిర్మించిన వృద్ధ శాస్త్రవేత్త కియాన్

బీజింగ్, జనవరి 14: చైనా మరో గ్రేట్ వాల్‌ను నిర్మించింది. తన భూభాగాలపై బయట నుంచి దాడులు జరపకుండా నిరోధించడానికి చుట్టూ ప్రాకారం నిర్మించుకొన్న ఈ దేశం.. తన న్యూక్లియర్ క్షిపణి వ్యవస్థను కాపాడుకోడానికీ అదే తరహాలో చర్యలు తీసుకుంది. అతి మందపాటి ఉక్కు గోడను నిర్మించింది. న్యూక్లియర్ స్థావరాలకు కవచంలా భూగర్భంలో ఈ గోడను కట్టారు. హైపర్‌సోనిక్ క్షిపణులు, బంకర్ విధ్వంసక ఆయుధాలు సైతం ఈ ఉక్కు కవచాన్ని చీల్చలేవని కురువృద్ధ శాస్త్రవేత్త కియాన్ హు(82) ధీమా వ్యక్తంచేశారు. అయితే, ఉనికిలో ఉన్న ఇలాంటి విధ్వంసక క్షిపణి వ్యవస్థలనే కాదు, కొత్తగా రూపుదిద్దుకొంటున్న ఆధునిక ఆయుధ శక్తినీ తట్టుకొని నిలబడాల్సిన పరిస్థితి ఉన్నదన్నారు. న్యూక్లియర్ స్థావరాలకు మరింత రక్షణ కోసం తన ప్రయత్నాల్లో గోడ నిర్మాణం ఒకటని ప్రకటించారు. న్యూక్లియర్ క్షిపణి కేంద్ర రక్షణ వ్యవస్థలో ఇది చివరి వరుస నిర్మాణం అవుతుందన్నారు. ఈ కేంద్రానికి భూగర్భంలోని మందపాటి కొండ గుహ తొలి రక్షణ వరుస అని, ఆ తరువాతి వరుసల్లో వ్యూహాత్మక క్షిపణి నిరోధక, విధ్వంసక వ్యవస్థలు, వైమానిక రక్షణ వ్యవస్థలు ఉంటాయనీ, ఇవన్నీ విఫలం అయిన తరువాతే ఈ ఉక్కుగోడ మీద రక్షణ భారం పడుతుందని తెలిపారు. ఎప్పుడు ఎలాంటి ఆయుధాలు, ఏ రూపంలో ఎటునుంచి దాడి చేస్తాయో తెలియని అనిశ్చిత వాతావరణంలో వీలైనన్ని ఎక్కువ రక్షణ వ్యవస్థలను సిద్ధం చేసుకోవడం అవసరమని హు అభిప్రాయపడ్డారు.

Printed and Published by Koganti Venkata Seshagiri Rao, on behalf of Aamoda Publications Pvt. Ltd., at the Aamoda press at Gollapalli road.,Dharmaram(B)Village,Dichpally Mandal, Nizamabad- 503230. Editor: K. Srinivas, Ph. Nos. 08461-245301, 245306. Fax 245307, RNI NO: AP TEL /2004/12975 .Managing Director : Vemuri Radha Krishna, Founder: K.L.N.Prasad.